


నిజాల నిగ్గు తేల్చే
# చర్చ
తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

తెలంగాణ , సంపుటి : 28 సంచిక : 88 మంగళవారం, డిసెంబర్ 23, 2025 , పేజీలు - 12 వెల : 2/-

## ముగిసిన రాష్ట్రపతి శీతాకాల విడిది

హకీంపేటలో ఘనంగా వీడ్కోలు పలికిన గవర్నర్, సీఎం


2లో

## గోవా పంచాయితీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం

### - ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన ప్రధాని మోడీ



**పనాజి,డిసెంబర్ 22:** గోవా జిల్లా పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ఘన విజయం సాధించడంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. సుపరి పాలన, ప్రగతిశీల రాజకీయాలకు ప్రజలు ఇచ్చిన తీర్పు ఇదని ప్రశంసించారు. ఈ మేర కు ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో మిగతా2లో...



## ఇస్రో మరో భారీ ప్రయత్నం

### - 24 బాహుబలి రాకెట్ ప్రయోగం

**నెల్లూరు,డిసెంబర్ 22 :** సతీశ్ థావన్ అంతరిక్ష పరిశోధన కేంద్రం మరో ప్రయోగానికి సిద్ధమైంది. ఈ నెల 24వ తేదీన మరో అతిపెద్ద బాహుబలి రాకెట్ ప్రయోగానికి ముహూర్తం ఖరారు చేశారు. 24న ఉదయం 8:54గంటలకి బాహుబలి రాకెట్‌ను నింగిలోకి ప్రయోగించనున్నారు. ఈ రాకెట్ ఎత్తు - 43.5మీటర్లు, బరువు 6400 మీటర్లు ఉండగా.. ఈ రాకెట్ ప్రయోగ సమయం 15నిమిషాల 7 సెకన్లు ఉండనుంది. అమెరికాకు చెందిన బ్లూ బార్డ్ బ్లాక్ - 2 శాటిలైట్‌ని నింగిలోకి మోసుకెళ్లనుంది బాహుబలి రాకెట్. శాటిలైట్ బరువు 6100కిలోలు ఉంది. ఈ శాటిలైట్‌ని అమెరికాకి చెందిన స్పేస్ మొబైల్ సంస్థ రూపొందించింది. గతంలో మిగతా2లో...

# సంతృప్తికరంగా పంచాయితీ ఫలితాలు

● మంత్రులను ప్రత్యేకంగా అభినందనలు ● జెడ్పీ పీఠాలను క్లీన్ స్వీప్ చేయాల్సిందే
● కెసిఆర్ అసత్యప్రచారాలను బలంగా తిప్పికొట్టాలి ● మంత్రులతో సమీక్షలో సిఎం రేవంత్



**హైదరాబాద్,డిసెంబర్ 22 :** పంచాయతీ ఎన్నికల ఫలితాలు సంతృప్తికరంగా వచ్చాయని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ఇంకా బలంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సచివాలయంలో మంత్రులతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పంచాయతీ ఎన్నికలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. మూడు గంటలపాటు ఈ సమావేశం సాగింది. గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించడంపై మంత్రులను ప్రత్యేకంగా అభినందించారు ముఖ్యమంత్రి. పార్టీ కేడర్‌ను ఇదే ఉత్సాహంతో ముందుకు తీసుకు పోవాలని సీఎం పిలుపునిచ్చారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో మిగతా2లో...



## నేషనల్ హెరాల్డ్ కేసులో ఇడి సవాల్

ట్రయల్ కోర్టు ఉత్తర్వులపై హైకోర్టులో పిటిషన్

సోనియా, రాహుల్‌కు నోటీసులు..మార్చి12కు విచారణ వాయిదా

**న్యూఢిల్లీ,డిసెంబర్ 22 :** నేషనల్ హెరాల్డ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈడీ ఛార్జిషీటుపై ట్రయిల్ కోర్టు ఇటీవల ఇచ్చిన ఉత్తర్వులను దర్యాప్తు సంస్థ హైకోర్టులో సోమవారంనాడు సవాలు చేసింది. దీంతో కేసులో నిందితులైన కాంగ్రెస్ నేతలు సోని యాగాంధీ, రాహుల్ గాంధీ తదితరులకు మిగతా2లో...

## జనవరి 13 నుంచి కైట్ ఫెస్టివల్

- ఫెస్టివల్ ఏర్పాట్లపై సిఎస్ సమీక్ష
- పునరుద్దరించిన చెరువుల వద్ద ఉత్సవాలకు సూచన


2లో

# యువతకు వేదికగా జనసేన

## 'పదవి- బాద్యత' సమావేశంలో పవన్

**గుంటూరు,డిసెంబర్ 22:** యువతకు సరైన వేదికగా మారాలనే పార్టీ పెట్టినట్లు జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. యువతను రాజకీయంగా భాగస్వామ్యం చేయాలని, వారు రాజకీయంగా ఎదుగుదలకు దోహదపడాలన్న సంకల్పంతో ఉన్నామని అన్నారు. కొత్త పంథాను నమ్ముకొని అనేకమంది యువత నక్సల్స్‌లో చేరారని, సిద్ధాంతాలను వదల్లేక వేలాది మంది చనిపోయారని అన్నారు. ఐడియాలజీ సరైంది కాకపోతే అనేక ఇబ్బందులు వస్తాయన్నారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో జనసేన నిర్వహించిన 'పదవి- బాధ్యత' సమావేశంలో పవన్ మాట్లాడారు. ఎన్నికల్లో ఓడిపోయినా పార్టీ కోసం బలంగా నిలబడ్డారని అందుకే మీ అందరికీ పదవులు వచ్చాయన్నారు. అందరూ కలిస్తేనే సమాజం తయారైందని తెలుసుకోవాలన్నారు. కూర్చోబెట్టి ఊకదంపుడు ఉపన్యాసాలు చేయడం వృథా. ప్రతి వంద కిలోమీటర్లకు మన భాష, అలవాట్లు, ఆచారాలు మారిపోతున్నాయి. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అనేక చర్యలు చేపడుతున్నాం. దురాశతో




పర్యావరణానికి తీవ్రంగా నష్టం చేస్తున్నాం. పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి జరగాలని కోరుతున్నాం. మనం ఏం పని చేసినా రాజ్యాంగానికి లోబడే పని చేయాలని పవన్ పేర్కొన్నారు. జనసేన నిస్వార్థ రాజకీయాలతో కూటమిలో భాగమై, ప్రజలకు సేవ చేస్తోందన్నారు.



## పవన్, ఎన్టీఆర్‌ల పిటిషన్లపై విచారణ

### - ఫోటోల మార్ఫింగ్‌పై ఢిల్లీ కోర్టు ఆదేశం

**న్యూఢిల్లీ,డిసెంబర్ 22:** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రముఖ సినీనటుడు జూనియర్ ఎన్టీఆర్ దాఖలు చేసిన వ్యక్తిత్వ హక్కుల పిటిషన్లపై ఢిల్లీ హైకోర్టుసోమవారం విచారణ చేపట్టింది. జస్టిస్ మన్మీత్ ప్రీతం సింగ్ అరోరా ధర్మాసనం ఈ వ్యవహారాన్ని పరిశీలించింది. సామాజిక మాధ్యమాల్లో తమ ఫొటోలు, వీడియోలను అనుమతి లేకుండా వాణిజ్య అవసరాలకు మిగతా2లో...

## కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు

- మేడిగడ్డ ప్రాజెక్టు గురించి మాట్లాడటం ఆపండి
- రూ. లక్షల కోట్లు అప్పులు చేసి ఎదురుదాడా?
- పాలమూరు -రంగారెడ్డిని ఎందుకు పండపెట్టారు
- ఇవన్‌ఈన చేసినందుకు సిగ్గుతో తలదించుకోవాలి
- పెద్దపల్లి జిల్లాలో కూలిన చెక్‌డ్యామ్‌లు పరిశీలన
- కెసిఆర్ తీరుపై తీవ్ర పదజాలంతో ఉత్తమ్ విమర్శలు


2లో

## వీసా ప్రక్రియ విశ్వసనీయత పెంచే యత్నం

● సోషల్ మీడియా వెట్టింగ్‌పై యూఎస్ వివరణ ● వీసా దుర్వినయోగం అరికట్టడానికే అని వెల్లడి


2లో

## కెసిఆర్ స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ స్ట్రీట్ రౌడీలా మాట్లాడారు

- ప్రశ్నలకు సమాధానం చెప్పలేక అపసోపాలు
- హామీలపై మాయ మాటలు చెబితే ఎలా
- ఉత్తమ్‌కు విషయ పరిజ్ఞానం లేదు
- మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు


2లో

## వీసా ప్రక్రియ విశ్వసనీయత పెంచే యత్నం

**న్యూఢిల్లీ,డిసెంబర్ 22:** అమెరికా దౌత్య కార్యాలయం హెచ్-1, హెచ్-4 వీసా దరఖాస్తుదారుల కోసం గ్లోబల్ అలర్ట్ జారీ చేసింది. డిసెంబర్ 15 నుంచి 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్' వీసా స్క్రీనింగ్‌లో భాగంగా దరఖాస్తుదారుల ఆన్‌లైన్ ప్రెజెన్స్ అంటే సోషల్ మీడియా, డిజిటల్ యాక్టివిటీ సమీక్ష పరిధిని విస్తరించినట్లు వెల్లడించింది. ఈ కొత్త విధానం అన్ని దేశాలకు చెందిన దరఖాస్తుదారులకు వర్తించనుంది. ఈ చర్య వీసా కార్యక్రమం దుర్వినియోగాన్ని అరికట్టడం కోసమేనని అమెరికా దౌత్య కార్యాలయం స్పష్టం చేసింది. ఫేక్ జాబ్ ఆఫర్లు, తప్పుడు సమాచారం, మధ్యవర్తుల పాత్ర వంటి అక్రమాలను నియంత్రించడం ద్వారా అమెరికా సంస్థలు నిజమైన, అర్హత కలిగిన తాత్కాలిక విదేశీ ఉద్యోగులను నియమించుకునేలా చేయడమే లక్ష్యమని పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికా ఎంబసీలు, కాన్సులేట్లు వీసా దరఖాస్తులను యథావిధిగా స్వీకరిస్తూ ప్రాసెస్ చేస్తున్నాయి. అయితే ఆన్‌లైన్ సమీక్ష విస్తరణ కారణంగా అదనపు ప్రాసెసింగ్ సమయం పట్టే అవకాశం ఉందని దరఖాస్తుదారులకు ముందుగానే సూచించారు. వీసా వ్యవస్థలో మోసాలు, నకిలీ ఉద్యోగ ఆఫర్లు, తప్పుదారి పట్టించే సమాచారం వంటి అంశాలపై అమెరికా గత కొంతకాలంగా కఠినంగా వ్యవహరిస్తోంది. ఈ క్రమంలోనే సోషల్ మీడియా, ఆన్‌లైన్ కార్యకలాపాల సమీక్షను స్టాండర్డ్ వీసా స్క్రీనింగ్‌లో భాగంగా చేర్చింది. ఇది ఏ ఒక్క దేశం లేదా సమూహాన్ని లక్ష్యంగా చేసుకున్న చర్య కాదని అమెరికా ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిర్ణయం అనంతరం అమెరికాలో ఉద్యోగం కోరుకునే పలువురు దరఖాస్తుదారులు గోప్యతపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో తమ ప్రొఫైల్స్ పబ్లిక్‌గా ఉంచడం వల్ల వ్యక్తిగత సమాచారం డేటా బ్రోకర్ల చేతుల్లోకి వెళ్లి కాపీ లేదా అమ్మకం జరిగే ప్రమాదం ఉందని కొందరు అభిప్రాయపడ్డారు. కొంతమంది దరఖాస్తుదారులు ప్రభుత్వమే అధికారిక అకౌంట్ల నుంచి రిక్వెస్ట్ పంపడం, లేదా వీసా ఇంటర్వ్యూ సమయంలో మొబైల్ ద్వారా ప్రొ÷ల్ చూపించే అవకాశం ఇవ్వాలని సూచించారు. అయితే ఈ అభ్యంతరాలపై ఇప్పటివరకు అమెరికా అధికారులు ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేయలేదు. అమెరికా అధికారుల ప్రకారం ఆన్‌లైన్ ప్రెజెన్స్ సమీక్ష ప్రపంచవ్యాప్తంగా అన్ని వీసా దరఖాస్తుదారులకు సమానంగా వర్తిస్తుంది. వీసా ప్రక్రియ యొక్క విశ్వసనీయతను కాపాడటమే దీని ప్రధాన ఉద్దేశమని వారు స్పష్టం చేశారు.

## సంతృప్తికరంగా పంచాయితీ ఫలితాలు

(మొదటి పేజీ తరువాయి)

ఇదే ఉత్సహం చూపాలని సూచించారు. గ్లోబల్ సమ్మిట్ సక్సెస్‌పై కూడా ఈ సమావేశంలో చర్చించారు. అసెంబ్లీ సమావేశాలు, స్థానిక ఎన్నికల నిర్వహణపై చర్చించారు. పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులపై సమావేశంలో మాట్లాడారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. రాష్ట్రంలోని అన్ని జెడ్పీ పీఠాలను క్లీన్ స్వీప్ చేయాలని సూచించారు. ఎన్నికలు ఎప్పుడు పెట్టాలి అనే విషయాన్ని త్వరలోనే నిర్ణయిందామని పేర్కొన్నారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన అసత్య ప్రచారాలను మనం బలంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ పాలమూరుకు చేసిన అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. జనవరి మొదటి వారంలో అసెంబ్లీ సమావేశాలు నిర్వహిందామని తెలిపారు. ఈ సమావేశాల్లో కృష్ణా, గోదావరికి కేసీఆర్ చేసిన అన్యాయాన్ని పూర్తిస్థాయిలో మనం వివరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్‌పై బిఆర్ఎస్ తీరును ఎండగట్టి,నదీ జలాలు, స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలపైన అసెంబ్లీలో ప్రధానంగా చర్చ జరుగనుందని సమచారం. అంతేకాదు ఎంపీటీసీ, జడ్జీటీసీ ఎన్నికలకు ఎప్పుడు వెళ్లాలి? అనే అంశంపై క్యాబినెట్ చర్చించనుంది. అంతేకాదు జిహెచ్ఎంసి ఎన్నిలకపై కూడా అధికార పార్టీ దృష్టి సారించనుంది. అలానే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఇస్తామన్న 42 శాతం రిజర్వేషన్లపై కూడా రేవంత్ సర్కార్ చర్చించనుందని వార్తలు వినిపిస్తున్నాయి. బీసీ రిజర్వేషన్ల పెంపు దిశగా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలు రచించనుందని సమాచారం.

## కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు

**పెద్దపల్లి,డిసెంబర్ 22 :** కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి రూ. లక్షల కోట్లు అప్పులు చేసిన వారు ఇప్పుడు మళ్లీ రంకెలు వేస్తున్నారని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ డిజైన్ చేసి.. నిర్మించిన కాళేశ్వరం వారి హయాంలోనే కూలిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మేడిగడ్డ ప్రాజెక్టు గురించి మాట్లాడటం ఆపి.. సిగ్గుతో తలదించుకోవాలని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలో ఐదేళ్లలో వాడుకున్న నీరు 70, 80 టీఎంసీలే. రూ.1.80 లక్షల కోట్ల ప్రాజెక్టు నిరుపయోగం కావడం బీఆర్ఎస్ ఘనత. ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలు అనేది పదేళ్లకు అంగీకరించారు. పాలమూరు, ఎస్ఎల్‌బీసీని బీఆర్ఎస్ పూర్తి చేస్తుంటే ఎవరైనా అడ్డుకున్నారా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీల కింద ఏటా రూ.16వేల కోట్లు చెల్లిస్తున్నాం. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు పూర్తిగా రాలేదు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన రూ.5 వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టారు. ప్రాజెక్టు పూర్తి చేయకుండానే పాలమూరు ప్రజలకు అన్యాయం చేశారని ఉత్తమ్ విమర్శించారు. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వంపై అనవసరంగా విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కేసీఆర్ చెప్పేవన్నీ అసత్యాలేనని విమర్శించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ. 27 వేల కోట్లు ఖర్చు పెట్టారని.. అయిన 90 శాతం పనులు కూడా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం రూ.5 వేల కోట్లు పెండింగ్ బిల్లులు పెట్టిందని ఆరోపించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు ఎన్విరాన్‌మెంట్ క్లియరేన్స్ రాలేదని చెప్పుకొచ్చారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయకుండా మహబూబ్‌నగర్ ప్రజలను బీఆర్ఎస్ మోసం చేసిందని ధ్వజమెత్తారు సోమవారంపెద్దపల్లి జిల్లాలో మంత్రి ఉత్తమ్ పర్యటించారు. రైతన్నలకు మేలు చేసే చెక్ డ్యాంలను ఎవరైనా కావాలని ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తే ఊపేక్షించబోమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. 'నీటి వాటాలో 71 శాతం మాకు 29శాతం ఏపీకి ఇవ్వాలని మేము పోరాడుతున్నాం. 17 జనవరి 2024, ఫిబ్రవరిలో కేఆర్ఎంబీకి లేఖ ఇచ్చాం. ఇరిగేషన్ కాంట్రాక్టర్ల లిస్ట్ తీయండి. కేసీఆర్ హయంలో లాగా ఏపీ కాంట్రాక్టర్లకు మేము ఇచ్చామా..? హరీశ్‌రావు పేరు మార్చుకుని గోబెల్స్ అని పెట్టుకోవాలి. కాళేశ్వరం విషయంలో పదే పదే అసత్యాలు మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ నాయకులు సిగ్గుతో తలవంచుకోవాలి. తెలంగాణ ప్రజల తలను తాకట్టు పెట్టి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం కూలిపోయింది. రాష్ట్రంలో ఇప్పుడున్న ప్రాజెక్టులను కట్టింది కాంగ్రెస్. కాళేశ్వరం నుంచి గత ఐదేళ్లలో 70 టీఎంసీల నీళ్లను మాత్రమే ఉపయోగించారు. హరీశ్‌రావు అతి తెలివితేటలు వాడటం ప్రజలు గమనిస్తున్నారు. కృష్ణా జలాల విషయంలో 2014 నుంచి 2020 వరకు జరిగిన అపెక్స్ కౌన్సిల్ భేటీల్లో కేసీఆర్ సంతకాలు పెట్టారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రస్తావించారు.

## జనవరి 13 నుంచి కైట్ ఫెస్టివల్

**హైదరాబాద్,డిసెంబర్ 22 :** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని హైదరాబాద్ నగరంలో వచ్చే నెల 13వ తేదీ నుంచి కైట్ ఫెస్టివల్ నిర్వహించనున్నారు. దీని ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీా క్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సంక్రా ంతి పండుగ వాతావరణానికి తగిన విధంగా హైదరా బాద్ నగరపు సాంస్కృతిక వైభవం ప్రతిబింబించేలా కైట్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించాలని సూచిం చారు. ఈ కైట్ ఫెస్టివల్ కు ప్రత్యేక గుర్తింపు, విస్తృత ప్రచారం కల్పించేలా సరైన పేరు, ప్రత్యేక బ్రాండింగ్, ఆకర్షణీయమైన లోగోను రూపొందించాలని సంబంధిత శాఖలను ఆయన ఆదేశించారు. హైడ్రా ద్వారా పునరుజ్జీవింపబడిన చెరువుల వద్ద ఈ కైట్ ఫెస్టివల్ ను నిర్వహించాలని గౌరవ ముఖ్యమంత్రి ఆకాంక్షను సిఎస్ తెలిపారు. దీని ద్వారా నగరంలోని నీటి వనరుల పునరుద్ధరణలో సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేయడం లక్ష్యమని ఆయన అన్నారు. గుర్తించిన ప్రదేశాల్లో కైట్ ఫెస్టివల్ కు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించి సమన్వయం చేయడానికి జిహెచ్ఎంసి హెచ్ఎండిఎ , హైడ్రా తరఫున ఒక్కొక్క ప్రత్యేక అధికారిని నియమించాలని ఆయన ఆదేశించారు. జనవరి మొదటి వారం నుంచి మంత్రులు పునరుద్ధరించబడిన చెరువులను సందర్శించి ఏర్పాట్లను సమీక్షిస్తారని ఆయన తెలిపారు. మావేశంలో హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ నగరవ్యాప్తంగా హైడ్రా ద్వారా పునరుజ్జీవింపబడిన చెరువులపై సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. నీటి నిల్వ సామర్థ్యం పెంపు, పర్యావరణ స్థిరత్వం , ప్రజాప్రయోజనాల కోసం చేపట్టిన పునరుద్ధరణ పనులను వివరించారు.

## కెసిఆర్ స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ స్ట్రీట్ రౌడీలా మాట్లాడారు

**హైదరాబాద్,డిసెంబర్ 22 :** రేవంత్ రెడ్డికి నీతి జాతి లేదని, ఎప్పుడు ఏ పార్టీలో ఉంటాడో కూడా తెలియనది, రేవంత్ రెడ్డి... రేపు ఏ పార్టీలో ఉంటాడో తెలియదని సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు హాట్ కామెంట్స్ చేశారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్ స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ స్ట్రీట్ రౌడీ మాదిరి మాట్లాడారని విమర్శించారు. త్యాగాల చరిత్ర తమది అని.. వెన్నుపోటుకు మారు పేరు రేవంత్ రెడ్డి అని కామెంట్స్ చేశారు. సంకుచిత, మరగుజ్జు మనస్తత్వంతో ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌ను తెలంగాణ ద్రోహిగా కేసీఆర్ ప్రజల ముందు నిలబెట్టారని అన్నారు. కేసీఆర్ ప్రజల పక్షాన ప్రశ్నిస్తే.. సీఎం, నీళ్ళ మంత్రికి ఎందుకంత నొప్పి అని నిలదీశారు. ఎవరి ఒత్తిడితో నీటి వాటాను తగ్గించుకున్నారని ప్రశ్నించారు. 45 టీఎంసీలకు.. మంత్రి ఉత్తమ్ స్వయంగా తన దస్తూరితో కేంద్రానికి లేఖ రాశారని చెప్పారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఉత్తర కుమారుడిలా మిగిలిపోయారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అనుభవమంతా దోపిడికి, లూటీకి పనికొస్తుం దంటూ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ఆదివారం ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన మాటలపై రేవంత్ రెడ్డి చిట్‌చాట్‌లో స్పందించిన తీరును బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు తప్పుపట్టారు. తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. కేసీఆర్ ఒక స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ రెడ్డి స్ట్రీ రౌడీలా మాట్లాడారని విమర్శించారు. ఓ గల్లీ రౌడీ మాటల్లా, ఓ గూండా మాటల్లా రేవంత్‌రెడ్డి మాటలు ఉన్నాయని విమర్శించారు. తెలంగాణకు ఒక నొక్కుపడనియ్యను అని కేసీఆర్ చాలా గొప్పగా మాట్లాడారని, ఆ మాటతో సీఎం రేవంత్‌రెడ్డికి, నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వచ్చిన నొప్పి ఏమిటో అర్థం కావడం లేదని హరీశ్ రావు అన్నారు. తప్పు చేసింద్రు కాబట్టే వాళ్లకు నొప్పి కలుగుతున్నదని వ్యాఖ్యానించారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డి నిన్న ఉత్తరకుమారుడిగా తేలిపోయారని ఎద్దేవా చేశారు. ఆసరా పింఛన్‌లను రూ.4 వేలకు పెంచుతామని ఎందుకు పెంచలేదని కేసీఆర్ ప్రశ్నించారని, దానికి మీరు ఎందుకు సమాధానం చెప్పలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి అపారమైన అనుభవం ఉన్నదని, నిధులు ఎలా సమీకరించాలో, ప్రజలకు ఎలా ఇవ్వాలో బాగా తెలుసని ఎన్నికల ముందు చెప్పింద్రు కదా.. ఇప్పుడు ఏమైంది మీ అనుభవం అని హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. మీ అనుభవం అంతా దోపిడీలకు, కమిషన్‌లకు, వాటాలకు, లూటీలకే సరిపోయిందా..? అని ప్రశ్నించారు. 'బీఆర్ఎస్ హయాంలో ఆటో డ్రైవర్‌కు ఫోన్ చేస్తే యూరియా బస్తాలు తెచ్చి ఇంట్లో వేసి వెళ్లేవారని, ఇప్పుడు చెప్పులు లైన్‌లో పెట్టే పరిస్థితి వచ్చిందని, యాప్‌లు, మ్యాప్‌లతో రైతులను ఎందుకు గోసపెడుతున్నరని కేసీఆర్ ప్రశ్నించారు. దానికి మీ సమాధానం ఏదీ అని హరీశ్‌రావు అన్నారు. హైదరాబాద్ నగర శ్రేయస్సు కోసం తాము పార్మాసిటీ కోసం కేటాయించిన స్థలంలో ఇప్పుడు ఫ్యూచర్ సిటీ ఎందుకు అంటున్నారని కేసీఆర్ అడిగిన ప్రశ్నకు సీఎం నుంచి సమాధానం లేదని హరీశ్‌రావు మండిపడ్డారు.

## ముగిసిన రాష్ట్రపతి శీతాకాల విడిది

**హైదరాబాద్,డిసెంబర్ 22 :** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ శీతాకాల పర్యటన ముగిసింది.. హకీంపేట్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో కలిసి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడ్కోలు పలికారు. రాష్ట్రపతికి వీడ్కోలు పలికిన వారిలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి,మంత్రి సీతక్క , ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు ఉన్నారు. దాదాపు ఆరు రోజులపాటు ముర్ము హైదరాబాద్‌లో బస చేశారు. ఈ నెల 17న హైదరాబాద్ చేరుకున్న ఆమె.. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 19న రామోజీఫిల్మ్‌సిటీలో నిర్వహించిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్‌పర్సన్ల జాతీయ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 20న గచ్చిబౌలిలో బ్రహ్మకుమారీస్ శాంతిసరోవర్ సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. 21న రాష్ట్రపతి నిలయంలో ఎట్ హోమ్ నిర్వహించారు. ఆరు రోజుల శీతాకాల విడిది ముగించుకున్న రాష్ట్రపతి..ప్రత్యేక విమానంలో దిల్లీ పయనమయ్యారు. ఆమెకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర కిషన్‌రెడ్డి తదితరులు వీడ్కోలు పలికారు.

## గోవా పంచాయితీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం

(మొదటి పేజీ తరువాయి)

ట్వీట్ చేశారు. 'సుపరిపాలనకు గోవా ప్రజలు అండగా నిలిచారు. ప్రగతిశీలక రాజకీయాలకు పట్టం కట్టారు. జిల్లా పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ-ఎంజీపీ (ఎన్డీయే) కుటుంబానికి బలమైన మద్దతు ఇచ్చిన నా సోదరులకు, సోదరీమణులకు కృతజ్ఞతలు' అని అన్నారు. గోవా అభివృద్ధి దిశగా ఎన్డీయే చేస్తున్న ప్రయత్నాలకు ప్రజాతీర్పు మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందని, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు తమ ప్రభుత్వం పునరకింతమవుతుందని పేర్కొన్నారు. ఇంతటి ఘనవిజయానికి కారణమైన కార్యకర్తలను ప్రధాని అభినందించారు. జిల్లా పంచాయతీ ఎన్నికల్లో బీజేపీపై నమ్మకం ఉంచి ఘన విజయం అందించిన ఓటర్లకు ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ-ఎంజీపీ కూటమి నుంచి గెలుపొందిన అభ్యర్థులను అభినందించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో డబుల్ ఇంజన్ ప్రభుత్వంపై ప్రజలు నిర్ణయాత్మక తీర్పునిచ్చారని అన్నారు. 'గోవాలో బీజేపీ నెంబర్ 1. ఇంతటి ఘనవిజయంతో బీజేపీని ఆశీర్వదించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు' అని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో సీఎం పేర్కొన్నారు. గోవా జిల్లా పంచాయతీ ఎన్నికల ఫలితాలు సోమవారంనాడు వెలువడ్డాయి. మొత్తం 50 సీట్లలో 30 సీట్లు బీజేపీ గెలుచుకుని ఏకైక పెద్ద పార్టీగా నిలిచింది. కాంగ్రెస్ పార్టీ 8 సీట్లు, స్వతంత్ర అభ్యర్థులు 5 సీట్లు గెలుచుకున్నారు. మహారాష్ట్ర గోమంతక్ పార్టీ (ఎండీపీ) రెండు స్థానాల్లో గెలుపొందగా, గోవా ఫార్వార్డ్ పార్టీ (జీఎఫ్‌పీ), ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), రివల్యూషనరీ గోన్స్ పార్టీ (ఆర్‌జీపీ) ఒక్కో సీటు చెప్పున గెలుచుకున్నాయి. బీజేపీ ఈ ఎన్నికల్లో ఎంజీపీతో కలిసి పోటీ చేయగా, జీఎఫ్‌పీ పొత్తుతో కాంగ్రెస్ పోటీ చేసింది. 2027లో గోవా అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా, 2012 నుంచి రాష్ట్రంలో బీజేపీ అధికారంలో ఉంది.

## ఇస్రో మరో భారీ ప్రయత్నం

(మొదటి పేజీ తరువాయి)

పంపిన శాటిలైట్ల కంటే పదిరెట్లు అధిక సామర్థ్యంతో బ్లూ బార్డ్ బ్లాక్ - 2 శాటిలైట్ పనిచేయనుంది. ఎల్‌విఎం రాకెట్ సిరీస్‌లో ప్రస్తుతం ఎనిమిదో ప్రయోగం జరగనుంది. ఇప్పటి వరకు జరిగిన ఏడు ప్రయోగాలు విజయవంతమైన విషయం తెలిసిందే. చంద్రయాన్ -3 ప్రయోగానికి ఎల్‌విఎం-3 రాకెట్‌ని ఇస్రో వినియోగించనుంది. ఈ నేపథ్యంలో షార్‌కి ఇస్రో చైరన్ డాక్టర్ నారాయణన్, అమెరికా ప్రతినిధులు చేరుకున్నారు. ఎల్‌విఎం-2 ఎం6ప్రయోగం పూర్తి వాణిజ్య ప్రయోగంగా తెలుస్తోంది. భవిష్యత్తులో మరిన్ని వాణిజ్య ప్రయోగాలకి అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో షార్‌లో జవాన్లు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టారు.

## నేషనల్ హెరాల్డ్ కేసులో ఇడి సవాల్

(మొదటి పేజీ తరువాయి)

హైకోర్టు నోటీసులు ఇచ్చింది. ఈడీ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు హాజరయ్యారు. ఈ కేసులో ఈడీ దర్యాప్తు పూర్తి చేసిందని, సాక్ష్యాలను సేకరించిందని, కేసులో భాగంగా పలుచోట్ల సోదాలు కూడా జరిపిందని చెప్పారు. ఈడీ ఛార్జిషీటును పరిగణనలోకి తీసుకోకుండా దిగువ కోర్టు తప్పు చేసిందని ఆయన వాదించారు. ఈ కేసుపై తదుపరి విచారణను వచ్చే మార్చి 12వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది. నేషనల్ హెరాల్డ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాఖలు చేసిన చార్జిషీటును పరిగణనలోకి తీసుకునేందుకు ఢిల్లీ కోర్టు గత మంగళవారంనాడు నిరాకరించింది. చార్జిషీటును తిరస్కరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా కాకుండా, ప్రైవేటు వక్తి సుబ్రమణ్యం స్వామి దాఖలు చేసిన ఫిర్యాదు ఆధారంగా చార్జిషీటును పరిగణనలోకి తీసుకోలేమని ఢిల్లీ కోర్టు ప్రత్యేక జడ్జి విశాల్ గాగ్నే తప్పుపట్టారు. చట్టం ప్రకారం దీన్ని విచారించడం సాధ్యం కాదన్నారు. ఢిల్లీ పోలీసు శాఖకు చెందిన ఆర్థిక నేరాల విభాగం ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని ప్రత్యేక న్యాయమూర్తి గుర్తుచేశారు. అలాంటప్పుడు ఈడీ చార్జిషీటు ఆధారంగా తీర్పు ఇవ్వడం తొందరపాటే అవుతుందని అభిప్రాయపడ్డారు. అయితే ఈ కేసులో ఈడీ దర్యాప్తును కొనసాగించవచ్చని కోర్టు ఆదేశాలిచ్చింది. ఈడీ ఛార్జిషీట్లులో సోనియగాంధీ, రాహుల్ గాంధీ పేర్లతో పాటు సుమన్ దూబే, శామ్ పిట్రోడా, యంగ్ ఇండియన్, డోటెక్స్ మర్చండైజ్, సునీల్ భండారి పేర్లు చేర్చింది.

## పవన్, ఎన్టీఆర్‌ల పిటిషన్లపై విచారణ

(మొదటి పేజీ తరువాయి)

వినియోగించడం, తప్పుడు ప్రచారం చేయడం వల్ల తమ వ్యక్తిత్వ హక్కులకు భంగం వాటిల్లుతోందని ఎన్టీఆర్, పవన్ కల్యాణ్ పిటిషన్లలో పేర్కొన్నారు. వీరిద్దరి తరఫున సీనియర్ న్యాయవాది సాయి దీపక్ వాదనలు వినిపించారు. మార్ఫింగ్ ఫొటోలు, అవమానకర పోస్టులు విస్తృతంగా ప్రచారంలో ఉన్నాయని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. కేసుల్లో ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, గూగుల్, ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్‌ను ప్రతివాదులుగా చేర్చారు. ఇప్పటికే కొన్ని లింకులను తొలగించినట్లు ప్రతివాదులు కోర్టుకు వివరించారు. అయితే తొలగించిన లింకులపై ఆదేశాలు జారీ చేయడానికి ముందు సంబంధిత ఖాతాదారులకు వాదనలు వినిపించే అవకాశం ఇవ్వాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. లింకులు అభిమానుల ఖాతాల నుంచి వచ్చినవని ఇన్‌స్టాగ్రామ్ నిరాకరణతో స్పష్టంగా పేర్కొనాలని హైకోర్టు సూచించింది. గూగుల్ తమ వినియోగదారులకు ఈ విషయాన్ని తెలియజేయాలని లేదా ఖాతాలను నిలిపివేయాలని ఆదేశించింది. సంబంధిత లాగిన్ వివరాలను మూడు వారాల్లో అందించాలని ఢిల్లీ హైకోర్టు ఆదేశిస్తూ తదుపరి విచారణను మే 12వ తేదీకి వాయిదా వేసింది.

## జీహెచ్‌ఎంసీ డివిజన్ల పునర్విభజన

### - జోక్యం చేసుకోలేమన్న హైకోర్టు

**హైదరాబాద్,డిసెంబర్ 22 :** జీహెచ్‌ఎంసీ డివిజన్ల పునర్విభజనను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. వాదనలు విన్న ధర్మాసనం.. ఈ విషయంలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. జీహెచ్‌ఎంసీలో డివిజన్ల సంఖ్యను 150 నుంచి 300కు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. దీనిని సవాల్ చేస్తూ ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. ఎంసీహెచ్‌ఆర్‌డీలో సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సమర్పించిన నివేదిక ఆధారంగా వార్డుల పునర్విభజన చేశామని ప్రభుత్వం చెబుతున్నా.. ఆ నివేదికను బయటపెట్టలేదని, అభ్యంతరాల స్వీకరణకు తగినంత గడువు ఇవ్వలేదని పిటిషనర్ తరఫు న్యాయవాదులు వాదించారు. చట్టపరిధిలోనే డీలిమిటేషన్ నోటిఫికేషన్‌ను జారీ చేసినట్లు ప్రభుత్వం తరఫు న్యాయవాది బుధవారమే కోర్టుకు వివరించారు.

# పంచాయతీలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దండి

- నూతన పాలకవర్గాలకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పిలుపు





**చర్చ:-మానకొండూర్:**పంచాయతీలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పంచాయతీ నూతన పాలకవర్గాలకు కోరారు. సోమవారం తిమ్మాపూర్ మండలంలోని మహాత్మానగర్, తిమ్మాపూర్, నుస్తులాపూర్, పోర ండ్ల, పోలంపల్లి, నర్సింగాపూర్ గ్రామ పంచాయతీ పాలకవర్గాల ప్రమాణ స్వీకారోత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనా రాయణ మాట్లాడుతూ పంచాయతీల పాలనా పగ్గాలు చేపట్టిన కొత్త పాలకవర్గాలు ప్రజాసమస్యల పరిష్కారంపైన, గ్రామాల అభివృద్ధిపైన ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. చాలా గ్రామాల్లో విద్యార్థులు,యువకులు మత్తు పదార్థాలకు బానిసవుతున్నారని, చెడు వ్యసనాల బారినపడటం ఆందోళన కలిగిస్తున్నదన్నారు. సమాజంలో రోజురోజుకు జఠిలంగా మారుతున్న ఈ సమస్యపైన దృష్టి సారించిన వాటి నివారణకు గ్రామాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అవసరమైతే ఇలాంటి విషయాలపై పోలీసుల సహకారం తీసుకోవాలని ఆయన సూచించారు. సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు కలిసికట్టుగా అభివృద్ధికి పాటుపడాలన్నారు. పాలకవర్గ సభ్యులంతా గ్రామ పంచాయతీ విధులు, బాధ్యతలు గుర్తెరిగి మసలుకోవాలన్నారు. పంచాయతీ నిబంధనలు మేరకే పనులు చేయాలని, అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు కృషి చేస్తూ ప్రజామోదం పొందాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు. మహాత్మానగర్ లో...మహాత్మానగర్ సర్పంచ్ గా పొన్నాల సంపత్, ఉప సర్పంచ్ గా కేతిరెడ్డి ఎల్లారెడ్డి, వార్డు సభ్యులుగా నేదు నూరి గంగరాజం, అడిశర్ల కనుకమల్లు, మునిగంటి స్పందన, ఎడ్ల అర్చన, బోయినపల్లి వెంకటేశ్, కన్నం రజిత, పొన్నాల లాస్య,రాచపల్లి సరిత, గూడ కమలాకర్ ప్రమాణం చేశా రు. మండల పంచాయతీ అధికారి వి.సురేందర్ వారిచేత ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల అభివృద్ధి అధికారి రాజీవ్ మల్హోత్ర, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ కుంట రాజేందర్ రెడ్డి, మహేష్,అట్ల అనిల్, రాచపల్లి ప్రసాద్ తదితరులు హాజరయ్యారు. తిమ్మాపూర్ లో..

తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవిని గంకిడి లక్ష్మారెడ్డి మూడోసారి చేపట్టారు. సర్పంచ్ గా లక్ష్మారెడ్డితోపాటు, ఉప సర్పంచుగా పైడిపల్లి ఆంజనేయులు, వార్డు సభ్యులుగా చిలుకూరి రాజు, గంకిడి సంధ్య, నగునూరి రజిత, బొర్ర వంశీ, పోతరాజు స్వప్న, తమ్మనబోయిన నర్సయ్య, మాతంగి అంజయ్య, జక్కని నవ్య, చిలుకూరి మల్లమ్మ, కేతిరెడ్డి రజని, గడ్డి రమేశ్ ప్రమాణ స్వీకారం చేశారు. నుస్తులాపూర్ లో...

నుస్తులాపూర్ గ్రామ సర్పంచ్ గా తుమ్మనపల్లి సంధ్య-శ్రీనివాస్ రావు పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. ఆమెతోపాటు ఉప సర్పంచుగా గోగూరి అంజలి-నర్సింహారెడ్డి, వార్డు సభ్యులుగా నూనె సురేశ్ బాబు, వి.శ్రీనివాస్ రెడ్డి, దాడి మొండయ్య, రొడ్డ ఉజఫల,, ఆవుల నర్సయ్య, సిరిగినేని కొండల్ రావు, తమ్మనవేణి స్వరూప, అలువాల రాజేంద్రప్రసాద్, నగ్మా నౌషీన్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధారపు శ్రీనివాస్, గోగూరి నర్సింహారెడ్డి, శ్రీగిరి రంగారావు, కొత్త రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. పోరండ్ల లో ...పోరండ్ల సర్పంచ్ గా అనోద శ్రీనివాస్, ఉప సర్పంచ్ గా నీలం ఓదెలు, వార్డు సభ్యులుగా గడ్డం రమేశ్, పార్నంది అనూష, వెల్ది పద్మ, బత్తిని రమ్య, పాటకుల చొక్కయ్య, తోడెంగ శ్రావ్య, కిన్నెర భూమయ్య, జంగిటి వంశీ, అనోద రాజయ్య, మోరపల్లి సరోజన,నాంపెల్లి సత్తయ్య ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చింతల తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీటీసీ చింతల లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలంపల్లిలో..పోలంపల్లి గ్రామ సర్పంచ్ గా గుంటి లావణ్య-మల్లేశం, ఉప సర్పంచ్ గా మెరుగు మోహన్, వార్డు సభ్యులుగా మంథని రాజమణి-సంపత్, న్యాలం అజయ్, కనుకం కొమురయ్య, ఖమ్మం కృష్ణ, పోలు సంపత్, ఆకుల రాములు, వెంగళ ఎల్లేష్, గుంటి మల్లీశ్వరి-బీరయ్య, ప్యాట మానస-ఎల్లస్వామి లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మల్లేశం, పార్టీ నాయకులు రాధాకిషన్ రావు, బుడిగె సంపత్ తదితరులు పాల్గొన్నారు. నర్సింగాపూర్ లో ...నర్సింగాపూర్ గ్రామ సర్పంచ్ గా పెరుక రవి, ఉప సర్పంచుగా చిరుతల యాదగిరి కనుకం మొడయ్య, గోద శ్రీనివాస్ ,ఓడ్నాల భాగ్యలక్ష్మి, చిల్ల లావణ్య, పడాల శ్రీనివాస్, పెరుక స్వప్న, మాదాసు సత్యమ్మలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రవ ంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్ తోపాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన మన్యం బంద్

- పోలవరం జిల్లాలో ఏలూరు జిల్లాలోని ఆదివాసీ గ్రామాలను చేర్చాలి
- రాస్తా రోకో,బైక్ ర్యాలీ నిర్వహించిన పోలవరం జిల్లా సాధన కమిటీ నాయకులు








**చర్చ: ప్రతినిధి కుక్కునూరు :**కుక్కునూరు డిసెంబర్ 22 : పోలవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గం లోని ఉన్న మండలాలు లేకపోవడం సిగ్గుచేటని చంద్రబాబు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ గిరిజన సంఘం అధ్యక్షులు కార్యదర్శి శ్యామల లక్ష్మణరావు, పట్ల లక్ష్మయ్య, ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కురం సంజీవరావు డిమాండ్ చేశారు. సోమవారంకుక్కునూరు మండలంలో నిర్వహించిన బంద్ లో ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు,వర్తక వ్యాపార సంస్థలు, పెట్రోల్ బంక్, గ్యాస్ గోడం స్వచ్ఛంద మద్దతు తెలియజేస్తూ మూసివేశారు. ఈ సందర్భంగా ప్రధాన సెంటర్లో బంద్ లో భాగంగా జరిగిన రాస్తారోకో,బైక్ ర్యాలీని ఉద్దేశించి శ్యామల లక్ష్మణరావు, పట్ల లక్ష్మయ్య, కురం సంజీవ్ రావుమాట్లాడుతూ పోలవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గం లోని ఉన్న మండలాలు లేకపోవడం సిగ్గుచేటని చంద్రబాబు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. పోలవరం జిల్లా చేస్తానని ప్రకటించి పోలవరం జిల్లాలోని అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉన్న మండలాల కలుపుతూ జిల్లా చేశారు, కానీ పోలవరం లోని ఉన్న మండలాలు,పోలవరం,బుట్టాయిగూడెం,జీలుగుమిల్లి,వేలేరుపాడు ,కుక్కునూరు మరియు టీ.నర్సాపురం, గోపాలపురం, కోయల గూడెం మండలాలలో ఉన్న గిరిజన గ్రామాలు జంగారెడ్డిగూడెం లో ఉన్న గిరిజన గ్రామాలను చేర్చకపోవడం గిరిజనులను మోసం చేయడేమెనని విమర్శించారు. ఏలూరు జిల్లాలో ఉన్న పోలవరం నియోజకవర్గం, మిగిలిన ప్రాంతాల్లో ఉన్న గిరిజన గ్రామాలను పోలవరం జిల్లాలో చేర్చాలని, వారు డిమాండ్ చేశారు. తద్వారా,నిర్వాసితులు,ఆదివాసీలు,ఈ ప్రాంత అభివృద్ధికి అవకాశం ఉంటుందని అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉన్న నిర్వాసితులను సైతం జీలుగుమిల్లి బుట్టాయిగూడెం మండలాల్లో పెట్టారు ఇప్పుడు పోలవరం జిల్లాలోని పోలవరం నియోజకవర్గంలో ఉన్న గ్రామాలు లేకపోవడం సిగ్గుచేటని వారు విమర్శించారు. ఈ బంద్ ఏజెన్సీ మొత్తం విజయవంతంగా అయిందని ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అలాగే ఎమ్మెల్యే అసెంబ్లీలోని పట్టుబట్టి సాధించాలని ప్రభుత్వం ఇచ్చిన హామీని నెలకొట్టుకోవాలని లేనిపక్షంలోని మరింత ఉధృత ఉద్యమాలు కొనసాగిస్తామని వారు డిమాండ్ చేశారు. ఈ బంద్ కు సీపీఎం,సిఐటియు, ఎస్.ఎఫ్.ఐ తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ బంద్ లో పాల్గొన్నారు. ఈ బంద్ లో సీపీఎం మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్, జిల్లా కమిటీ సభ్యులు యర్రంశెట్టి నాగేంద్రరావు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షులు వేణు, గిరిజన సంఘం మండల ఉపాధ్యక్షులు కాక ఆనంద్, ఎస్.ఎఫ్.ఐ మండల అధ్యక్షులు,కార్యదర్శి నవదీప్, వర్క లక్ష్మణ్ కుమార్, ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు జెడ్డి రఘు,నాగార్జున, సర్పంచ్ కంటిపల్లి రామకృష్ణ, వర్స లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలి నిధుల మంజూరుకు సహకరిస్తా





**చర్చ:- మానకొండూర్ :**ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణగ్రామాల సర్వతోముఖాభివృద్ధికి కొత్త పంచాయతీ పాలకవర్గాలు కృషి చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. సోమవారం మానకొండూర్ మండలం చెంజర్ల, ఈదుల గట్టెపల్లి, ముంజంపల్లి గ్రామాల్లో జరిగిన పంచాయతీ నూతన పాలకవర్గాల ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిపై పంచాయతీ పాలక వర్గాలు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. అభివృద్ధితోపాటు సమస్యల పరిష్కారంపై ప్రజలు పెట్టుకున్న ఆశలు వమ్ము కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత పాలక వర్గంపై ఉందన్నారు. గ్రామాల్లో ఏపని చేసిన ప్రజల కోణంలో ఆలోచించి చేయాలన్నారు.గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టాలని, పారదర్శకంగా పనిచేసే పంచాయతీలకు నిధుల మంజూరుకు పూర్తిస్థాయిలో సహకరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. చెంజర్లలో...చెంజర్ల గ్రామ సర్పంచ్ గా గొల్లెన కనుకవ్వ-కొమురయ్య, ఉప సర్పంచ్ గా గడ్డి రేణుక-గణేష్, వార్డు సభ్యులుగా బొలబత్తుల లక్ష్మి-ఆంజనేయులు, బోళ్ల వేణుగోపాల్, బాసబత్తుల అనూష-వినోద్, దుద్దెల శంకర్, జిల్లెళ్ల శ్రీనివాస్, దాసారపు రజిత-రాజు, మూల రమేష్, బర్రె నియోమి-రమేష్, కానిగంటి సుమలత-ఆంజనేయులు, బుర్ర చంద్రాకర్, బోళ్ల స్రవంతి-ప్రసాద్ లు ప్రమాణం చేశారు. మండల పంచాయతీ అధికారి కిరణ్ కుమార్ వారిచేత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల అభివృద్ధి అధికారి వరలక్ష్మి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆర్.తిరుమల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, రేమిడి తిరుపతి, సాయిరి దేవయ్య, తమ్మిశెట్టి రాజేష్, కానిగంటి మల్లికార్జున్, రమేశ్,ముక్కిస సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పూలమాల వేసి నివాళు లర్పించారు. ముంజంపల్లిలో...ముంజంపల్లి గ్రామ సర్పంచ్ గా నందగిరి కనకలక్ష్మి-రవీంద్రచారి, ఉప సర్పంచ్ గా బత్తిని కుమార్, వార్డు సభ్యులుగా పాశం రేణుక, నెల్లి రాజు, ఏల్పుకొండ సుమలత, పిల్లి జమున, ములుగూరి ఎల్లయ్య, పిట్టల పర్శరాములు, నాగపురి మల్లేశం గౌడ్, ఏగోళపు రజిత, గోగూరి సతీష్ రెడ్డిలు ప్రమాణ స్వీకారం చేశారు. ఎంపీవో కిరణ్ కుమార్ వారిచే ప్రమాణం చేయించారు.

ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వరలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పాశం కనుకయ్య, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ

, తిరుమల్ రెడ్డి, కొండ్ర సురేష్, కనకం అశోక్, వేగోళపు శ్రీనివాస్ గౌడ్, ఎడ్ల శోభన్ రెడ్డి, రాజు, యాళ్ల నర్సింహారెడ్డి, చల్లా సంపత్ , కుక్క శ్రీనివాస్, గాలిపల్లి సంతోష్, ముత్తోజు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు




**చర్చ హుస్నాబాద్ :- పట్టణంలో :**శ్రీరామనుజన్ జయంతి సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుస్నాబాద్ నందు సోమవారం నాడు గణిత శాస్త్ర విభాగ ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి మాట్లాడుతూ గణిత శాస్త్ర పరిశోధనలో భారతీయుల కృషి వెలకట్టలేనిదని తెలుపుతూ, భారతీయ గణిత శాస్త్రవేత్తల కృషిని కొనియాడారు. క్రీస్తు పూర్వం నుండే భారతీయులు గణిత శాస్త్రాన్ని ఉపయోగించి చంద్రునికి మరియు భూమికి మధ్య ఉన్న దూరాన్ని కచ్చితంగా లెక్కించ గలిగారని తెలిపారు. దేవాలయాలలో మరియు చారిత్రాత్మక కట్టడాలలో ఉన్న రేఖా శాస్త్ర గణితాన్ని వివరించారు. శ్రీ రామానుజన్ అతి చిన్న వయసులోని గణిత శాస్త్రంలో చేసిన పరిశోధనలు ప్రపంచ ఖ్యాతిని పొందాయని తెలిపారు. ఈ సందర్భంగా గణిత శాస్త్ర అధ్యాపకురాలు, శ్రీమతి జి. లక్ష్మి 1729 సంఖ్యకు రామానుజన్ ఇచ్చిన వివరణను వివరించారు. విద్యార్థులకు క్విజ్ ను నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా శ్రీమతి కె రాజ్యలక్ష్మి వ్యవహరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వి. అనిల్ కుమార్, బాలరాజు, చంద్రమౌళి,నైనా దేవి, విజయ, అనిత, షబీ ఫాతిమా, శ్రీనివాస్, రమేష్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కస్టడియల్ డెత్ పై తీవ్ర ఆరోపణలు : విచారణకు ఆదేశించిన టీజీహెచ్ఆర్సి




**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :**తెలంగాణ మానవ హక్కుల కమిషన్ (టీజీహెచ్ ఆర్ సి) ఎస్ఆర్ నెం.4129 మరియు 4130 ఆఫ్ 2025 కేసుల్లో, కర్లా రాజేష్ అనే వ్యక్తి అక్రమ నిర్బంధం, కస్టడీలో చిత్రహింసలు మరియు కస్టడీ మృతికి సంబంధించిన తీవ్రమైన ఆరోపణలను పరిగణనలోకి తీసుకుంది. ఈ ఆరోపణలను మృతుడి తల్లి శ్రీమతి కర్లా లలిత మరియు సామాజిక కార్యకర్త, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీ మంద కృష్ణ మాదిగ, శ్రీ వెంకటేష్ నేత, ఫార్మర్ ఎంపీ, మరియు ఇతర సామాజిక కార్యకర్తలు కమిషన్ ముందు ఉంచారు. చిల్కూర్ మరియు కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో కర్లా రాజేష్‌ను అక్రమంగా నిర్బంధించి, థర్డ్ డిగ్రీ పద్ధతులతో హింసించి, తప్పుడు క్రిమినల్ కేసులో ఇరికించి, కుటుంబ సభ్యులను కలవనీయకుండా చేశారని, అనంతరం సబ్‌జైలు నుంచి ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించినప్పటికీ తీవ్ర గాయాల కారణంగా ఆయన మృతి చెందినట్లు ఆరోపణలు ఉన్నాయని కమిషన్ గమనించింది. మానవ హక్కుల ఉల్లంఘనల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, ఇదే అంశానికి సంబంధించి ముందుగా నమోదైన ఎస్ ఆర్ నెం.3693/2025 ఫిర్యాదుతో ఈ కేసులను కలిపి విచారణ జరపాలని నిర్ణయించి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హోం శాఖ ప్రధాన కార్యదర్శి నుండి సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశిస్తూ, తదుపరి విచారణను 12.01.2026కు నిర్ణయించింది.

# కంటి సంరక్షణ పై దృష్టి సారించాలి

- గురుకుల విద్యార్థులతో డా. శ్రీనివాస్






**చర్చ, జగిత్యాల:**జగిత్యాల జిల్లా లోని ప్రభుత్వ పాఠశాలలోని 41 వేల మంది విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తామని జిల్లా ఉప వైద్యాధికారి డా. ఎన్. శ్రీనివాస్ అన్నారు. సోమవారం గొల్లపెల్లి రోడ్డు లోని మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డా. శ్రీనివాస్ మాట్లాడుతూ జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు మొత్తం 41 వేల 23 మంది చిన్నారులు ఉన్నారని వీరందరికీ రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం ద్వారా మార్చి 31 2026 వరకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. మైనారిటీ గురుకులంలో 6 నుంచి 10వ తరగతి 251 పిల్లలకు కంటి పరీక్షలు నిర్వహించామని, ఇందులో 41 మంది దృష్టిలోపం గల చిన్నారులను గుర్తించామని వారికి త్వరలోనే అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. పిల్లల ఒద రూ ఆకుకూరలు, క్యారెట్, బొప్పాయి పండ్లను ఎక్కువగా తీసుకోవాలని, కన్నులను రక్షిం చుకో వాలని , ఎక్కువగా సెల్ ఫోన్లు, టీవీలు చూడరాదని సూచించారు.

ఈకార్యక్రమంలో ఆర్ బి ఎస్ కే వైద్యులు డాక్టర్ సురేందర్ డాక్టర్ విద్య, ఆఫ్తాల్మిక్ ఆఫీసర్ తిరుపతి, మైనారిటీ గురు కుల ప్రిన్సిపాల్ తంగూరి సుచరిత సూపర్వైజర్ మంకిడి శ్రీనివాస్ వైద్య సిబ్బంది, టీచర్స్ పాల్గొన్నారు.

# ఘనంగా గణిత దినోత్సవం



**చర్చ :- కరీంనగర్ :** ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదినం సందర్భంగా మైనారిటీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల బాయ్స్ -2 ఇరుకుల్ల లో గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 1729 ఆకారంలో విద్యార్థుల విన్యాసం ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన మాథ్స్ రోబో అలరించింది. గణిత శాస్త్రనికి సంబందించిన అంశాలతో ఎగ్జిబిషన్ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ డాక్టర్ కనపర్తి సురేష్, స్కూల్ కో ఆర్డినేటర్ మహేందర్, ఉపాధ్యాయులు జలజ, పవన్, శ్రీలత, శ్రీనివాస్, శ్రవణ్, సతీష్, విష్ణు, తిరుమల, జ్యోతి, రాజు, జూవేరియా, వార్డెన్ ప్రకృద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకార మహోత్సవం



చర్చ:- హుస్నాబాద్: మండలం పోతారం (ఎస్) నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు ల ప్రమాణస్వీకారం మహోత్సవం పోతార (ఎస్) గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు గ్రామ ప్రజలు అధికారులు శాలువాలతో సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ మామిడి చంద్రకళ మాట్లాడుతూ. పోతారం(ఎస్) గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు అహర్నిశలు శ్రమించి కృషి చేస్తానన్నారు. నన్ను సర్పంచిగా ఎన్నుకున్నందుకు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అండదండలతో పోతారు (ఎస్) గ్రామ పంచాయతీని అభివృద్ధి పరుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో. ఉప సర్పంచ్ రాజ్ కుమార్, నూతన వార్డు సభ్యులు. గొల్లెన యాదమ్మ వంగ శ్రీనివాస్ రెడ్డి, మేకల మంగ, ఆలేటి లావణ్య, ఎ గోజు ఈశ్వర్, నున్నపు కిషోర్, మామిడి ఆంజనేయులు, వాటు లక్ష్మి, సుంకరి స్వాతి, స్పెషల్ ఆఫీసర్ మల్లోజి,గ్రామ పంచాయతీ కార్యదర్శి బద్ధం శ్రీనివాస్ రెడ్డి, పోతారం ఎస్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఉద్యమ సర్వేను పరిశీలించిన డాక్టర్ తుకారాం రాథోడ్






చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారామ్ రాథోడ్ బూర్గంపహాడ్ మరియు గౌతమ్ పూర్ గ్రామాలలో జరుగుతున్న కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఉద్యమంలో భాగంగా సర్వేను పరిశీలించడం జరిగినది.తదుపరి బూర్గంపహాడ్ జూనియర్ కళాశాల నందు జరిగిన జాతీయ విపత్తు నిర్వహణ మాక్ డ్రిల్ కార్యక్రమం నందు నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను పరిశీలించడం జరిగినది.ఈ వైద్య శిభిరాలలో మొరంపల్లి బంజర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. భద్రాచలం జిల్లా ఉప వైద్య మరియు ఆరోగ్య కార్యాలయం నందు వైకుంఠ ఏకాదశి పర్వదినంనందు నిర్వహించనున్న వైద్య మరియు ఆరోగ్య శిబిరాలపైన డివై. డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీధర్ నిర్వహిస్తున్న సమావేశంను సమీక్ష చేయడం జరిగింది ఈ సమీక్షలో ఔషధాలు అందుబాటులో ఉంచాలని, అంబులెన్స్ ల నందు ప్రత్యేక వైద్య బృందలను ఉంచాలని, వైద్య సిబ్బందికి అవసరాల నిమిత్తం రెండు గదులు అందుబాటులో ఉంచాలని ఆదేశాలు జరిచేశారు.

ఈ కార్యక్రమం నందు డాక్టర్ శ్రీధర్ డివై. డీఎంహెచ్ఓ భద్రాచలం, డాక్టర్ సైదులు ఏడిఎంహెచ్ ఓ, ప్రోగ్రామ్ అధికారులు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్ లో మొత్తం 4589 కేసుల పరిష్కారం: ఎస్పీ రోహిత్ రాజు




చర్చ భద్రాద్రి కొత్తగూడెం :జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన క్యాలెండర్ కేసులు-383,డ్రంక్ అండ్ డ్రైవ్-3098,ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన కేసులు,ఈ-పెట్టి కేసులు-1117 తదితర కేసులు మొత్తం 4589 కేసులు పరిష్కృతం కాబడినయని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు,కోర్టు సిబ్బంది గత వారం రోజుల నుండి కేసులలో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి రాజీమార్గం రాజ మార్గమని,లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని మరియు ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించినందున ఈ కేసులు పరిష్కరించబడినాయని తెలిపారు.కేసుల పరిష్కారానికి కృషి చేసిన జిల్లా పోలీస్ అధికారులను,సిబ్బందిని ఎస్పీ ఈ సందర్భంగా అభినందించారు.లోక్ అదాలత్ ద్వారా ఇట్టి కేసుల పరిష్కారానికి ప్రతిభ చూపిన అధికారులు మరియు కోర్టు డ్యూటీ ఆఫీసర్లకు తగిన రివార్డులను అందజేయడం జరుగుతుందని అన్నారు.ఇందులో భాగంగానే జిల్లాలో నమోదైన 71 సైబర్ క్రైమ్ కేసులను పరిష్కరించి, ఇట్టి కేసులలో నగదును కోల్పోయిన బాధితులకు 15,86,229/- రూపాయల నగదును కోర్టు ద్వారా అందజేయడం జరుగుతుందని తెలిపారు.

## గౌరవెల్లి గ్రామ సర్పంచ్ గా పాండ్రాల దామోదర్ ప్రమాణ స్వీకారం





చర్చ:- అక్కన్నపేట్ : అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామ సర్పంచ్ గా పాండ్రాల దాము ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా గౌరవెల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సమస్యగా ఉన్న టాయిలెట్లను 45 రోజుల్లో పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. టాయిలెట్ల నిర్మాణానికి భూమి పూజ కూడా చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇదే పాఠశాలలో నేను చదువుకొని ఈరోజు సర్పంచ్ ను అయ్యానని, పాఠశాలపై ప్రేమతో టాయిలెట్ల నిర్మాణానికి పూనుకున్నానని తెలియజేశారు. అక్కన్నపేట మండలంలోని ఈ పాఠశాలలో అత్యధికంగా 300కు పైచిలుకు పిల్లలు ఉన్నారని తెలియజేశారు. అలాగే గౌరవెల్లి డ్యామ్ నిర్వాసితుల సమస్యలు, ఆడపిల్లలకు 5 లక్షల రూపాయలు అందేలా మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్తానని తెలియజేశారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నన్ను నమ్మి ఓట్లు వేసి గెలిపించిన ప్రజలందరికీ శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మాచర్ల శ్రీనివాస్, వార్డు సభ్యులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ శాఖలో కమిషన్ వ్యవస్థ రేషన్ డీలర్ల ఆవేదన



చర్చ:- హుస్నాబాద్:రేషన్ డీలర్ల సమస్యలపై సమగ్ర విచారణ జరపాలి రేషన్ డీలర్ల కష్టాలను పట్టించుకోండి మహాప్రభు డీలర్ల పైన కేసులు పెట్టే ప్రయత్నం ప్రభుత్వం స్పందించి డీలర్లకు న్యాయం చేయాలి ఒక గన్ని సంచిలో 50 కిలోలు వస్తాయి అంటున్న అధికారులు రెవిన్యూ శాఖలో కమిషన్ వ్యవస్థ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌తూకం లోపాలకు డీలర్లు బాధ్యులు కాదంటున్న సంఘాలురేషన్ వ్యవస్థలో పనిచేస్తున్న డీలర్లు ప్రజలకు నిత్యావసరాలను న్యాయంగా అందిస్తున్నప్పటికీ, అధికారుల నిర్లక్ష్యం కారణంగా అనవసరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డీలర్ల సంఘాల ప్రతినిధులు తెలిపారు. గోదాంల నుంచి సరఫరా అయ్యే బియ్యం బస్తాల బరువులో తేడాలు ఉన్న విషయాన్ని ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడం బాధాకరమని అన్నారు.గోదాంలోనే తూకం తనిఖీలు జరపాలి డీలర్ల షాపుల్లో తనిఖీలు చేయడమే కాకుండా గోదాంలోనే తూకం తనిఖీలు నిర్వహించాలని డీలర్లు డిమాండ్ చేశారు. బస్తాలు గోదాంలో తూకం వేసిన తర్వాతే షాపులకు పంపితే, తూకం లోపాల సమస్య పూర్తిగా నివారించవచ్చని వారు సూచించారు. గోదాంలో జరుగుతున్న లోపాలకు డీలర్లను బాధ్యులుగా చేయడం అన్యాయమని స్పష్టం చేశారు.

కమిషన్ బకాయిలతో కుటుంబాలు ఇబ్బందులునెలల తరబడి కమిషన్ బకాయిలు చెల్లించకపోవడంతో డీలర్ల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. అద్దెలు, విద్య ఖర్చులు, బ్యాంకు రుణాలు చెల్లించలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

వేధింపులు ఆపకపోతే ఉద్యమం

సమస్యలను పరిష్కరించకుండా డీలర్లపై కేసుల బెదిరింపులు కొనసాగిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు దిగుతామని డీలర్లు హెచ్చరించారు. అవసరమైతే ధర్నాలు, రోడ్ రోకోలు చేపడతామని తెలిపారు. ప్రభుత్వం, ఉన్నతాధికారులు ఈ విషయంపై తక్షణమే స్పందించాలని కోరారు.

రెవెన్యూ శాఖపై ఫిర్యాదులకు స్పందన లేకపోవడం ఆందోళనకరంప్రజలు ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ రెవెన్యూ శాఖలో అవినీతి వ్యవహారాలపై సరైన చర్యలు తీసుకోవడంలేదని ఆరోపించారు. విజిలెన్స్, ఏసీబీకి ఫిర్యాదులు ఇచ్చినా ఫలితం కనిపించడంలేదని ప్రజలు వాపోతున్నారు. డిజిటలైజేషన్ పేరుతో దోపిడీడిజిటల్ వ్యవస్థలు తీసుకొచ్చినా లంచాలు తగ్గకపోవడం ప్రజలను నిరాశకు గురి చేస్తోందని విమర్శించారు. ఆన్‌లైన్ సేవల పేరుతో మధ్యవర్తులు పెరిగి, అదనపు భారంగా మారుతున్నారని పేర్కొన్నారు.

## రెండు వారాలు శ్రమించి గొంతు కోసుకున్న వ్యక్తికి పునర్జన్మ ఇచ్చిన భద్రాద్రి టీవీవీపీ వైద్యులు

- వైద్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించిన జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ,ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు.
- ఇటువంటి ఆపరేషన్ చేయాలంటే గట్స్ ఉండాలన్న ఎంఎల్ ఏ తెల్లం వెంకటరావు
- చెమర్చిన కళ్ళతో డా రవి బాబు, ఇతర వైద్యులకు కృతజ్ఞతలు తెలిపిన రోగి, రోగి భార్య







చర్చ భద్రాద్రి కొత్తగూడెం :రెండు వారాల క్రితం కొత్తగూడెం లో బస్టాండ్ దగ్గర నూడిల్స్ బండి నడిపే పశ్చిమ బెంగాల్ వ్యక్తి బిశాల్ తమంగ్ వ్యక్తిగత కారణాల దృష్ట్యా గొంతుకోసుకోని ఆత్మహత్య యత్నం చేయగా , లోతుగా గొంతు తెగడం తో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు .మార్గమధ్యలో కుటుంబ సభ్యుల ద్వారా సమాచారం అందుకున్న డాక్టర్ రవి బాబు పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేశారు.ఆశలు వదులుకున్న తరుణం లో స్వతహాగా గొంతు స్పెషలిస్ట్ అయిన డా రవి బాబు , పాల్వంచ ఆసుపత్రి సిబ్బంది తో కలిసి రెండు గంటలు శ్రమించి పాల్వంచ ఆసుపత్రి లో ఆపరేషన్ చేసి అబ్జర్వేషన్ కోసం భద్రాచలం ఐసీయూ కి తరలించారు. రెండు వారాలు పాటు కంటికి రెప్పలా కాపాడుకుంటూ చికిత్స అందించినా భద్రాచలం ఐసీయూ సిబ్బంది నేడు డిశ్చార్జ్ చేశారు. ఈ సందర్భంగా భద్రాచలం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేశ్ పాటిల్ , భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొని రోగి పరిస్థితి పై మాట్లాడారు. ముందుగా కలెక్టర్ మాట్లాడుతూ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో జరగ వలసిన ఆపరేషన్ ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో సాహసోపేతంగా గోల్డెన్ హౌర్ లో ఆపరేషన్ చేసి ప్రాణాలు నిలిపిన డాక్టర్ రవి బాబు, పాల్వంచ ఆసుపత్రి బృందాన్ని అభినందించారు. అలాగే ఎంతో ఓపికతో ఇరవై నాలుగు గంటలు రోగికి చికిత్స చేస్తూ కోలుకోవడం లో విశేష కృషి చేసిన భద్రాచలం ఐసీయూ సేవల్ని ఆయన ప్రశంసించారు.ఈ సంఘటన జిల్లాలో బలోపేతమైన ప్రభుత్వ ఆసుపత్రి సేవలకు నిదర్శనంగా నిలుస్తుందని తెలిపారు.రోగికి పునర్జన్మ ఇచ్చిన వైద్యులు దేవుళ్లతో సమానమని, రోగికి పుష్పగుచ్ఛం ఇచ్చి రాముడి ఆశీస్సులతో నిండు నూరేళ్లు జీవించాలని ఆయన ఆకాంక్షించారు.భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట రావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ప్రోత్సాహం తో ప్రభుత్వ వైద్యులు అద్భుతాలు సృష్టిస్తున్నారని, అందుకు నిదర్శనమే రోగి బిషాల్ తమంగ్ కి జరిగిన ఆపరేషన్ అని తెలిపారు. వైద్యులకు మనోధైర్యం ఇస్తే ఏజెన్సీ లో అయినా గొప్ప గొప్ప ఆవిష్కరణ జరుగుతాయని తెలిపారు. ధైర్యం చేసి సాహసోపేతమైన ఆపరేషన్ చేసిన డాక్టర్ రవి బాబు మరియు ఇతర వైద్యులకు వైద్య సిబ్బందిని అభినందించారు. ఆసుపత్రి సిబ్బంది విశేషంగా కృషి చేసి కొన ఊపిరితో ఉన్న వ్యక్తికి ప్రాణం పోయడం పట్ల జిల్లాలో హర్షాతిరేకాలు వ్యక్తమౌతున్నాయి . ఏజెన్సీ జిల్లాలో సూపర్ స్పెషాలిటీ సేవలు అందించిన డాక్టర్ రవి బాబు, డా రామ్ ప్రసాద్, డా సోమరాజు దొర,డా ప్రసాద్, డా రామ కృష్ణ , డా మల్లేష్ , డా నిఖిత , డా కౌండిన్య, డా తేజస్వి ఇతర వైద్య సిబ్బంది ని జిల్లా కలెక్టర్ జితేశ్ పాటిల్, ,భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్ రావు,పలువురు జిల్లా ప్రముఖులు, ప్రజలు అభినందనలు తెలిపారు.

క్లిష్ట సమయం లో ముందుకొచ్చి ఆపరేషన్ చేసి తన ప్రాణాలు కాపాడి తనకి పునర్జన్మ ఇచ్చిన డాక్టర్ రవి బాబు, ఇతర ప్రభుత్వ వైద్యులు,వైద్య సిబ్బంది కి రోగి తమంగ్ శాలువా కప్పి సత్కరించారు. తమంగ్ భార్య చెమర్చిన కళ్ళతో వైద్యులకి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రకృతి పరిరక్షణపై అవగాహనతో పాటు జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధే ప్రధాన లక్ష్యం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

- ఏరు ఉత్సవాలలో భాగంగా విజయవంతంగా ఫారెస్ట్ వాక్ కార్యక్రమం



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :ఏరు రివర్ ఫెస్టివల్ ఉత్సవాలలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రకృతి పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, జిల్లాలోని సహజ వనరులు, అటవీ సంపద ఆధారంగా పర్యాటక రంగాన్ని మరింతగా అభివృద్ధి పరచడమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఫారెస్ట్ వాక్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొని ఫారెస్ట్ వాక్‌ను ప్రారంభించారు. అటవీ ప్రాంతాల గుండా సాగిన ఈ వాక్ యువతకు ప్రకృతితో నేరుగా మమేకమయ్యే అవకాశం కల్పించిందని కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా కేంద్రానికి 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ప్రాంతం కుటుంబ సభ్యులతో, స్నేహితులతో కలిసి ప్రశాంతంగా సమయం గడపడానికి అనువైన మంచి పిక్నిక్ స్పాట్‌గా, అలాగే పర్యటించడానికి అద్భుతమైన సహజ ప్రదేశమని తెలిపారు. అడవులు, కొండలు, సెలయేర్లు, సహజ వృక్ష సంపద కలగలిసి ఉన్న ఈ ప్రాంతం భవిష్యత్తులో జిల్లాకు ప్రధాన పర్యాటక కేంద్రంగా ఎదిగే అన్ని అవకాశాలు ఉన్నాయని తెలిపారు.ఇలాంటి సహజ సుందర ప్రాంతాలను యువత పెద్ద సంఖ్యలో సందర్శించి, వాటి విశిష్టతను సమాజంలోని ఇతరులకు తెలియజేస్తూ పర్యాటకంగా అభివృద్ధి చెందే విధంగా సహకరించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని తెలిపారు.

ఫారెస్ట్ వాక్ సందర్భంగా పాల్గొన్న యువత అడవిలోని సహజ అందాలు, సెలయేర్లు, వెదురు గుంపులు, వివిధ రకాల పండ్లు, ఔషధ మొక్కలు, వృక్షజాలం, జీవ వైవిధ్యానికి సంబంధించిన అంశాలను అధికారుల ద్వారా తెలుసుకున్నారు. ప్రకృతి సమతుల్యతను కాపాడడంలో అడవుల పాత్ర ఎంత కీలకమో ఈ వాక్ ద్వారా అవగాహన కలిగిందని కలెక్టర్ తెలిపారు.

అనంతరం పాల్గొన్న యువత హస్తల వీరన్న స్వామి దర్శనం చేసుకొని భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని ముగించారు.

ప్రకృతి, ఆధ్యాత్మికత రెండూ కలిసిన ఈ కార్యక్రమం యువతకు ప్రత్యేక అనుభూతిని కలిగించిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.అడవుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రకృతిని కాపాడుకుంటూ అభివృద్ధి సాధించడమే లక్ష్యమని, ఇందుకు యువత భాగస్వాములు కావాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా శాఖ అధికారి పరంధామ రెడ్డి, అటవీ శాఖ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఎన్ సీసీ ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, వివిధ కళాశాలల విద్యార్థులు, యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మీ డబ్బు మీ హక్కు ప్రత్యేక శిబిరం



చర్చ భద్రాద్రి కొత్తగూడెం :కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం ఆదేశాలకు అనుగుణంగా “మీ డబ్బు - మీ హక్కు “ అనే కార్యక్రమం ఈ నెల 24 వ తేదీన ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయ మీటింగ్ హాల్ నందు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి పాటిల్ తెలిపారు. పది సంవత్సరాల పైబడి లావాదేవీలు జరపకుండా ఉన్న ఖాతాలలో ఉన్న సొమ్మును హక్కుదారులకు చేరేలా అవగాహన కల్పించడం, క్లెయిమ్ దరఖాస్తులు స్వీకరించడం ఈ శిబిరం ముఖ్య ఉద్దేశ్యమని ఆయన తెలిపారు.

క్లెయిమ్ చేసుకోని బ్యాంక్ పొదుపు, షేర్ లు డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్లు, భీమా తదితరాలను క్లెయిమ్ చేసుకునేందుకు అవకాశం కల్పించాలన్న లక్ష్యంతో ఎం సి ఏ, ఆర్ బి ఐ , సెబీ, ఐ ఆర్ డి ఏ ఐ, పి ఎఫ్ ఆర్ డి ఏ, బ్యాంకులు ఉమ్మడిగా ఈ శిబిరాలను దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్నాయని ఆయన తెలిపారు.

మన జిల్లాలో 1,98,516 బ్యాంక్ ఖాతాలలో 46.43 కోట్ల రూపాయిలు, భారతీయ జీవిత భీమా సంస్థ లో 3869 పాలసీలకు సంబంధించి 2.93 కోట్ల రూపాయిలు క్లెయిమ్ చేయని ఆస్తులు ఉన్నట్లు ఆయన వెల్లడించారు.

బ్యాంక్ లలో 10 సంవత్సరాల పైబడి క్లెయిమ్ చేసుకోని వివరాలను భారతీయ రిజర్వ్ బ్యాంక్ »»%https:// udgam.rbi .org.in%µµ వెబ్ సైట్ ద్వారా పొందవచ్చని ఆయన తెలిపారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# రాజకీయాలకతీతంగా గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

- రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల







చర్చ, పాల్వంచ :పంచాయతీలకు నూతనంగా ఎన్నికైన పాలకవర్గాలు రాజకీయాలకతీతంగా గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలనీ రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన 17 మంది సర్పంచ్ ల పంచాయతీలు చంద్రాలగూడెం, రేగుల గూడెం, బంజారా, మల్లారం, లక్ష్మీదేవిపల్లి, ఉల్వనూరు, కిన్నెరసాని, పాత సూరారం, కొత్త సూరారం, పాండురంగాపురం తండా, తవిశలగూడెం లలో కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు పర్యటించి, ప్రాణాస్వీకారోత్సవాలలో పాల్గొన్నారు. సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను బొకే, శాలువాలతో సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ నూతన పాలకవర్గాలు ఎలాంటి అవినీతికి పాల్పడకుండా, పంచాయతీని అభివృద్ధి పరచాలన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. పంచాయతీలకు మౌలిక సదుపాయాలు కల్పించడం కాంగ్రెస్ కే సాధ్యం అన్నారు. నూతన పాలకవర్గాలు నిత్యం ప్రజలకు అందుబాటులో వుంటూ, వారి కష్టసుఖాల్లో పాలు పంచుకోవాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమాల్లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలే జానకిరెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ బరిపటి వాసుదేవరావు, మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న గౌడ్, కాంగ్రెస్ నాయకులు యర్రంశెట్టి మధుసూదన్ రావు, వుండేటి శాంతివర్ధన్, వై వెంకటేశ్వర్లు (వైవీ), అలెక్స్, బరిపటి ఆనంద్, ముగిస్తే ముసలయ్య, వాసం మంగయ్య, కట్టా సోమయ్య, మాజీ ఎంపీపీ నారాయణ, నరసింహారావు, నీరుడు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

- సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు




చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :సోమవారం హేమచంద్రపురం నందు గల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్లో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ అవినాష్ కుమార్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏఆర్ అధికారులు మరియు సిబ్బంది సమక్షంలో ప్రార్థనలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముందుగా క్రైస్తవ సోదరులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ ఏసుక్రీస్తు జననానికి గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా వందల కోట్ల మంది ప్రజలు జరుపుకునే మతపరమైన, సాంస్కృతిక పండుగ అని అన్నారు. ప్రతి ఏటా క్రిస్మస్ పండుగను క్రైస్తవులంతా అంగరంగ వైభవంగా జరుపుకుంటారని తెలిపారు. ఈ సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. అన్ని మతాల ప్రజలు మతసామరస్యాన్ని పాటిస్తూ పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. అనంతరం సెమీ క్రిస్మస్ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు.
ఈ వేడుకలలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్ఐలు సుధాకర్, నరసింహారావు, కృష్ణారావు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అధికార పార్టీ నాయకుల పై బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఘాటైన విమర్శలు



చర్చ, సత్తుపల్లి:సత్తుపల్లినియోజకవర్గంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలపై బీఆర్ఎస్ నేతలు అధికార పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల సమయంలో అధికార పార్టీ నాయకులు పోలీసు శాఖను ఉపయోగించి ఇబ్బందులు పెట్టారని, ఎమ్మెల్యే ఎవరో కూడా తెలియని పరిస్థితి ప్రజల్లో ఉందని ఆరోపించారు. ఎమ్మెల్యే కాని వ్యక్తులు ప్రచార రథాలు ఎక్కి అసెంబ్లీ ఎన్నికలను తలపించేలా ప్రచారం చేశారని పేర్కొన్నారు. 85గ్రామపంచాయతీల్లో బీఆర్ఎస్ పోటీ చేసి 40కి పైగా స్థానాలు గెలుచుకుని మేజర్ పంచాయతీలను కైవసంచేసుకున్నామని తెలిపారు. బీఆర్ఎస్ విజయం తట్టుకోలేక ప్రజలను అవమానిస్తూ అనైతిక డబ్బులతో గెలిచినట్లు మాట్లాడటం సరికాదని అన్నారు. ఈ ఎన్నికల్లో నిజాయితీగా గెలిచారా అని గుండెపై చేయి వేసుకుని చెప్పాలని సవాల్ విసిరారు. ఇసుక, మట్టి మాఫియా, గంజాయి కేసులు, గ్రీన్ ఫీల్డ్ కాంట్రాక్టర్లపై బెదిరింపులు, భవనాల నిర్మాణాల వద్ద అక్రమ వసూళ్లపై ఆరోపణలు చేశారు. తుఫాన్ బాధితుల సహాయానికి వచ్చిన బియ్యం, కందిపప్పు దుర్వినియోగం జరిగిందని విమర్శించారు. తమపై చేసిన ఆరోపణలను పూర్తిగా ఖండిస్తూ అభివృద్ధిలో పోటీ పడాలని, ప్రజా తీర్పును గౌరవించాలని డిమాండ్ చేశారు. పోలీసులు గత రెండేళ్లుగా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, ఇకనైనా పద్ధతి మార్చుకోవాలని సూచించారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో తమ శక్తిని నిరూపించుకుంటామని బీఆర్ఎస్ నేతలు స్పష్టం చేశారు.

# అత్యవసర సమయాల్లో అప్రమత్తత ద్వారా నష్టాలను నివారించవచ్చు : జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.

- బూర్గంపాడు లో భారీ మాక్ డ్రిల్ నిర్వహణ










చర్చ, భద్రాద్రి కొత్తగూడెం : విపత్తుల సమయంలో సమర్థవంతమైన స్పందనకు మాక్ డ్రిల్ విజయవంతం
బూర్గంపాడు మండల కేంద్రంలో సోమవారం విపత్తుల సమయంలో సమర్థవంతమైన స్పందన కోసం విస్తృత స్థాయి మాక్ డ్రిల్ విజయవంతంగా నిర్వహించబడింది. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రత్యక్షంగా పాల్గొని, ఐడీఓసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ (%జుూాజ%) ద్వారా అన్ని శాఖల చర్యలను పర్యవేక్షించారు.
మాక్ డ్రిల్ను ఫైర్ శాఖ అధికారి క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో, అబ్జర్వర్గా ఎన్డీఆర్ఎఫ్ కమాండర్ సుఖేందర్ దత్ పర్యవేక్షణలో నిర్వహించబడింది. క్షేత్ర స్థాయిలో ఈ మాక్ డ్రిల్ బూర్గంపాడు మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీలోని వరద ప్రభావిత ప్రాంతంలో జరిగింది. ఇందులో ప్రజలను సురక్షితంగా రక్షించడం, లైఫ్ జాకెట్లు, బోట్లు ఉపయోగించి వారిని పునరావాస కేంద్రాలకు తరలించడం, అవసరమైన వైద్య సేవలు, త్రాగునీరు, భోజనం, తాత్కాలిక నివాసం వంటి సేవలను డెమో రూపంలో ప్రదర్శించడం జరిగింది. వివిధ శాఖల అధికారులు సిబ్బందితో కలిసి ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేసి, క్షేత్రస్థాయిలో సేవలను బాధితులకు అందించడం, ఫైర్, ఇరిగేషన్, గజ యితగాళ్ల పాత్రను, వారు చేపట్టే అత్యవసర చర్యలను ప్రాక్టికల్గా ప్రదర్శించడం జరిగింది. పునరావాస కేంద్రాల్లో బాధితులకు త్రాగునీరు, భోజనం, అత్యవసర వైద్య సేవలు, మందుల పంపిణీ వంటి కార్యక్రమాలను డెమో రూపంలో చూపించారు. అలాగే, బూర్గంపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాల ద్వారా బాధితులకు తక్షణ వైద్య సేవలు అందించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ఎమర్జెన్సీ మేనేజ్మెంట్ సిబ్బంది (%జువీజ%) మరియు రెవెన్యూ సిబ్బంది కూడా పాల్గొని, బాధితులకు అవసరమైన ఏర్పాట్లు మరియు సహాయ సేవలను సమన్వయంతో అందించారు. బూర్గంపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,
అత్యవసర సమయంలో అప్రమత్తత ద్వారా నష్టాలను నివారించవచ్చని, యువత, విద్యార్థులు, శాఖల అధికారులు సమన్వయంతో చురుగ్గా పాల్గొనాలి అని చెప్పారు. ఎన్సిసి విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్, అత్యవసర పరిస్థితుల్లో వారు ఏ విధంగా స్పందించాలో, ఎలాంటి చర్యలు చేపడతారో తెలుసుకున్నారు. మాక్ డ్రిల్ ద్వారా జిల్లా యంత్రాంగం అత్యవసర పరిస్థితులలో సమన్వయంతో, క్రమశిక్షణతో పనిచేయగల సామర్థ్యాన్ని ప్రదర్శించిందని, భవిష్యత్తులో సంభవించే ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కోవడానికి ఇలాంటి మాక్ డ్రిల్లు కీలకమని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.
జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, విపత్తుల సమయంలో అన్ని బృందాలు సమన్వయంతో పనిచేయాలి, ఆధ్యాత్మిక, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉపయోగించాలి అని తెలిపారు. ప్రతి సంవత్సరం వరదలు సంభవించే బూర్గంపాడు లాంటి ప్రాంతాల్లో ఇటువంటి మాక్ డ్రిల్ నిర్వహించడం ద్వారా ప్రజల్లో, అధికారుల్లో విశ్వాసం పెరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ సింగ్, పోలీస్ శాఖ సిబ్బంది, ఎన్ డి ఆర్ ఎఫ్ అధికారి, సీనయ్య, డిడిఆర్ఎఫ్ సిబ్బంది, ఎన్సిసి,
ఫైర్, రెవెన్యూ, వైద్యశాఖ, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైరా మండలంలో బాధ్యతలు చేపట్టిన సర్పంచులు






చర్చ : వైరా :వైరా మండలంలో సోమవారం నూతన సర్పంచుల ప్రమాణ స్వీకారం జరిగింది ఈ ప్రమాణస్వీకారంలో ఆయా గ్రామ పంచాయతీల సర్పంచుల బంధువులు మరియు పలు రాజకీయ పార్టీల నాయకులు అధికారులు పాల్గొన్నారు సర్పంచుల ప్రమాణ స్వీకార అనంతరం వారికి శుభాకాంక్షలు తెలిపారు. స్టేజి పినమాక సర్పంచ్ తుమ్మలపల్లి కృష్ణారావు, సిరిపురం సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు, నారపునేనిపల్లి సర్పంచ్ శీలం చంద్రశేఖర్ రెడ్డి, విప్పాలమడక సర్పంచ్ మేడ హేమ చక్రపాణి ,లింగన్నపాలెం సర్పంచ్ చెంగల పరుశురాం, గరికపాడు సర్పంచ్ లక్కిరెడ్డి నాగలక్ష్మి, దాసాపురం సర్పంచ్ గుడురి వెంకట్రావమ్మ , గన్నవరం సర్పంచ్ గోవిందపురం సర్పంచ్ రంగశెట్టి కళావతి ,తాటిపూడి సర్పంచ్ జవ్వాజి అశ్విని ,కొండకుడెం సర్పంచ్ జేరిపోతుల వినోద్, ఖానాపురం సర్పంచ్ ,రెబ్బవరం సర్పంచ్ వేల్పుల జ్యోతి, వల్లాపురం సర్పంచ్ మన్నెం హనుమంతరావు,కొస్తాల సర్పంచ్ మంచల విజయ లక్ష్మి ,పాలడుగు సర్పంచ్ గద్దల నరసింహారావు, గొల్లపూడి సర్పంచ్ మేదూరి రామారావు, గొల్లెనపాడు సర్పంచ్ ఆళ్ల వెంకట్రావు, అష్ణాగుర్తి సర్పంచ్ కంచర్ల అనిత , లక్ష్మి పురం సర్పంచ్ నుతి వెంకటేశ్వర్లు , ముసలిమడుగు సర్పంచ్ గా తడికమల్ల నాగార్జున,ప్రమాణ స్వీకారం అనంతరం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు నూతన పాలక మండల కి శుభాకాంక్షలు తెలిపారు

## కాకా వెంకటస్వామి సేవలు చిరస్మరణీయం
## 15వ బెటాలియన్ కమాండెంట్ ఎన్.పెదబాబు





చర్చ, సత్తుపల్లి: మాజీ కేంద్ర మంత్రి, తెలంగాణ ముద్దుబిడ్డ,దివంగత నాయకులు గడ్డం వెంకటస్వామి (కాకా) వర్ధంతి సందర్భంగా 15 వ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ ఎన్. పెదబాబు కాకా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళుల ర్పించారు. అనంతరం కమాండెంట్ ఎన్.పెదబాబు మాట్లాడుతూ కాకా వెంకటస్వామి కేవలం ఒక నాయకుడే కాదని, లక్షలాది మంది కార్మికుల, నిరుపేదల గొంతుకగా నిలిచిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఒక సాధారణ కార్మికుడి స్థాయి నుండి కేంద్ర మంత్రి స్థాయి వరకు ఎదిగిన ఆయన జీవితం నేటి తరం నాయకులకు, యువతకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.ముఖ్యంగా పేదలకు గూడు కల్పించడం కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని, వేలాది మందికి విద్యను అందించడం ద్వారా సమాజంలో వెలుగులు నింపారని వివరించారు. కార్మికుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాలు చరిత్రలో నిలిచిపోతాయని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజ సేవలో ఆయన చూపిన చొరవను స్ఫూర్తిగా తీసుకుని బాధ్యతాయుతంగా మెలగడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని ఈ సందర్భంగా కమాండెంట్ పెదబాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ ఏ. అంజయ్య . అసిస్టెంట్ కమాండెంట్ యస్.శ్రీధర్ రాజా మరియు ఆర్ ఐ లు, ఆర్ ఎస్ ఐ లు, ఎ ఆర్ ఎస్ ఐలు, సిబ్బంది పాల్గొని కాకా కి నివాళులు అర్పించారు.

## ఇళ్లు పీకి వేయకపోతే కూల్చేస్తా

( గిరిజన యానాదులను బెదిరించిన తెనాలి తహశీల్దార్ కె.వి.గోపాల కృష్ణ )



చర్చ :- కరీంనగర్ :తెనాలి డిసెంబరు 22:స్థానిక మల్లెపాడు శివారు, పరిమి డొంక వెంట గత 30 ఏళ్లుగా కూలీనాలీ చేసుకుని జీవిస్తున్న తమ ఇళ్లను పొక్లెయినర్లతో కూల్చి వేస్తానని,తెనాలి తహసీల్దార్ కె. వి. గోపాలకృష్ణ తమను బెదిరించారని, గిరిజన యానాది మహిళలు వెంకటేశ్వరమ్మ, పొట్లూరి రమణ సోమవారం విలేకరుల ఎదుట కన్నీటి పర్యంతంగా వాపోయారు. పెదరావూరు జగనన్న 2 కాలనీలో తమకు సెంటు స్థలం ఇచ్చారని, అందిన కాడికి అప్పులు చేసి, ఇంటి నిర్మాణం చేసుకుంటున్నామని, ఇళ్లు ఇంకా పూర్తి కాలేదని, అవి పూర్తయ్యాక వెళతామని, ప్రాధేయపడి అడుగుతున్నా, తమ గోడు వినకుండా, ఖాళీ చేయకపోతే తాము కట్టుకుంటున్న ఇళ్లను వేరే వాళ్లకు కేటాయిస్తామని, తమను హీనా తిహీనంగా మాట్లాడారని, వారు కంటనీరు పెట్టుకున్నారు. తమకు ఇచ్చిన స్థలాల వద్ద రోడ్ల, డ్రైనేజీ సౌకర్యాలు లేవన్నారు. రోడ్ల వెంట ఉన్న తమ ఇళ్లకు సమీపంలోని పొలాల రైతులతో ఏం మాట్లాడుకున్నారో ఏమో తెలియదని,వారితో లాలూచీపడి, వారు చెప్పినట్టుగా తమపై దౌర్జన్యం ప్రదర్శిస్తున్నారని, ఇదెక్కడి న్యాయమని,
వారు ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తికాని తమ ఇళ్ళను, కార్యాలయ సిబ్బందితో ఫోటోలు తీయించి, తమపై దౌర్జన్యపూరితంగా వ్యవహరిస్తున్నారని, తక్కువ కులం వారిమి అని, అలుసుగా తీసుకున్న తాసిల్దార్ వైఖరి పై ఉన్నతాధికారులు విచారణ జరిపి, తగు చర్యల ద్వారా తమకు న్యాయం చేయాలని, వారు కోరుతున్నారు.

## బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో సర్పంచులకు సన్మానం




చర్చ: కమాన్ పూర్ : కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి, పెంచికల్ పేట్ గ్రామాల నూతన సర్పంచులుగా ప్రమాణస్వీకారం చేసిన పొలుదాసరి వనిత-సాయికుమార్ ను, పల్లె మాధవి-నారాయణను పుష్పగుచ్చం లను అందించి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించిన కమాన్ పూర్ మండల బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు..

## పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం...





**చర్చ, సత్తుపల్లి:** పులివెందుల ఎమ్మెల్యే వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు సత్తుపల్లిలో వారి అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. తదుపరి బైక్ ర్యాలీ చేస్తూ జనసేన అధినేత ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం , మంత్రి పవన్ కళ్యాణ్ ఫోటో ఉన్న ఫ్లెక్సీలు కాళ్లతో తొక్కుతూ ఈడ్చుకుంటూ వెళ్తూ అనుచితంగా ప్రవర్తించారు. ఇట్టి విషయామై అడిషనల్ ఎస్ పి కి వ్రాత పూర్వక పిర్యాదు ఇవ్వడం జరిగింది అనంతరం పవన్ కల్యాణ్ ఫోటో కి పాలాభిషేకం చేసి పెద్ద ఎత్తున నినాదాలు చెయ్యటం జరిగింది త్వరలోనే దోషులను పట్టుకొని తగు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆళ్ళ నరేష్, శెట్టి సాయి కుమార్, కొమ్మగిరి శరత్, గుప్తా,దిలీప్, నాగబాబు, సైఫ్, దినేష్, రవి వర్మ, తదితరులు పాల్గొన్నారు. ప్రశాంతం గా ఉన్న సత్తుపల్లి లో గొడవలు సృష్టించాలనీ చూస్తే చూస్తూ ఊరుకోం ఖబడ్దార్ అని హెచ్చరించారు.

## కళాకారుడికి పట్టాబిషేకం పాటగాడిగా వచ్చా ..

- మీ సేవకుడిగా మారా...
- తన పాటతో ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన
- నూతన సర్పంచ్..



**చర్చ,తుంగతుర్తి:** సూర్యాపేట జిల్లా, తుంగతుర్తి నియోజకవర్గం వెంపటి గ్రామానికి చెందిన తప్పట్ల ఎల్లయ్య వృత్తిరిత్యా కళాకారుడు, తాపి మేస్త్రిగా జీవనం కొనసాగిస్తూ ఉండేవాడు.

వీరి గ్రామం సర్పంచు ఎన్నికలలో ఎస్సి జనరల్ స్థానం కేటాయించగా సర్పంచుగా బరిలోకి దిగాడు. తన మాట,పాట,ఆటలతో ప్రజలను దృష్టి ఆకర్షించి విజయం సాదించాడు. నేడు (సోమవారం )సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేశాడు. ఎల్లయ్య స్వయంగా కళాకారుడు కాగా తను పాటరూపంలో ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ అందరికి ఆకట్టుకున్నాడు. "నేను ఒక కళాకారునిగా మీ ముందుకు వచ్చాను... ఇప్పుడు మీ ఇంటి సేవకుడిగా బాధ్యత తీసుకుంటున్నాను" అంటూ ఆయన పాడిన పాట గ్రామ ప్రజలను ఎంతగానో ఆలోచింపజేసింది. అధికారం కోసం కాకుండా, ఒక కళాకారుడి సున్నితమైన మనసుతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని, ఆఖరి వరకు ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆయన ఉద్వేగంగా ప్రసంగించారు. కళాకారుడి నుండి ప్రజా నాయకుడిగా ఎదిగిన ఎల్లయ్య కు గ్రామ ప్రజలు,అదికారులు శుభాకాంక్షలు తెలిపారు.

## సింగరేణి ఆర్జీ -3, ఏ.పి.ఏ ఏరియాలో ఉత్తమ ఉద్యోగులు ఎంపిక



THE SINGARENI COLLIERIES COMPANY LIMITED
(A Government Company)
RAMAGUNDAM-3 & ADRIYALA PROJECT AREA

Details of Best Employees from RG-3 & APA to be honoured on the eve of Singareni Day Celebrations-2025

| NCWA Employee – RG3 | NCWA Employee – RG3 | Executive Cadre – RG3 | Executive Cadre – RG3 |
| --- | --- | --- | --- |
| Sri Kama Narayana | Sri Polu Shankar | Sri K. Ilaiah | Sri G. Ashok Kumar |
| EC No. 2852194 | EC No.2909234 | EC No.0053304 | EC No.0046218 |
| EP Operator | EP Operator | Dy. Estates Manager | SE (SMMC) |
| OC-1, RG-3 | OC-2, RG-3 | Estates – RG3 | OC-1, RG-3 |
| NCWA Employee – APA | NCWA Employee –APA | Executive Cadre- APA | Executive Cadre- APA |
| Sri Garshakurthy Mahesh | Sri Arakala Srinivas | Sri Katakam Kamalakar | Sri Vallala Sridhar |
| EC No.0372928 | EC No.1610816 | EC No.0054253 | EC No.1762702 |
| Fitter | General Assistant | Dy. Manager | EE (E&M) |
| ALP, APA | ALP, APA | ALP, APA | ALP, APA |

**చర్చబీ రామగిరి:** సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం–3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేయడం జరిగిందని రామగుండం–3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. రామగుండం–3 ఏరియా నుండి ఓ.సి–1ఇ.పి.ఆపరేటర్ కె.నారాయణ, ఓ.సి–2 ఇ.పి.ఆపరేటర్ పోలు శంకర్, ఎస్టేట్స్ విభాగం డిప్యూటీ ఎస్టేట్స్ మేనేజర్ కె.ఐలయ్య, ఓ.సి–1 సూపరింటెండింగ్ ఇంజనీర్ జి.అశోక్ కుమార్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా నుండి ఫిట్టర్ జి.మహేష్, జనరల్ అసిస్టెంట్ ఎ.శ్రీనివాస్, డిప్యూటి మేనేజర్ కటకం కమలాకర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.శ్రీధర్,లు ఎంపిక కావడం జరిగిందని, వీరిని మంగళవారం జి.యం కార్యాలయ ఆవరణలో నిర్వహించే సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో సన్మానించడం జరుగుతుందని వారు తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి.



**చర్చ ములుగు జిల్లా బ్యూరో డిసెంబర్ 22: ములుగు :** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలి ంచి సంబంధిత అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే



విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణి కార్యక్ర మంలో 35 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 08, గృహ నిర్మాణ శాఖకు 04, పెన్షన్ 06, ఇతర ఇతర శాఖలకు సంబంధించినవి 17 దరఖాస్తులు స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త కాలనీలో రోడ్లు వేశారు డ్రైనేజీలు మరిచారు



**చర్చ:- హుస్నాబాద్: పట్టణంలో :** రోడ్లు వేశారు డ్రైనేజీలు మరిచారుకొత్త కాలనీ నందు ఇలాంటి పరిస్థితిరోడ్డు ప్రక్కనే డ్రైనేజీల మురికి కూపాలు దుర్గంధం దోమలు తయారై ప్రజల ప్రాణాలతో చెలగాటంసిమెంటు రోడ్లు వేసినప్పుడు ఎందుకు డ్రైనేజీ కట్టలేదు మున్సిపల్ ఏఈ సమాధానం చెప్పాలి. కమిషనర్ పట్టించుకో వాలికోట్లాది రూపాయల మున్సిపల్ కు అభివృద్ధి గురించి సాంక్షన్లు కానీ ఎక్కడ చూసినా కూడా అభివృద్ధి కనబడడం లేదు అభివృద్ధి పైసలు ఎక్కడికి పోతున్నాయో తెలియజేయాలివెంటనే కొత్త కాలనీల యందు డ్రైనేజీలు నిర్మించాలి పూర్తి సౌకర్యాలు కల్పించాలికొత్త కాలనీ యందు కూడా 30ఫీట్స్ సెట్ బ్యాక్ లేదు అంటే దానికి కారణం మున్సిపల్ అవినీతి టి పి ఎస్ అంటే టౌన్ ప్లానింగ్ అధికారి దానికి మద్దతుగా కమిషనర్ అని స్పష్టంగా తెలుస్తుందికొత్త కాలనీ యందు మునిసిపల్ నిబంధనలు పాటించే విధంగా ఉంచాలి మరియు పరిమిషన్ ఇచ్చిన తర్వాత కూడా పర్యవేక్షించాలని కోరడం జరుగుతుంది

## ప్రజలకు అందించిన సేవలే శాశ్వతం

- పారదర్శకమైన పాలన అందించి ప్రజలమెప్పు పొందండి
- బాధ్యతాయుతమైన పాలన అందిస్తేనే గుర్తింపు
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- పంచాయతీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ సభలో ఎమ్మెల్యే



**చర్చ,కొత్తగూడెం/చుంచుపల్లి :** ప్రజా ప్రతినిధులుగా ప్రజలకు అందించిన సేవలు, చేసిన అభివృద్ధి శాశ్వతంగా నిలిచివుంటాయన కొత్తగూ డెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశి వరావు అన్నారు. మండలంలో విద్యాన గర్ గ్రామపంచాయతీ నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి అయన ముఖ్య అతిధిగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ ప్రజలు ఎంతో నమ్మకంతో గెలిపించిన నూతన పాలకవర్గం, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేయాలన్నారు. పేదలు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు. మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కృషి చేయాలని కోరారు. గ్రామంలో సామాజిక సమతుల్యత, ఐక్యతను కాపాడుకోవడం పాలకవర్గ బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, పారిశుధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ప్రజలకు సేవ చేయాలనే తపనతో పని చేస్తేనే ప్రజాప్రతినిధులకు శాశ్వత గుర్తింపు ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడటంలో పాలకవర్గం క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. గ్రామాభివృద్ధిలో రాజకీయాలకు తావు లేకుండా అందరినీ కలుపుకొని ముందుకు సాగాలని కోరారు.

కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సర్పంచి భూక్య శాంతి శ్రీ, ఉప సర్పచి వాసిరెడ్డి మురళి, నూతన వార్డు సభ్యులు, స్థానికులు, అధికారులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్దే ధ్యేయంగా పని చేయాలి

- నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు

టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు



**చర్చ, చుంచుపల్లి కొత్తగూడెం :** నియోజకవర్గం, చుంచుపల్లి మండలంలోని: చుంచుపల్లి తండా గ్రామపంచాయతీలో నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతూ సర్పంచ్ పదవి గ్రామ అభివృద్ధిలో కీలకమైందని, పార్టీలకతీతంగా పనిచేసి గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఆయన కోరుతూ , కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కి కట్టుబడి ఉందని ఆయన అంటూ , గ్రామాలలో సమస్యలు పరిష్కరించి మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన ఆకాంక్షిస్తూ వారికి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాలు కప్పుతూ సన్మానించారు .ఈ కార్యక్రమంలో , కొత్తగూడెం సొసైటీ మాజీ అధ్యక్షులు మండే వీర హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిషన్ ,కొత్తగూడెం ఓబీసీ పట్టణ అధ్యక్షులు జయప్రకాష్,జిల్లా సెక్రటరీ బొబ్బాల వెంకట్ యాదవ్,యువజన కాంగ్రెస్ నాయకులు శివ,మురళి,కోటేష్, వివిధ గ్రామ సర్పంచ్,ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్స్ గ్రామస్తులు పాల్గొన్నారు .

## నూతన పాలకవర్గాల ప్రమాణ స్వీకారాలు





**చర్చ:- అశ్వారావుపేట :** ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన పాలకవర్గాలు అధికారికంగా బాధ్యతలు స్వీకరించాయి. సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులతో పంచాయతీ కార్యదర్శులు ప్రమాణ స్వీకారం చేయించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా ప్రమాణ స్వీకార కార్యక్రమాలు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించగా, నూతనంగా ఎన్నికైన పాలకవర్గాలు ప్రజలకు సేవలందించేందుకు కట్టుబడి ఉన్నట్లు వెల్లడించారు. సర్పంచిగా విజయం సాధించిన పంచాయతీలకు సంబంధించి ఆయా రాజకీయ పార్టీల మండల స్థాయి నాయకులు, నియోజకవర్గ స్థాయి నాయకులు హాజరై నూతన సర్పంచ్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

## అను నేను సర్పంచిగా కొలువు దీరిన కొత్త సర్పంచులు

- ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న

రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్





**చర్చ,అంతర్గాం:** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలో పలు గ్రామాలలో నూతన సర్పంచులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ హాజరై నూతన సర్పంచులు ,పాలక వర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచులు వారి గ్రామాలలో అభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంతర్గాం తహసిల్దార్ తూము రవీందర్ పటేల్, డిప్యూటీ తాసిల్దార్ మల్యాల తిరుపతి, అగ్రికల్చర్ ఏఓ కల్వల సతీష్ కుమార్, నూతన సర్పంచులు ఆంగోత్ రవి నాయక్, మగ్గిడి స్వరూప శ్రీనివాస్, గాదే స్రవంతి- సుధాకర్, గుంట బాపు, దార వేణి సాయికుమార్, దార వేణి జ్యోతి దార వేణి జ్యోతి- పరమేష్, వివిధ గ్రామాల సర్పంచులు,ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్దే ధ్యేయంగా పని చేయాలి

- ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ

జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు



**చర్చ: వైరా :** భద్రాద్రి జిల్లా, సుజాతనగర్ మండలం గరీబ్ పేట, రాఘవాపురం, సింగభూపాలెం, సర్వారం గ్రామ పంచాయతీ సర్పంచ్ లుగా విజయం సాధించి ప్రమాణ స్వీకారం చేస్తున్న కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సర్పంచ్ పదవి బాధ్యతాయుతమైందని, గెలిచిన సర్పంచ్ ప్రజలందరిని కలుపుకుపోతూ ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దాలని తెలిపారు. గ్రామాల అభివృద్ధి కి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, మండలంలో నూతనంగా గెలిచిన సర్పంచ్ లకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుజాతనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతలపూడి రాజశేఖర్, కొత్తగూడెం సొసైటీ మాజీ అధ్యక్షులు మండే వీర హనుమంతరావు, మాజీ ఏఎంసి చైర్మన్ రాంబాబు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ లింగం పిచ్చిరెడ్డి,కిసాన్ కాంగ్రెస్ నాయకులు పైడా. రాజేంద్రప్రసాద్,మడిపల్లి.శ్రీనివాసరావు, యువజన కాంగ్రెస్ నాయకులు అబీద్, కోటేష్,గ్రామ సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డ్ మెంబర్స్ మరియు కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన గ్రామ పంచాయతీ సర్పంచ్ ను సన్మానించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు యల్లంకి సత్యనారాయణ, లకావత్ గిరిబాబు



**చర్చ: వైరా :** జూలూరుపాడు మండలం నూతన సర్పంచుల ప్రమాణ స్వీకారం చేసిన మాచినేనిపేటతండా సర్పంచ్ లకావత్ రెడ్డి, కొమ్ముగూడెం సర్పంచ్ భూక్యా జ్యోతి, బేతాళపత్ సర్పంచ్ గూగులోత్ సునీత, వెంగన్నపాలెం స్వతంత్ర సర్పంచ్ అంగోత్ రామారావు గార్లను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు యల్లంకి సత్యనారాయణ వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు విరితో పాటు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చాపలమడుగు రామ్మూర్తి, మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు దుద్దుకూరి నాగేశ్వరరావు, మూడు చిట్టిబాబు, దుద్దుకూరి కృష్ణ ప్రసాద్, బానోత్ చిన్న, రెడ్డిబోయిన రాము, భూక్యా జోహార్ లాల్, మార్కపురి నరసింహారావు మరియు తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు సమాన వేతనాలు చెల్లించాలి

## ఐఎఫ్టియూ నేత టి శ్రీనివాస్ డిమాండ్



**చర్చ : రామగిరి:** దేశవ్యాప్తంగా బొగ్గు గనులలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు చట్టబద్ధ హక్కులు, సౌకర్యాల విషయంలో జార?ండ్ రాష్ట్రంలోని రాజ్ మహల్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టును సింగరేణి కాలరీస్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకత్వం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా టి.శ్రీనివాస్( గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ, ఈరోజు కోల్ ఇండియాలోని జార?ండ్, రాష్ట్రంలోని ఉన్న ఓపెన్ కాస్ట్ లను, బొగ్గు పరిశ్రమలను సందర్శించి అందులో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను కలిసి వారి యొక్క వేతనాలు, ఇతర చట్టబద్ధహక్కుల ను అడిగి తెలుసుకోవడం జరిగింది. అలాగే దేశవ్యాప్తంగా రెండు లక్షల పదివేల మంది కాంట్రాక్ట్ కార్మికులు వివిధ రంగాలలో నిర్వహిస్తున్నారు. పర్మినెంట్ కార్మికులతో సమానంగా కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నప్పటికీ రావాల్సినటువంటి హై పవర్ కమిటీ వేతనాలను యాజమాన్యాలు దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గు పరిశ్రమ లో అమలు చేయడం లేదని వారన్నారు. ఇప్పటికైనా దేశవ్యాప్తంగా పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరికీ బొగ్గు రంగంలో ఉన్న కాంట్రాక్టు కార్మికులందరికీ వేతనాలు, కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్, లాభాలలో వాటా,8.33% బోనస్, ఇన్సూరెన్స్, హాస్పటల్, సౌకర్యం తదితర హక్కులు సౌకర్యాలు అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ నరేష్ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘంరాష్ట్ర ఉపాధ్యక్షులు సింగరేణి కాలరీస్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్,, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డి. బ్రహ్మానందం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. వెంకన్న, రాష్ట్ర నాయకులు ఎన్ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# కలప అక్రమ రవాణా చిత్రీకరించిన ఫారెస్ట్ అధికారులు

- అటవీశాఖ అధికారుల అత్యుత్సాహం.
- పుష్ప సినిమా స్టైల్ లో స్మగ్లింగ్ ని సృష్టించే ప్రయత్నం.
- మైనర్ ని హింసించిన ఘటనలోనూ ఆరోపణలు.
- అశ్వారావుపేట మరియు దమ్మపేట రేంజర్ల పై చర్యలకు డిమాండ్.








చర్చ:- అశ్వారావుపేట :ఓ వ్యాన్ లో కలప దుంగలు పెట్టి వాటిపై శనక్కాయల బస్తాలతో వెళుతుండగా పట్టుకున్నట్లు ఓ కల్పిత కథ సృష్టించి జరగని అక్రమ కలప రవాణాలో అమాయకులని ఇరికించడానికి ప్రయత్నించిన ఫారెస్ట్ అధికారులను నడిరోడ్డుపై స్థానికులు పట్టుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలోని అశ్వారావుపేట మరియు దమ్మపేట రేంజ్ ఫారెస్ట్ రేంజర్ ల తీరు వివాదాస్పదంగా మారిన ఘటన పై చర్చ కథనం వివరాల్లోకి వెళితే.దమ్మపేట రేంజ్ లోని అడవిలో కొందరు కలప స్మగ్లర్ లు కొన్ని చెట్లు నరికి రవాణా చేయడానికి ఓ వ్యాన్ ని బాడుగకు మాట్లాడుకున్నారు. ఇంటి సామాన్లు రవాణా చేయాలని వ్యాన్ యజమానికి అబద్ధం చెప్పి చివరి క్షణంలో కలప రవాణా అనేసరికి వ్యాన్ డ్రైవర్ అంగీకరించకుండా వెనక్కి వెళ్లిపోవడంతో కలప రవాణా నిలిచిపోయింది. విశ్వసనీయ సమాచారంతో ఘటనాస్థలికి చేరుకున్న ఫారెస్ట్ అధికారులు ఓ ఇద్దరిని అదుపులోకి తీసుకుని మణి అనే వ్యక్తి ని అదుపులోకి తీసుకునే క్రమంలో సదరు మణి అనే కలప వ్యాపారి ఇంట్లో సోదాలు చేసి ఇంట్లో మణి లేకపోవడంతో ఒంటరిగా ఉన్న మణి కొడుకు సాయి ని నేరస్తుడిలా తీసుకువెళ్లి 12 గంటల పాటు నిర్బంధించి హింసించారు. మైనర్ ని హింసించి వేధించిన ఘటన వార్త బయటకు రావడంతో దాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఫారెస్ట్ అధికారులు మంచి ప్లాన్ వేశారు. కలప రవాణా చేయటానికి స్మగ్లర్లు బాడుగకు మాట్లాడుకున్న వ్యాన్ ని ఇందులో ఇరికించే ప్రయత్నం చేశారు. ఘటన జరిగిన రెండు రోజుల తర్వాత శన క్కాయల లోడ్ తో వెళ్తున్న సదరు వ్యాన్ ని అటకాయించి అటవీశాఖ కార్యాలయానికి తరలించారు. శనక్కాయల బస్తాల అడుగు భాగంలో కలప దుంగలు పెట్టి రవాణా చేస్తుండగా పట్టుకున్నట్లు ఫారెస్ట్ అధికారులు మీడియాకి లీకులు కూడా ఇచ్చారు. శనక్కాయల యజమాని ఒత్తిడి చేయడంతో బస్తాలను వేరే వాహనంలోకి తరలించే క్రమంలో వీడియోలు తీయగా అసలు ఆ వ్యాన్ లో ఏ విధమైన కలప లేకపోవడం స్పష్టంగా కనిపించింది.మరుసటి రోజు మధ్యాహ్నం అటవీ శాఖ కార్యాలయం నుంచి వ్యాన్ బయటికి వచ్చినట్టు జిపిఎస్ ట్రాకర్ ద్వారా చూసిన వ్యాన్ ఓనర్ జగదీష్ స్థానికుల సాయంతో లొకేషన్ ట్రాకర్ ఆధారంగా వెళ్లి వ్యాన్ ను ఆపారు.

నందిపాడు అడవికి వ్యాన్ ను తీసుకు వెళుతున్నట్టు డ్రైవింగ్ చేస్తున్న వ్యక్తి చెప్పడంతో అందరూ షాక్ అయ్యారు. వ్యాన్ తో పాటు వచ్చిన ఫారెస్ట్ సిబ్బంది పొంతనలేని సమాధానాలు చెప్పడంతో అడవిలో ఉన్న కలపను వ్యాన్ లో వేసి అక్రమ రవాణాకి పాల్పడినట్టు చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని స్థానికులు ఫారెస్ట్ సిబ్బందితో ఘర్షణ పడి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనస్థలికి చేరుకున్న పోలీసులు అందరిని సముదాయించి వ్యాన్ ని తిరిగి అటవీ శాఖ కార్యాలయానికి తరలించారు. అటవీశాఖ అధికారులు తన డ్రైవర్ ని చిత్రహింసలకు గురిచేసి 10 తెల్ల కాగితలపై సంతకాలు పెట్టించుకుని ఇప్పుడు వ్యాన్ లో లేని కలపను సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని వ్యాన్ యజమాని జగదీష్ అంటున్నారు. ఎక్కడో ఎవరో చెట్లు నరికితే వారిని పట్టుకోవడం చేతకాక మైనర్ ని హింసించి ఆ నేరం తమ మీద పడకుండా ఉండటానికి సంబంధం లేని కేసులో మమ్మల్ని ఇరికిస్తున్నారని, తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి అక్రమ కేసులు పెడుతున్న ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకుని అక్రమంగా తమ డ్రైవర్ చేత సంతకాలు పెట్టించుకున్న కాగితాలు తమకు ఇప్పించి, తమ వ్యాన్ ని అప్పగించి తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై అటవీశాఖ అధికారులు నోరు మెదపకపోవడం గమనార్హం.

## రామగుండం పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డిసిపి రాంరెడ్డి



చర్చ,రామగుండం:రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ రామగుండం పోలీస్ స్టేషన్ ను సోమవారం పెద్దపల్లి డీసీపీ బి రామ్ రెడ్డి సందర్శించారు.

ఠాణా రిసెప్షన్ సెంటర్ సందర్శించి పిటిషన్లు, వాటి రికార్డులను తనిఖీ చేశారు. నమోదు చేసిన కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్, అండర్ ఇన్వెస్టిగేషన్ లలో ఉన్న కేసుల వివరాలు, పెండింగ్ కేసుల వివరాలు, ప్రజలతో, ఫిర్యాదుదారులతో ఎలా ప్రవర్తిస్తున్నారు, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే తదితర అంశాలను ఎస్ఐ సంధ్యారాణి ని అడిగి తెలుసుకున్నారు. అధికారులు, సిబ్బంది వారు చేస్తున్న విధులు, పని తీరు, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మహిళా సిబ్బందిని అన్ని డ్యూటీ లు చేసే విధంగా చూడాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదుల విషయం లో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.

డిసిపి వెంట గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్,ఎస్ ఐ సంధ్య రాణి ఉన్నారు.

## ఉద్యోగుల సహనాన్ని పరీక్షించవద్దు ఉద్యమాలు

### మాకు కొత్తకాదు : మారం జగదీశ్వర్ హెచ్చరిక



చర్చ :- కరీంనగర్ :కరీంనగర్ జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మారం జగదీశ్వర్ గారును జిల్లా జేఏసీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, డీఏలు, పీఆర్సీ, హెల్త్ కార్డులు, పెండింగ్ బిల్లులు, సిపిఎస్ రద్దు ఓపీఎస్ పునరుద్ధరణ తదితర పెండింగ్ సమస్యలపై విపులంగా ప్రస్తావన తీసుకొచ్చారు.ఈ సందర్భంగా మారం జగదీశ్వర్ గారు మాట్లాడుతూ, గతంలో ఉద్యోగుల కోసం ప్రభుత్వం ద్వారా రూ.4,000 కోట్లను ఇప్పించామని, త్వరలోనే మరో రూ.700 కోట్లు మంజూరుకు ప్రతిపాదనలు పంపినట్లు, అలాగే సరెండర్ లీవ్ చెల్లింపులకూ చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రస్తుతం ఉద్యోగుల పెండింగ్ బిల్లులు నెలకు సగటున రూ.700 కోట్లు పెరుగుతున్న నేపథ్యంలో, వాటిని నియంత్రించేందుకు నెలకు కనీసం రూ.1,500 కోట్లు విడుదల చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వాన్ని కోరినట్లు వెల్లడించారు.అలాగే, ఉద్యోగుల హెల్త్ కార్డుల విషయంలో ప్రభుత్వం సీరియస్‌గా కసరత్తు చేస్తోందని, వచ్చే వారం జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, అందులోనే హెల్త్ కార్డులపై స్పష్టమైన ప్రకటన చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.జిల్లా జేఏసీ నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఉద్యోగులంతా తీవ్ర అసంతృప్తితో, ఆవేదనతో ఉన్నారని, ముఖ్యంగా రిటైర్డ్ ఉద్యోగులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రాక తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని, పిల్లల పెళ్లిళ్లు చేయలేక, అప్పులు తీర్చలేక కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్న పరిస్థితులు కూడా ఉన్నాయని రాష్ట్ర జేఏసీ చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ పరిస్థితిని తక్షణమే పరిష్కరించాలని కోరారు.దీనిపై స్పందించిన మారం జగదీశ్వర్ గారు, ఉద్యోగుల సమస్యలు త్వరలో పరిష్కారం కాకపోతే రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన కార్యాచరణ ప్రకటిస్తామని, ఇది చాలా సీరియస్ అంశమని, ప్రభుత్వం ఉద్యోగుల సహనాన్ని పరీక్షించవద్దని, ఉద్యమాలు మాకు కొత్తకాదు అని గట్టిగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు శ్రీ దారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కన్వీనర్, పీజీవోల జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్, కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాగి శ్రీనివాస్, కార్యదర్శి, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోట రామస్వామి, పీఆర్టీయూ అధ్యక్ష కార్యదర్శులు కరుణాకర్ రెడ్డి, జయపాల్ రెడ్డి, గోనె శ్రీనివాస్, విజయేందర్ రెడ్డి, శ్యాం కుమార్, విద్యాసాగర్, దివాకర్ తదితర వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాలోని యువతీ యువకులకు నైపుణ్య శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు

చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో యువతీ, యువకులకు నైపుణ్య శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఎల్ఎస్సి (లాజిస్టిక్స్ స్కిల్ కౌన్సిల్) మరియు రీడింగ్టన్ ఫౌండేషన్ (సిఓఎల్టీ సి) సహకారంతో స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ జాబ్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కార్యాలయం తెలిపారు.

ఈ కార్యక్రమం ద్వారా హైదరాబాద్‌లో లాజిస్టిక్స్ రంగంలో పూర్తిగా ఉచిత శిక్షణతో పాటు 100 శాతం ప్లేస్‌మెంట్ సహాయం అందించనున్నట్లు తెలిపారు. స్కిల్ ఇండియా సర్టిఫికేషన్ కలిగిన ఈ శిక్షణకు జిల్లాలోని అర్హులైన యువతీ, యువకులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

**అందుబాటులో ఉన్న కోర్సులు:**

1. రీయల్‌టైమ్ ఫోర్క్‌లిఫ్ట్ ఆపరేటర్
వ్యవధి: 38 రోజులు
విద్యార్హత: 10వ తరగతి / ఇంటర్
వయస్సు: 19 నుండి 28 సంవత్సరాలు
పూర్తి రెసిడెన్షియల్ కోర్సు
2. సప్లై చైన్ అసోసియేట్
వ్యవధి: 53 రోజులు
విద్యార్హత: ఇంటర్
వయస్సు: 18 నుండి 27 సంవత్సరాలు
పూర్తి రెసిడెన్షియల్ కోర్సు
3. ఎగుమతిదిగుమతి (ఎక్స్పోర్ట్ ఇంపోర్ట్) ఎగ్జిక్యూటివ్
వ్యవధి: 73 రోజులు విద్యార్హత: గ్రాడ్యుయేషన్
వయస్సు: 18 నుండి 27 సంవత్సరాలు
పూర్తి రెసిడెన్షియల్ కోర్సుఈ శిక్షణ పూర్తిగా ఉచితంగా నిర్వహించబడుతుందని, అభ్యర్థులకు వసతి మరియు భోజన సౌకర్యం కల్పించబడుతుందని తెలిపారు. శిక్షణ అనంతరం నెలకు సుమారు రూ.13,000 నుండి రూ.18,000 వరకు జీతంతో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు.




ఈ కార్యక్రమానికి సంబంధించి ఓరియెంటేషన్ ప్రోగ్రాం తేదీ: 24 డిసెంబర్ 2025సమయం: ఉదయం 10:30 గంటలకు వేదిక: జిల్లా కలెక్టర్ కార్యాలయం ( ఐడిఓసి ), భద్రాద్రి కొత్తగూడెంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

శిక్షణ ప్రారంభ తేదీ 29 డిసెంబర్ 2025 గా నిర్ణయించబడిందని, శిక్షణ కేంద్రం ఎన్ఎస్ టీ ఐ జిక్షన్ రోడ్, విద్యానగర్, హైదరాబాద్ లో ఉంటుందని వివరించారు. ఎంపికైన అభ్యర్థులు శిక్షణ కోసం హైదరాబాద్‌కు హాజరుకావలసి ఉండగా, వారి ప్రయాణ టికెట్లు కూడా జిల్లా పరిపాలన యంత్రాంగం ద్వారా అందించబడుతాయని తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు పోస్టర్‌లో ఇచ్చిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 7995806182 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

మన జిల్లాలోని పేద కుటుంబాలకు చెందిన యువతకు ఇది ఒక గొప్ప అవకాశమని పేర్కొంటూ, అర్హత గల యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తును మెరుగుపర్చుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

## విద్యుత్ ఉద్యోగులకు 17.651 శాతం ఖరారు

- 71,387 మంది ఉద్యోగులకు ప్రయోజనం
- విద్యుత్ సంస్థలపై ప్రతి నెలా 9.39 కోట్ల అదనపు భారం
- ప్రతిపాదనలకు ఆమోదం తెలిపిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :విద్యుత్ ఉద్యోగులకు 17.651 శాతం ఖరారు చేస్తూ విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు రూపొందించిన ప్రతిపాదనలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆమోదం తెలిపారు. బహిరంగ మార్కెట్లో పెరుగుతున్న ధరల సూచి ఆధారంగా ప్రతి సంవత్సరం జనవరి, జులై నెలలో డియర్ నెస్ అలవెన్స్ /డియర్ నెస్ రిలీఫ్ ను సమీక్షిస్తూ విడుదల చేస్తారు. అందులో భాగంగా ఈ సంవత్సరం 1-7-2025 నుంచి అమలయ్యేలా ఉద్యోగులు, ఆర్టిజన్లు, పెన్షనర్లకు డిఎ/డిఆర్ ను 17.651 శాతంగా ఖరారు చేశారు. తాజా ఉత్తర్వులతో విద్యుత్ సంస్థల పరిధిలోనికి 71,387 వేల మంది ఉద్యోగులు, ఆర్టిజెన్లు, పెన్షనర్లు లబ్ధి పొందనున్నారు.పెంచిన డీఏ ప్రకారం టీజీ ట్రాన్స్ కోలో 3,036 మంది ఉద్యోగులకు, 3,769 మంది ఆర్టిజన్లకు, 2,446 మంది పెన్షనర్లకు మొత్తంగా 9,251 మందికి లబ్ధి చేకూరనుంది. జెన్ కో విషయానికి వస్తే 6,913 మంది ఉద్యోగులకు 3,583 మంది ఆర్టిజన్లకు, 3,579 మంది పెన్షనర్లకు లబ్ధి జరగనుంది. ఎస్పీడీసీఎల్ లో 11,957 మంది ఉద్యోగులకు 8,244 మంది ఆర్టిజన్లకు, 8,244 మంది పెన్షనర్లకు లబ్ది జరగనుంది. ఎన్పీడీసీఎల్ పరిధిలో 9,728 మంది ఉద్యోగులకు 3,465 మంది ఆర్టిజన్లకు, 6,115 మంది పెన్షనర్లకు లబ్ది జరగనుంది. మొత్తంగా ఉద్యోగులు, ఆర్టిజన్లు, పెన్షనర్లు కలిపి 71,387 మందికి లబ్ధి చేకూరనుంది.

# రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న.. బానోత్ కేస్లీ

- గిరిజన రాజకీయ మహిళగా, సమాజంలో రాణిస్తూ.
- రుద్రంపూర్ సర్పంచ్ పీఠాన్ని కైవసం చేసుకున్న కేస్లీ
- నియోజకవర్గంలో తిరుగులేని మహిళా నేత గా..
- సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసిన భానోత్ కేస్లీ



చర్చ,కొత్తగూడెం, రుద్రంపూర్ : కొత్తగూడెం నియోజకవర్గంలోని రాజకీయాల్లో తిరుగులేని మహిళ నాయకురాలుగా తనదైన ముద్ర వేసుకున్న బానోత్ కేస్లీ.. వివరాల్లోకెళ్తే..

బానోత్ కేస్లీ..రుద్రంపూర్ తండా ప్రాంతానికి చెందిన మహిళ గా అందరికి సుపరిచితమే.. రాజకీయాల్లో అడుగుపెడుతూనే వామపక్ష భావజాలం ఉన్నటువంటి కుటుంబ నేపథ్యం కలిగినటువంటి ఆమె సిపిఐ తరఫున రెండుసార్లు సర్పంచి గెలిచిన మహిళగా అందరికీ తెలిసింది.. ఆ తదనంతరం తెలంగాణ ఉద్యమ సమయంలో.. రాష్ట్ర ఏర్పాటులో కొత్తగూడెంలోని రుద్రంపూర్ క్రియాశీలక పాత్ర పోషించిన విషయం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన సంగతి. ఆ తరుణంలో రాష్ట్ర ఏర్పాటు జరిగిన తర్వాత జలగం వెంకట్రావు పక్షాన నిలబడి కొత్తగూడెం నియోజకవర్గంలో తనదైన ముద్ర వేసుకొని చుంచుపల్లి ఎంపీపీ పీఠాన్ని కైవసం చేసుకుంది. అనంతరం ఎంపీపీగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మండలంలో నియోజకవర్గంలో ఎన్నో కార్యక్రమాలు చేస్తూ, రాష్ట్ర నాయకుల్లో తనదైన గుర్తింపుని తెచ్చుకున్నది. చుంచుపల్లి మండల ఎంపీపీ కేస్లీ అంటే.. మన ఇంటి ఆడబిడ్డ..

మన ప్రాంత అమ్మాయి, గిరిజన మహిళ అని గుర్తుకు వచ్చే విధంగా అందర్నీ కలుపుకుపోతూ ఎవరికీ ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ ముందుకు పోతున్నటువంటి తత్వం ఆమెది.

నియోజకవర్గంలో మారుతున్నటువంటి రాజకీయ సమీకరణాల నేపథ్యంలో కొంతకాలంగా సైలెంట్ గా ఉన్నటువంటి భానోత్ కేస్లి.. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన దగ్గర్నుండి నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు మారుతున్న సమయంలో ఎంతో సహనంతో రాష్ట్ర నాయకులను కలుస్తూ తన పనితనాన్ని తన రాజకీయ పలుకుబడిని వివరిస్తూ తన యొక్క వ్యక్తిత్వాన్ని కనపరుస్తూ మళ్లీ సర్పంచ్ ఎన్నికల్లో తన మార్కు చూపించాలని కాంగ్రెస్ పార్టీలో చేరి చుంచుపల్లి మండలంలో ఎనలేని కృషిచేసి.. మూడోసారి ముచ్చటగా రుద్రంపూర్ సర్పంచ్ పీఠాన్ని కైవసం చేసుకున్న తీరు చూస్తా ఉంటే ఆమె వెనుకుండి నడిపిస్తున్నటువంటి అజ్ఞాత వ్యక్తులు కొందరు అని లెక్కబెట్టొచ్చు.

మండలంలో సర్పంచ్ ఎన్నికల్లో రుద్రంపూర్ కేంద్రంగా సాగినటువంటి ప్రచార నేతృత్వంలో క్రియాశీలక కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరబాబు, ఊకంటి గోపాలరావు, ఈళ్ళ పరమేష్, బాచి, నేతృత్వంలో రుద్రంపూర్ సర్పంచ్ పీఠాన్ని కైవసం చేసుకున్న తీరు చూస్తుంటే ప్రత్యర్థ్య అభ్యర్థులకి చమటలు పట్టాయి. సర్పంచిగా బాధ్యతలు స్వీకరించిన బానోతు కేస్లీ కి

చర్చ దినపత్రిక హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నది.

## మేడారం సర్పంచ్ గా వీర్ పాల్ (బ్రహ్మీ) ప్రమాణ స్వీకరణ

- గ్రామ ప్రజల ఘనంగా సన్మానం



చర్చ: పెద్దపల్లి:పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం గ్రామ సర్పంచ్ గా మేడారం వీర్ పాల్(బ్రహ్మీ)ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా వీర్ పాల్ మాట్లాడుతు నా మీద నమ్మకం తో నన్ను గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. గ్రామభివృద్దే లక్ష్యంగా, పనిచేస్తానని మండలం లోనే మొదటి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు.ప్రజల సహకారం తో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్, వార్డుసభ్యులు,ప్రజప్రతినిధులు, ప్రభుత్వఅధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మావోయిస్టులకు అనుకూలంగా వ్యాఖ్యలు గాదె ఇన్నయ్యను అరెస్టు చేసిన ఎన్ఐఏ

హైదరాబాద్ : పీపుల్స్‌వార్ మాజీ నేత, సామాజిక కార్యకర్త, భారత్ బచావో ప్రధాన కార్యదర్శి, గాదె ఇన్నయ్య ఎలియాస్ ఇన్నారెడ్డి(64)ని ఎన్ఐఏ పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. మావోయిస్టు విప్లవాన్ని కొనసాగించేలా ప్రేరేపిస్తున్నారనే ఆరోపణలతో హైదరాబాద్ ఎన్ఐఏలో ఆయనపై బీఎన్ఎస్ (భారత న్యాయ సంహిత 152 సెక్షన్, యూఏ(పీ)యాక్ట్(ఉపా చట్టం) 1967 సెక్షన్లు 13, 39 కింద నమోదు చేసిన కేసులో అరెస్ట్ చేసినట్లుగా ప్రకటించారు. హైదరాబాద్ ఎన్ఐఏ(జాతీయ దర్యాప్తు సంస్థ) డీఎస్పీ కాకి రాహుల్‌తేజ నేతృత్వంలో 20 మందితో కూడిన బృందం ఆదివారం ఉదయం 9 గంటల సమయంలో జనగామ జిల్లా జఫర్‌గఢ్ మండలం రేగడితండా గ్రామశివారులోని టీబీ తండాలో ఇన్నయ్య దంపతులు నిర్వహిస్తున్నటువంటి 'మా ఇల్లు ప్రజాదరణ అనాథాశ్రమానికి చేరుకుంది. దీంతో అక్కడ ఉన్న సిబ్బంది ప్రశ్నించగా తాము పోలీసులమని ఇన్నయ్యతో మాట్లాడాలని చెప్పారు. అక్కడే ఉన్న గాదె ఇన్నయ్యను అదుపులోకి తీసుకుని ఆయన వద్ద ఉన్న మూడు మొబైల్? ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. 14 రోజుల రిమాండ్ : ఎన్ఐఏ పోలీసులు దాదాపు రెండు గంటలపాటు ఆశ్రమంలో సోదాలు చేయడంతోపాటు ఇన్నయ్యను విచారించారు. అనంతరం ఆయనను అరెస్ట్ చేస్తున్నట్లుగా ప్రకటించి మెమోను ఆయన భార్యకు అందించారు. హైదరాబాద్‌లోని ఎన్ఐఏ కేసుల స్పెషల్? కోర్టులో హాజరుపరచగా ఇన్నయ్యకు 14 రోజుల రిమాండ్ విధించడంతో చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా ఈ అరెస్ట్‌ను సీపీఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీ




తెలంగాణ కార్యదర్శి పోటు రంగారావు, పూర్వ విప్లవ విద్యార్థుల వేదిక కన్వీనర్ సాంబమూర్తి వేర్వేరు ప్రకటనల్లో ఖండించారు. వికల్పది బూటకపు ఎన్‌కౌంటర్ అని వారు అనుమానం వ్యక్తం చేసినందుకు ఉపా చట్టం కింద అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని వివరించారు. వికల్ప్ అంత్యక్రియల సభలో ప్రసంగం నేపథ్యం : ఇన్నయ్య గతంలో పీపుల్స్‌వార్‌లో దాదాపు 20 సంవత్సరాల పాటు క్రియాశీలకంగా పనిచేసి జనజీవన స్రవంతిలో కలిశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తెరాసలో క్రియాశీలపాత్ర పోషించి అనంతరం విభేదాలతో పార్టీ నుంచి వైదొలిగారు. ప్రస్తుతం రేగడితండా శివారులో ఓ అనాథాశ్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇటీవలే ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు కట్ట రాంచంద్రారెడ్డి ఎలియాస్ వికల్ప్ అంత్యక్రియల్ని ఆయన స్వగ్రామమైన సిద్ధిపేట జిల్లా కొహెడ మండలంలోని తీగలకుంటపల్లిలో నిర్వహించారు. అంత్యక్రియల అనంతరం నిర్వహించిన సభలో ఇన్నయ్య ప్రసంగించారు. అది ఓ యూట్యూబ్ ఛానెల్‌లో ప్రసారమైంది. దీంతో మావోయిస్టు పార్టీకి మద్దతు ఇవ్వడాన్ని ప్రోత్సహించారని, మావోల కార్యకలాపాల్ని ముందుకు తీసుకెళ్లే ఉద్దేశంతో ఉన్నారని చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడేవిధంగా, విప్లవాన్ని కొనసాగించేలా అక్కడి సమూహాన్ని ప్రేరేపించారంటూ జాతీయ దర్యాప్తు సంస్థ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగానే ఆదివారం ఆయన్ని అరెస్ట్ చేసినట్లుగా తెలిసింది. ఎన్ఐఏ న్యాయస్థానం వద్ద ఇన్నయ్య భార్య పుష్ప మీడియాతో మాటాడుతూ "సంతాపసభలో మాట్లాడినందుకు అరెస్ట్ చేశారు. మాటాడటమే తప్పు అంటే ఎలా? ఆశ్రమం నిర్వహణ మా ఇద్దరిపైనే ఆధారపడింది. తొందరంగా విడుదల చేయాలని కోరుతున్నాం" అని కోరారు. "ఓ యూట్యూబ్ ఛానెల్‌లో మావోయిస్టు పార్టీకి మద్ధతు తెలుపుతున్నట్లు, మావోయిజాన్ని ప్రోత్సహిస్తున్నట్లుగా గాదె ఇన్నయ్య మాట్లాడిన వీడియో ప్రకారం మేము అరెస్టు చేస్తున్నామని అధికారులు చెప్పారు. ఆ ఇంటర్వ్యూ ఇచ్చి రెండు మూడు నెలలైంది. ఈ రోజు ఆదివారం కావడంతో కోర్టు ఉండదనే కారణంతోనే అరెస్టు చేశారు. సుమారు నలభై యాభై మంది పదికార్లలో వచ్చి అతడు పారిపోతాడేమోనని చుట్టూ పెట్టారు. ప్రజల మనిషి ఎటూ పోడూ. తల్లిలాంటి పార్టీపైన ఎంతో కొంత ప్రేమ ఉంటుందే తప్ప అతడు ఎటూపోడు"

# బుక్‌ఫెయిర్ సొసైటీ అక్రమాలు వెలుగులోకి నిజమెంత

హైదరాబాద్, డిసెంబర్ 22: కొన్ని పుస్తకాలు రుచి చూడాలి. మరికొన్నింటిని మింగాలి. ఇంకొన్నింటిని నమిలి జీర్ణం చేసుకోవాలి' అంటారు ఓ ప్రపంచ ప్రఖ్యాత తత్వవేత్త. దీన్ని అక్షరాలా హైదరాబాద్ బుక్‌ఫెయిర్ సొసైటీ పాత కార్యవర్గం నిజం చేశారా? అంటే అవుననే అంటున్నారు కొత్తకార్యవర్గ సభ్యులు. కాకపోతే పుస్తకాల సారాన్ని జీర్ణంచేసుకోవడం కాదు. పుస్తకాల పండుగను అడ్డుపెట్టుకొని 2014 నుంచి 2022 వరకు బాధ్యతలు నిర్వర్తించిన అధ్యక్షుడు జూలూరు గౌరీశంకర్, కార్యదర్శి కోయ చంద్రమోహన్, కోశాధికారి రాజేశ్వర రావు... ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారంటూ ప్రస్తుత కార్యవర్గ సభ్యులు ఆరోపిస్తున్నారు. వారు బాధ్యతలు నిర్వర్తించిన పదేళ్లకు సంబంధించిన ఆర్థికలావాదేవీల తాలూకూ రసీదులు, మినిట్ పుస్తకాలు, ఓచర్లు, బ్యాంకు స్టేట్మెంట్‌కు సంబంధించి ఒక్క కాగితం కూడా తమకు అప్పగించలేదని ప్రస్తుత అధ్యక్షుడు, కవి యాకూబ్ చెప్పారు. (ఆదివారం) బుక్‌ఫెయిర్ సొసైటీ ప్రత్యేకంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జావాబుదారీగా లేని కారణంగానే కోయ చంద్రమోహన్‌కు చెందిన తెలంగాణ పబ్లికేషన్ స్టాల్ నిరాకరించామని స్పష్టం చేశారు. అదీ ముందస్తుగా నాలుగు సార్లు లేఖలు పంపించినా అవతలి వారి నుంచి స్పందన రాకపోవడంతో సర్వసభ్య కమిటీ సమష్టి నిర్ణయంతో చర్యలు తీసుకున్నామని తెలిపారు. అతని చిత్తశుద్ధి లేమిని తెలంగాణ అస్తిత్వానికి ముడిపెట్టడం సమంజసం కాదని ఆక్షేపించారు. ఇప్పటికైనా తాము అడిగిన వాటిని వారంలోగా అందిస్తానని లేఖరాసిస్తే, తెలంగాణ పబ్లికేషన్స్‌కు స్టాల్ కేటాయిస్తామని ప్రకటించారు.



# ఘోర రోడ్డు ప్రమాదం ముగ్గురు మృతి

మంచిర్యాల, డిసెంబర్ 22: రోడ్డు ప్రమాదాలు రోజు రోజుకు పెరిగిపోతూనే ఉన్నాయి. అధిక వేగం, నిర్లక్ష్యమైన డ్రైవింగ్ కారణంగా రోడ్డు ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఇంటి నుంచి బయటకు వెళ్లిన వారు తిరిగి వచ్చే వరకు నమ్మకం లేకుండాపోతున్న పరిస్థితి. అసలు ప్రమాదం ఎక్కడి నుంచి వస్తుందో తెలియడం లేదు. పెద్ద ప్రమాదాలు జరిగి ప్రాణాలతో బయటపడి మృత్యుంజయులుగా ఉన్న వారు ఎందరో ఉండగా.. చిన్న ప్రమాదాలకు ప్రాణాలు కోల్పోయిన వారు ఉన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వాలు ఎన్ని చర్యలు చేపట్టినా కూడా ఎక్కడో చోట ప్రమాదాలు జరిగి అనేక మంది మరణిస్తున్నారు. తాజాగా తెలంగాణ జిల్లా మంచిర్యాలలో జరిగిన రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. వివరాల్లోకి వెళితే. జిల్లాలోని ఇందారం క్రాస్ రోడ్డు వద్ద (సోమవారం) ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న బొలెరోను వేగంగా దూసుకొచ్చిన లారీ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. వరి నాట్లు వేసేందుకు మహారాష్ట్ర నుంచి కరీంనగర్ జిల్లాకు 23 మంది కూలీలు బొలెరోలు వెళ్తున్నారు. ఈ క్రమంలో ఇందారం క్రాస్ వద్ద బొలెరో వాహనం కొద్దిసేపు ఆగింది. ఇంతలో అనుకోని ప్రమాదం వారిని వెంటాడింది. ఓ లారీ అతి వేగంగా దూసుకొచ్చి బొలెరోను ఢీకొట్టింది. దీంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని క్షతగాత్రులను జిల్లా ఆస్పత్రికి తరలించారు. మృతి చెందిన వారిని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# త్వరలో తెలంగాణలోనూ ఎస్ఐఆర్ 930 మంది ఓటర్లకు ఒక బీఎల్‌వో

హైదరాబాద్ : త్వరలో తెలంగాణలోనూ ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. ఎస్ఐఆర్ జరగని అన్ని రాష్ట్రాల్లోనూ మూడో దశలో సర్వే ఉంటుందని ఆయన వెల్లడించారు. బిహార్‌లో ఎస్ఐఆర్ విజయవంతమైందని, ప్రస్తుతం 12 రాష్ట్రాల్లో కొనసాగుతోందని చెప్పారు. బిహార్‌లో జరిగిన ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రామాణికంగా తీసుకుని, తెలంగాణలోనూ బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) సర్వేను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఎలాంటి ఫిర్యాదులు లేకుండా : హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో ఆదివారం బీఎల్‌వోలతో సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా "దేశ ఎన్నికల వ్యవస్థకు బీఎల్‌వోలే వెన్నెముక. మన దేశ ఎన్నికల వ్యవస్థ నిర్వహణను ప్రపంచం మొత్తం ఆసక్తిగా గమనిస్తోంది. బిహార్?లో ఎస్ఐఆర్ సర్వేను బీఎల్‌వోలు విజయవంతం చేసి, దేశానికి మార్గనిర్దేశం చేశారు. అక్కడ ఎస్?ఐఆర్ నిర్వహించిన తర్వాత 7.5 కోట్ల మందితో ఓటర్ల జాబితాను విడుదల చేశాం. అందుకు ఎలాంటి సమస్య రాలేదు. వాటిపై ఫిర్యాదు కూడా రాలేదు. అక్కడ ఎన్నికలు జరిగాక ఈవీఎంలు, వీవీప్యాట్లపై కూడా ఎలాంటి ఫిర్యాదు అందలేదు. రీపోలింగ్, రీకౌంటింగ్ అవసరం రాలేదు" అని వివరించారు. "తెలంగాణలో సగటున 930 మంది ఓటర్లకు ఒక బీఎల్‌వో ఉంటారు. ఇప్పటికే ఎస్ఐఆర్ చేసిన చోట్ల



చనిపోయిన వారి పేర్లు, ఒక వ్యక్తికి రెండు ఓట్లు వంటివి కనిపించాయి. ఇలాంటివి తెలంగాణలోనూ ఉండవచ్చు. ఎస్ఐఆర్ ద్వారా అలాంటి వాటిని సవరించాలి. దేశంలో రాజ్యాంగానికి అతి పెద్ద సైనికుడు బీఎల్‌వోనే. ప్రస్తుతం దేశంలో ఎన్నికల కోసం 1.80 కోట్ల మంది సిబ్బంది పని చేస్తున్నారు. ఏడు దేశాల నుంచి 20 మంది ప్రతినిధులు వచ్చి బిహార్ ఎన్నికలను పరిశీలించారు" డిప్యూటీ సీఈసీ పవన్ కుమార్ శర్మ, అదనపు ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వర్లు, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, రాష్ట్ర ఉప ఎన్నికల అధికారి హరిసింగ్ పాల్గొన్నారు. ఆధార్ కార్డు కేవలం ఐడెంటిటీ కార్డు కాదు : ఈ సమావేశంలో బీఎల్‌వోలు అడిగిన ప్రశ్నలకు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ సమాధానాలిచ్చారు. పట్టణ ప్రాంతాల పోలింగ్ శాతం తక్కువగా ఉండటానికి స్థానిక ఓటర్ల నిరాసక్తతే ప్రధాన కారణమని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల ఓటర్లు మాత్రం ఉత్సాహంగా క్యూలో నిలబడి ఓటు హక్కును వినియోగిస్తూ దేశానికి దారి చూపుతున్నారని కొనియాడారు. దేశంలో ఎన్నికలు పూర్తిగా చట్టప్రకారమే జరగుతున్నాయని స్పష్టం చేశారు. బీఎల్‌వోలకు రూ.6 వేల నుంచి రూ.12 వేలు : ఎన్నికల నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాల్సిందేనని అన్నారు. వలస ఓటర్లు ఏదైనా ఒక ప్రాంతంలో ఓటింగ్‌ను కలిగి ఉండాలని చెప్పారు. బీఎల్?వోల గౌరవ వేతనం రూ.6 వేల నుంచి రూ.12 వేల వరకు పెంచామని తెలిపారు. ఆధార్ కార్డు అనేది కేవలం ఐడెంటిటీ కార్డు మాత్రమేనని, ఇది దేశ పౌరసత్వాన్ని, పుట్టిన తేదీని ధ్రువీకరించే కార్డు కాదని జ్ఞానేశ్‌కుమార్ అన్నారు. ఓటరు నమోదులో ఆధార్ కార్డు ఒక ఆప్షన్ మాత్రమేనని సీఈసీ వివరించారు. 65 లక్షల మంది పేర్లను తొలగింపు : ఎలక్షన్ కమిషన్ బిహార్‌లో ఇటీవల ఎస్ఐఆర్ చేపట్టి ఒక ముసాయిదా జాబితాను విడుదల చేసింది. అందులో ఏకంగా 65 లక్షల మంది పేర్లను తొలగించినట్లు తెలిపింది. దీనిపై ప్రతిపక్షాల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఓట్ల చోరీ జరిగిందని ఆరోపణలూ వచ్చాయి. అయితే దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం మాత్రం తొలగించిన 65 లక్షల మంది ఓటర్ల జాబితాను ప్రచురించాలని ఈసీని ఆదేశించింది.

# రాచకొండ పరిధిలో ఈ ఏడాది పెరిగిన నేరాల సంఖ్య

రాచకొండ పరిధిలో ఈ ఏడాది నేరాల సంఖ్య పెరిగింది. గత ఏడాదితో పోలిస్తే 4,414 కేసులు నమోదయ్యాయని సీపీ సుధీర్‌బాబు వెల్లడించారు. ఈ మేరకు సోమవారం 2025 క్రైమ్ వార్షిక నివేదికను విడుదల చేశారు. గత ఏడాది 28, 626 కేసులు నమోదు కాగా, 2025లో 33,040 కేసులు నమోదు అయ్యాయని వివరించారు. కిడ్నాప్ కేసులు 579 నమోదు కాగా, ఫోక్సో కేసులు 1,224 నమోదయ్యినట్టు తెలిపారు. మర్డర్ ఫర్ గెయిన్ కేసులు 3,దోపిడీ ( 3, దొంగతనాలు 67, ఇళ్లలో చోరీ 589 , వాహనాల చోరీలు 876 , సాధారణ చోరీలు 1, 161 ,హత్యలు 73 , అత్యాచారాలు 330 , వరకట్నం చావులు 12 ,గ ృహ హింస 782 కేసులు నమోదైనట్లు చెప్పారు. ఈఏడాది 20 కోట్లు విలువైన డ్రగ్స్ స్వాధీనం స్వాధీనం చేసుకుని 668 మంది నిందితులను అరెస్ట్ చేశామని పేర్కొన్నారు. ఇందులో 256 డ్రగ్స్ కేసులు నమోదు చేశామని, ఇందులో 2,090 కిలోల గంజాయి, 35 కిలోల గంజాయి చాక్లలెట్లు, 34 కేజీల హ్యాశిష్ ఆయిల్ , 216 గ్రాముల ఎండీఎంఏ , 10 కిలోల ఓపీఎం, 242 గ్రాముల హెరాయిన్ , 35 కిలోల గసగసాల సామగ్రి సీజ్ చేసినట్లు వివరించారు.



# కేసీఆర్‌ది అంతా నటనే: మంత్రి జూపల్లి కృష్ణారావు

హైదరాబాద్, డిసెంబర్ 22: బీఆర్ఎస్ బలహీనమైందని కేసీఆర్‌కు అర్థమైందని.. పార్టీని కాపాడుకోవడానికే మాజీ సీఎం బయటకు వచ్చారని మంత్రి జూపల్లి క ృష్ణ?రావు వ్యాఖ్యలు చేశారు. సోమవారం నాడు మాట్లాడుతూ... కొడుకు, అల్లుడు వల్ల పార్టీ దిగజారుతోందని కేసీఆర్ భావించారని తెలిపారు. పాలమూరు ప్రాజెక్టులను కాంగ్రెస్ పట్టించుకోవడం లేదనేది అబద్ధమన్నారు. కేసీఆర్ ముందు చేసే పని వెనక, వెనక చేసే పని ముందు చేశారని విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ఇరిగేషన్ కోసం కాదు తాగునీటి కోసమే అని.. సుప్రీం కోర్టులో కేసీఆర్ ప్రభుత్వం చెప్పిందని గుర్తుచేశారు. కేసీఆర్ నీళ్ల విషయంలో అనేక తప్పిదాలు చేశారని మండిపడ్డారు. తెలంగాణ



నీటి హక్కులను వాడుకోవడంలో కేసీఆర్ విఫలమయ్యారన్నారు. బీజేపీ ప్రతి అడుగులో బీఆర్ఎస్ తోడుగా ఉందని ఆరోపించారు. జగన్ దగ్గరకు వెళ్ళి రాయలసీమను రతనాల సీమగా చేస్తానని కేసీఆర్ అన్నారని.. నీటి హక్కులను సాధించకపోవడంలో వైఫల్యం కేసీఆర్ దే అని వ్యాఖ్యలు చేశారు. పాలమూరు ప్రాజెక్టులపై ప్రేమ ఉన్నట్టు కేసీఆర్ నటిస్తున్నారని మంత్రి విమర్శలు గుప్పించారు. యూరియాపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి స్పందిస్తూ.. యూరియా కొరతకు కేంద్రమే కారణమన్నా రు. సప్లయ్ లేనప్పుడు డిమాండ్ ఎక్కువ అవుతుందని తెలిపారు. ఉన్న యూరియాను సక్రమంగా ఇవ్వాలనుకోవడం తమ తప్పా అని ప్రశ్నించారు. రైతులు లైన్లో ఉండడం చూడలేకనే ప్రత్యా మ్నాయ వ్యవస్థ తెస్తున్నామన్నారు. రామగుండం ఎరువుల ఫ్యాక్ట రీ ఎందుకుతెరిపించలే దనిమంత్రిజూపల్లికృష్ణారావు ప్రశ్నించారు.

# ఎన్నికలప్పుడే రాజకీయాలు మిగతా టైమ్‌లో ఐక్యతతో అభివృద్ధి చేసుకోవాలి

సూర్యాపేట : తెలంగాణ గ్రామపంచాయతీలు యావత్ దేశానికే ఆదర్శమని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి తెలిపారు. ఆ ఘనత ముమ్మాటికీ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దే అని అన్నారు. గత ఉమ్మడి పాలనలో ఏమాత్రం అభివృద్ధికి నోచుకోని గ్రామాలు.. పోరాడి సాధించుకున్న తెలంగాణలో అన్ని గ్రామాల రూప రేఖలు మార్చుకున్నామని గుర్తుచేశారు. సూర్యాపేట నియోజకవర్గంలోని ఆత్మకూర్ (ఎస్) మండలం నెమ్మికల్ గ్రామ సర్పంచ్ ప్రమాణస్వీకారం వేడుకకు జగదీశ్‌రెడ్డి హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం అనంతరం నూతన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లను సత్కరించారు. ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో పదేండ్లు ఎనలేని అభివృద్ధి సాధించుకున్నామని తెలిపారు. దేశంలోనే అభివృద్ధి చెందిన గ్రామాల్లో మొదటి పది తెలంగాణ గ్రామాలే ఉన్నాయని..



మొదటి 20 గ్రామాల వారీగా చూసిన 19 స్థానాలను తెలంగాణ గ్రామాలే కైవసం చేసుకున్నాయని పేర్కొన్నారు. అంతటి ఘన చరిత్ర కేసీఆర్ పాలనకే సాధ్యమైందని పేర్కొన్నారు. పల్లె ప్రకృతి వనాలతో పచ్చదనం పెంచుకున్నామని.. వాటి సంరక్షణకై ప్రతి గ్రామంలో వాటర్ ట్యాంకర్ ఏర్పాటు చేసుకున్నామని జగదీశ్ రెడ్డి తెలిపారు. మిషన్ భగీరథ ట్యాంకుల ద్వారా మంచినీటి సమస్య తీర్చామని, గ్రామానికో ట్రాక్టర్, వైకుంఠధామాలు, రోడ్లు ఇలా గ్రామానికి కావలసిన సౌకర్యాలు అన్ని పూర్తి చేసుకున్నామని పేర్కొన్నారు. ఇన్ని సౌకర్యాలు ఉన్న గ్రామాలు దేశంలోనే మరెక్కడా లేవని.. అందుకే మన తెలంగాణ గ్రామాలు అభివృద్ధిలో నెంబర్ వన్ గా నిలిచాయని స్పష్టం చేశారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు తప్ప.. గ్రామాలను ఐక్యతతో అభివృద్ధి చేసుకుందామని జగదీశ్ రెడ్డి సూచించారు. ఇదే కేసీఆర్ నేర్పిన అభివృద్ధి మంత్రం.. ఈ మార్గంలోనే అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. అంతా ఐక్యతతో కలిసి గ్రామాలను మరింత అభివృద్ధి పథంలో నడపాలని పిలుపునిచ్చారు.

# ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఫుడ్ పాయిజన్




హైదరాబాద్ : రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్ ఘటనలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. తాజాగా రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీలో (ఫుడ్ పాయిజన్ సంఘటన కలకలం రేపింది. యూనివర్సిటీ హాస్టల్‌లో భోజనం చేసిన అనంతరం దాదాపు 25 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురైనట్టు తెలిసింది. ఆహారం కలుషితం కావడంతో విద్యార్థులు డీహైడ్రేషన్, వాంతులు, విరోచనాలు, కడుపు నొప్పితో బాధపడుతున్నట్లు సమాచారం. పరిస్థితి విషమించడంతో యూనివర్సిటీ సిబ్బంది వెంటనే స్పందించి బాధిత విద్యార్థులను చికిత్స నిమిత్తం రాజేంద్రనగర్‌తో పాటు సమీప ప్రాంతాల్లోని పలు హాస్పిటల్స్‌కు తరలించారు. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్యం మెరుగ్గా ఉన్నట్లు తెలిసింది.

# నూతన పాలకవర్గం గ్రామాభివృద్ధికి పాటుపడాలి

మునుగోడు, డిసెంబర్ 22 : మునుగోడు మేజర్ గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం వైభవంగా జరిగింది. సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ పాలకవర్గంతో కలిసి ప్రాచీన శివరామ ఆలయంలో పూజలు నిర్వహించి, చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, నల్లగొండ జిల్లా డిసిసి అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి, డిసిసిబి మాజీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నారబోయిన రవి పాల్గొని సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, ప్రజల మధ్యలో ఉండి ప్రజా సమస్యలను పాలకవర్గం ద ృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీ అభివ ృద్ధికి ప్రభుత్వం తరుపున సహకారం అందిస్తామని చెప్పారు. సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ మాట్లాడుతూ గ్రామ అభివ ృద్ధే ప్రధాన లక్ష్యంగా అందరిని కలుపుకుని మునుగోడు గ్రామ పంచాయతీని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతామని తెలిపారు. ప్రత్యేక అధికారి, మునుగోడు సూపరింటెండెంట్ భాస్కర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ రెడ్డి, పాల్వాయి చెన్నారెడ్డి, పాల్వాయి గోవర్దన్ రెడ్డి, వివిధ శాఖల , మాజీ ప్రజా ప్రతినిధులు, యువత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# వీఎంఆర్డీఏలో వైసీపీ కార్యక్రమానికి అనుమతి రద్దు టెన్షన్ టెన్షన్

**విశాఖపట్నం, డిసెంబర్ 22:** వీఎంఆర్డీఏ చిల్డ్రన్స్ ఎరీనాలో వైసీపీ కార్యక్రమానికి అనుమతి ఇవ్వడం వివాదాస్పదంగా మారింది. ఈరోజు (సోమవారం) చిల్డ్రన్స్ ఎరీనాలో వైసీపీలో జాయినింగ్స్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఆ పార్టీ దరఖాస్తు చేసుకుంది. ఇందు కోసం వీఎంఆర్డీఏ అధికారులు కళ్లు మూసుకుని మరీ వైసీపీకి అనుమతి ఇచ్చారు. ఎరీనాలో వైసీపీ కార్యక్రమాన్ని నిర్వహించుకు నేందుకు వారి నుంచి వీఎంఆర్డీఏ రూ.71,300 ఫీజు కూడా కట్టించుకుంది. అయితే చిల్డ్రన్స్ ఎరినాలో పార్టీ కార్యక్రమం నిర్వహించడంపై పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో వీఎంఆర్డీ అధికారులు నాలుక కరుచుకున్న పరిస్థితి.వెంటనే తమ తప్పును తెలుసుకున్న అధికారులు.. చివరి నిమిషంలో అనుమతి లేదని వైసీపీకి తేల్చిచెప్పింది. అంతేకాకుండా ఎవరినీ కూడా లోపలికి రానివ్వకుండా వీఎంఆర్డీఏ సిబ్బంది అడ్డుకుంది. అయితే అప్పటికే వైసీపీ పార్టీ నేతలు, శ్రేణులు వీఎంఆర్డీఏ వద్దకు చేరుకున్నారు. లోపలికి అనుమతించకపోవడంతో గేటు ముందే ఉండిపోయారు. నిన్నటి నుంచి చిల్డ్రన్స్ థియేటర్లో, బయట వైసీపీ ఫ్లెక్సీలు, బ్యానర్లు కడుతున్నప్పుడు అధికారులు కళ్లు మూసుకున్నారనే విమర్శలు వెల్లువెత్తాయి.అయితే తమ దగ్గర రూ.71,300 ఫీజులు తీసుకొని.. ఇప్పుడు అనుమతి లేదనడం ఎంత వరకు న్యాయం అంటూ వైసీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీఎంఆర్డీఏ గేటు వద్ద భారీగా వైసీపీ శ్రేణులు చేరుకున్నారు. దీంతో ఎలాంటి ఘటనలు జరుగకుండా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.



# ఐపీఎస్ అధికారి అమ్మిరెడ్డికి నోటీసులు

**అమరావతి, డిసెంబర్ 22:** ఐపీఎస్ ఆఫీసర్ అమ్మిరెడ్డికి రాష్ట్ర శాసన మండలి సోమవారం నోటిసులు పంపింది(. ఆయన.. గుంటూరు అర్బన్ ఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్న సమయంలో రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్‌ను కించపరిచేలా ట్వీట్ చేశారనే కారణంతో ఈ నోటీసులు ఇస్తున్నట్టు స్పష్టం చేసింది.శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ( మంగళవారం మధ్యాహ్నం సమావేశం కానుంది. అదే సమావేశంలో మధ్యాహ్నం 2:30 గంటలకు ఐపీఎస్ అధికారి అమ్మిరెడ్డి హాజరు కావాలని నోటీసులో పేర్కొంది ప్రివిలేజెస్ కమిటీ.



# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఇస్రో చైర్మన్ నారాయణన్





**తిరుమల, డిసెంబర్ 22:** ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) చైర్మన్ డా. వి. నారాయణన్ ఇవాళ తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. మేజర్ మిషన్లకు ముందు ఇస్రో అధికారులు తిరుమల దర్శనం చేసుకోవడం సంప్రదాయం. ఈసారి డిసెంబర్ 24న జరగబోయే ముఖ్యమైన లాంచ్‌కు శ్రీవారి ఆశీస్సులు కోరుకున్నట్టు తెలుస్తోంది.ఈ నెల 24వ తేదీ ఉదయం 8:54 గంటలకు శ్రీహరికోట నుంచి బాహుబలి రాకెట్ ఎల్‌వీఎం-3 ఎం6 ద్వారా అమెరికాకు చెందిన ఏఎస్‌టీ స్పేస్‌మొబైల్ కంపెనీకి చెందిన బ్లూబర్డ్ బ్లాక్-2 కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని నింగిలోకి ప్రవేశపెట్టనున్నారు. ఇది భారత్ నుంచి ఇప్పటివరకు లో ఎర్త్ ఆర్బిట్ లోకి పంపిన అత్యంత బరువైన కమర్షియల్ కమ్యూనికేషన్ ఉపగ్రహం.ఇది.. దాదాపు 223 చదరపు మీటర్ల భారీ ఫేజ్డ్ అరే ఆంటెన్నాతో కూడినది. ఈ ఉపగ్రహం ద్వారా ప్రపంచవ్యాప్తంగా సాధారణ స్మార్ట్‌ఫోన్లకు నేరుగా 4జీ, 5జీ సిగ్నల్స్ అందించి, మొబైల్ కనెక్టివిటీని బలోపేతం చేస్తుంది. ముఖ్యంగా రిమోట్ ప్రాంతాలు, సముద్రాలు, ఎడారుల్లో కూడా హై-స్పీడ్ ఇంటర్నెట్, వాయిస్ కాల్స్, వీడియో స్ట్రీమింగ్ సాధ్యమవుతుంది.ఇది న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ ద్వారా జరిగే కమర్షియల్ మిషన్. ఇస్రో ఈ ఏడాది ఫుల్ బిజీగా ఉంది. చంద్రయాన్, గగన్‌యాన్ వంటి మిషన్లతో పాటు కమర్షియల్ లాంచ్‌లు కూడా పెరుగుతున్నాయి. ఈ మిషన్ విజయవంతమై భారత్ స్పేస్ సెక్టార్‌లో మరింత బలోపేతం అవుతుందని అంచనా.

# వైసీపీకి మరో షాక్ వివాదాస్పద ఫ్లెక్సీపై కేసు నమోదు

**ఏలూరు జిల్లా, డిసెంబర్ 22:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా జిల్లాలో వైసీపీ నేతలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ వివాదాస్పదంగా మారింది. రెచ్చగొట్టే వ్యాఖ్యలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంపై గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి. దీనిపై వెంటనే చర్యలు తీసుకున్న పోలీసులు వైసీపీకి చెందిన పలువురు నేతలపై కేసు నమోదు చేశారు. ద్వారకాతిరుమల మండలం రామసింగవరంలో మాజీ సీఎం వైఎస్ జగన్ బర్త్‌డే సందర్భంగా వైసీపీకి చెందిన కొందరు వ్యక్తులు రెచ్చగొట్టే వ్యాఖ్యలతో ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు.ఫ్లెక్సీలో అభ్యంతరకర వ్యాఖ్యలు ఉండటంతో దాన్ని తీసివేయాలని స్థానికులు కోరారు. అయితే వైసీపీకి చెందిన నేతలు ఫ్లెక్సీని తీయకపోవడమే కాకుండా బెదిరింపులకు దిగినట్లు తెలుస్తోంది. ఈ విషయంపై స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. స్థానికుల ఫిర్యాదుతో వైసీపీకి చెందిన ఏడుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఫ్లెక్సీ వివాదంపై పోలీసుల విచారణ కొనసాగుతోంది. అంతేకాకుండా గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు.కాగా.. తమ అధినేత పుట్టిన రోజు సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ శ్రేణులు బీభత్సం సృష్టించారు. వివాదాస్పద వ్యాఖ్యలతో ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడంతో పాటు, మూగజీవాలను బలి ఇచ్చి వాటి రక్తంతో జగన్ ఫ్లెక్సీలకు అభిషేకాలు చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. 2029లో రప్పా రప్పా అని.. మ్యాజిక్ ఫిగర్ దాటిన వెంటనే గంగమ్మ జాతరే అంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా రోడ్లపై అరపులు, కేకలతో భయానక వాతావరణం సృష్టించారు.



# వాజ్‌పేయి గురించి నేటి యువత తెలుసుకోవాలి

**పశ్చిమగోదావరి, డిసెంబర్ 22:** భీమవరం అంటే పల్లెటూరి ఆప్యాయత ఉన్న పట్టణమని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. (సోమవారం) ఉండి బైపాస్ రోడ్డు వద్ద మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని కేంద్రమంత్రి ఆవిష్కరించారు. ఈ సందరరేగా కేంద్రమంత్రి మాట్లాడుతూ.. వాజ్‌పేయి విగ్రహ ఆవిష్కరణ తన పూర్వజన్మ సుక ృతమన్నారు. ఏ దేశానికి వెళ్ళినా తాము భారతదేశం నుంచి వచ్చామని అంటే సెల్యూట్ చేసే పరిస్థితి ఉందన్నారు. నేటి యువతరం వాజ్‌పేయి గురించి తెలుసుకోవలసిన అవసరం ఉందని తెలిపారు.ఒక్క ఓటుతో పదవి పోతుంటే ప్రజాస్వామ్యంగా బ్రతకాలని పార్లమెంటులో చెప్పిన వ్యక్తి వాజ్‌పేయి అని అన్నారు. మన హైవేలను నాలుగు లైన్ల స్వర? చుతుర్భుజిగా మార్చిన ప్రధాని వాజ్‌పేయి అని చెప్పుకొచ్చారు. వాజ్‌పేయి నార్త్ ఈస్ట్ అభివ ృద్ధి చెందాలని మొట్టమొదటగా మినిస్ట్రీ పెట్టారని గుర్తు చేశారు. 25న వాజ్‌పేయి 101 జయంతి సందరరేగా విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విగ్రహావిష్కరణ చేస్తున్నారని తెలిపారు. ఎన్డీఏ ఎలైన్స్ అంటే పెద్ద పార్టీ అయినా చిన్న పార్టీ అయినా సముచిత స్థానం ఇచ్చిన వ్యక్తి వాజ్‌పేయి అని అన్నారు. గతంలో ఐదు సంవత్సరాలు పళ ృ వచ్చే విధంగా చెట్టును పెంచితే, చెట్టును నరికేసే కసాయి వచ్చిన పరిస్థితి వచ్చిందని పరోక్షంగా జగన్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు అని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.కాగా.. భీమవరంలో అటల్ - మోదీ సుపరిపాలన బైక్ ర్యాలీ నిర్వహించారు. విస్సాకొడేరు వంతెన వద్ద నుండి ఉండి బైపాస్ రోడ్డు వరకూ బైక్ ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు మాధవ్, డిప్యూటీ స్పీకర్ రఘురామక ృష?రాజు, పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు పాల్గొన్నారు.



# ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిటిషన్ మీద సానుకూలంగా స్పందించిన ఢిల్లీ హైకోర్టు

**ఢిల్లీ, డిసెంబర్ 22:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్.. తన వ్యక్తిగత హక్కులు, గౌరవానికి భంగం కలగకుండా చూడాలని కోరుతూ ఢిల్లీ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ మీద ఇవాళ విచారణ జరిగింది. తన అనుమతి లేకుండా తన పేరు, చిత్రం, గొంతు, ఇంకా వ్యక్తిత్వానికి సంబంధించిన అంశాలను వాణిజ్య ప్రయోజనాల కోసం వాడుకోకుండా నిరోధించాలని పవన్ ఈ పిటిషన్‌లో కోరారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ మన్మీత్ ప్రీతం సింగ్ అరోరా ధర్మాసనం నేడు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ తరఫున ప్రముఖ సీనియర్ న్యాయవాది జె. సాయి దీపక్ వాదనలు వినిపించారు.సోషల్ మీడియా వేదికలు, ఈ-కామర్స్ సైట్లు, ఇతర ప్లాట్‌ఫారమ్‌లలో తన ప్రతిష్టను దిగజార్చేలా లేదా తన అనుమతి లేకుండా తన ఇమేజ్‌ను వాడుకుంటున్నారని పిటిషనర్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఒక కీలక రాజ్యాంగ పదవిలో ఉన్నందున, తన వ్యక్తిత్వానికి భంగం వాటిల్లడం వల్ల తన ప్రజా జీవితంపై ప్రభావం పడుతుందని పవన్ కళ్యాణ్ తన పిటిషన్ లో కోర్టుకు వివరించారు.దీంతో.. 2021 ఐటీ నిబంధనల ప్రకారం, అభ్యంతరకర కంటెంట్‌పై చర్యలు తీసుకోవాలని కోర్టు సంబంధిత సంస్థలను ఆదేశించింది. పవన్ కళ్యాణ్ దాఖలు చేసిన ఈ పిటిషన్‌పై కోర్టు స్పందిస్తూ, సంబంధిత సోషల్ మీడి యా సంస్థలు, ఈ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లకు నోటీసు లు జారీ చేసింది. పవన్ కళ్యాణ్ ప్రమేయం లేకుండా ఆయన ఇమేజ్‌ను వాడుతున్న లింకులను తొలగించాలని కూడా కోర్టు సూచిం చినట్లు సమాచారం.ఒక ప్రముఖ వ్యక్తికి సంబంధించి వారి పేరు, గొంతు, సంతకం లేదా ముఖచిత్రాన్ని వారి అనుమతి లేకుండా ఇతరులు వాణిజ్యపరంగా వాడుకోకుండా ఉండే హక్కు నే 'పర్సనాలిటీ రైట్స్' అంటారు. గతంలో అమితాబ్ బచ్చన్, రజనీకాంత్ వంటి అగ్ర నటులు కూడా ఇటువంటి హక్కుల కోసం కోర్టులను ఆశ్రయించి సానుకూల ఉత్తర్వులు పొందారు.



# మేం అలా చేస్తే మీరు రోడ్డు మీద తిరుగుతారా

**ప్రకాశం, డిసెంబర్ 22 :** మాజీ సీఎం జగన్ పుట్టిన రోజు సందరరేగా రెచ్చగొట్టే వ్యాఖ్యలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంపై హోంమంత్రి వంగలపూడి అనిత స్పందిస్తూ.. వైసీపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ బాధ్యతారహితమైన ప్రతిపక్షంగా తయారైందని వ్యాఖ్యలు చేశారు. చిన్నపిల్లలతో రప్పా రప్పా అంటూ ఫ్లెక్సీలు పెట్టిస్తున్నారని మండిపడ్డారు. మేక తలలు నరికి రక్తాభిషేకాలు చేయిస్తూ నేర ప్రవ ృత్తిని పెంపొందిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లా అండ్ ఆర్డర్ కాపాడడం పోలీసులకు ఒక ఎత్తైతే... రౌడీ మూకలను కంట్రోల్ చేయటం సవాలుగా మారిందని అన్నారు.పీపీపీ విధానంలో భాగస్వామ్యమైన వారిని అరెస్టు చేస్తామని జగన్ మాట్లాడటం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. గత ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పారని... రాబోయే ఎన్నికల్లో కూడా వైసీపీకి బుద్ధి చెప్తారని స్పష్టం చేశారు. గతంలో గంజాయి హబ్‌గా ఉన్న ఏపీని గంజాయి రహితంగా మార్చేందుకు ఈగల్ టీం ఏర్పాటు చేశామని తెలిపారు. గంజాయి వద్దని గత ప్రభుత్వంలో ఏ ఒక్క కార్యక్రమానికైనా జగన్ హాజరయ్యారా అని ప్రశ్నించారు. గంజాయి సాగుని జీరోకు తీసుకువచ్చామని తెలపారు. ఎవరైనా గంజాయి రవాణా చేసినా పట్టుకుని కేసులు పెడుతున్నా మన్నారు. రౌడీమూకల ఆటలు కూడా కట్టడి చేస్తామని వెల్లడించారు.వైసీపీ నాయకులు ఎవరిపైనా తాము కక్షలు పెట్టుకోలేదని.. తాము కక్ష సాధిం పుకు పాల్పడితే వైసీపీ నాయకులు రోడ్డుపై తిరుగుతారా అని నిలదీశారు. బాధ్యతాయుతంగా పని చేస్తున్నామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఒక్క పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం కూడా ఇవ్వలేదనిహోంమంత్రి అనిత వ్యాఖ్యలు చేశారు.



# వైసీపీలో మరో సంక్షోభం వరుస రాజీనామాల కలకలం

**పల్నాడు జిల్లా, డిసెంబరు22 :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఊహించని షాక్ తగిలింది. ఎన్నో రోజులుగా అంతర్గతంగా కొనసాగుతున్న వర్గ విభేదాలు ఇప్పుడు బహిరంగంగా బయట పడటంతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. సత్తెనపల్లి నియోజకవర్గంలో పార్టీ కీలక నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ పదవుల్లో ఉన్న నేతలు ఒకరి తర్వాత ఒకరు రాజీనామాలు చేయడంతో వైసీపీలో తీవ్ర కలకలం నెలకొంది.ఈ పరిణామాలకు కేంద్రబిందువుగా సత్తెనపల్లి ఇన్‌చార్జి గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి వ్యవహారం మారినట్లు సమాచారం. మాజీ మంత్రి, వైసీపీ అగ్రనేత అంబటి రాంబాబు వర్గాన్ని పూర్తిగా పక్కన పెట్టి, పార్టీని ఏకపక్షంగా నడుపుతున్నారని ఆరోపిస్తూ పలువురు నేతలు బహిరంగంగా నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ అసంత ృప్తి చివరికి రాజీనామాల రూపంలో ఒక్కసారిగా బయటపడింది.సత్తెనపల్లి రాజకీయాల్లో అంబటి రాంబాబు వర్గానికి గణనీయమైన పట్టుందని ఆయన వర్గం చెబుతోంది. గతంలో వైసీపీని బలోపేతం చేసిన తమ వర్గాన్ని ప్రస్తుతం పూర్తిగా పక్కన పెట్టారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పార్టీ నిర?యాల్లో తమను సంప్రదించడం లేదని, స్థానిక కార్యకర్తలకు న్యాయం జరగడం లేదని, కేవలం ఒక వర్గానికే ప్రాధాన్యం ఇస్తున్నారని అసంత ృప్త నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి నాయకత్వం ఏకపక్షంగా మారిందని, పార్టీ శ్రేణుల్లో సమన్వయం లేకుండా పోయిందని విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా మండల, గ్రామస్థాయి నాయకులను పూర్తిగా విస్మరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.ఈ అంతర్గత విభేదాలకు పరాకాష్టగా వరుస రాజీనామాలు చోటుచేసుకున్నాయి. వైసీపీ సత్తెనపల్లి మండల అధ్యక్షుడిగా ఉన్న రావిపాటి పురుషోత్తం తన పదవికి రాజీనామా చేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్టీ నిర్మాణంలో కీలక పాత్ర పోషించే మండల అధ్యక్షుడే తప్పుకోవడం తీవ్రతను స్పష్టంగా చూపిస్తోంది.రాజీనామాలతో పెద్ద దెబ్బ.అలాగే, సత్తెనపల్లి జెడ్పీటీసీ సభ్యురాలు నాగేశ్వరమ్మ కూడా తన పదవికి రాజీనామా చేశారు. జిల్లా స్థాయి ప్రజాప్రతినిధి రాజీనామా చేయడం పార్టీకి పెద్ద దెబ్బగా మారింది. కేవలం స్థానిక నేతలే కాకుండా, రాష్ట్రస్థాయి పదవుల్లో ఉన్నవారు కూడా రాజీనామాలు చేయడం పార్టీకి మరింత ఇబ్బందికరంగా మారింది. వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చిలకా జయపాల్ తన పదవికి రాజీనామా చేయడం సంచలనంగా మారింది.రాజుపాలెం మండలానికి చెందిన ఎంపీపీ తెలుకుట్ల రాజేశ్వరి రాజీనామా చేయడం కూడా రాజకీయంగా కీలకంగా మారింది. మండల పరిషత్ అధ్యక్ష పదవి నుంచి తప్పుకోవడంతో మండల స్థాయిలో పార్టీ బలం దెబ్బతినే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. రాజుపాలెం మండలంలో గ్రామస్థాయి నాయకత్వం కూడా కుదేలవుతోంది. ఉప్పలపాడు ఎంపీటీసీ సభ్యుడు భద్రరెడ్డి రాజీనామా చేయగా, గణపవరం-1 ఎంపీటీసీ మంచు నందనం కూడా తన పదవికి రాజీనామా చేశారు. ఈ విషయం గ్రామస్థాయి ఫ్యాన్ పార్టీ కార్యకర్తల్లో తీవ్ర నిరాశను కలిగిస్తోంది.



# సైబర్ క్రైం సీఐకే సైబరాసురుల టోకరా టీటీడీ దర్శనం పేరిట రూ.1.62 లక్షలు కాజేత

**తిరుమల:** సైబర్ మోసాలపై దర్యాప్తు చేస్తున్న పోలీస్ ఇన్‌స్పెక్టర్‌కే సైబర్ నేరస్థులు టోకరా వేశారు. తిరుపతిలో దర్శనం, వసతి కోసం ఏర్పాట్లు చేయడానికని చెప్పి రూ.1.62 లక్షలు వసూలు చేశారు. రాచకొండ సైబర్ క్రైం పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు వివరాల ప్రకారం, ఇదే స్టేషన్‌లో పని చేస్తున్న ఇన్‌స్పెక్టర్‌కు నవంబర్ 16న గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేశాడు. తాను రిటైర్డ్ అదనపు ఎస్పీ నరసింహా రెడ్డినని తనకు తాను పరిచయం చేసుకున్నాడు. తన కుమారుడు లోకేశ్ బ్యాంకు ఖాతా ఫ్రీజ్ అయ్యిందని, దాన్ని డీఫ్రీజ్ చేయాలని కోరాడు. లోకేశ్ స్టేషన్‌కు వచ్చి వివరాలు ఇస్తే పరిశీలిస్తానని ఇన్‌స్పెక్టర్ చెప్పారు. ఈ సాయం చేస్తే మీరు ఎప్పు డైనా తిరుమలకు వచ్చి ఒక్క ఫోన్ చేస్తే చాలు దర్శనం, వసతి అన్ని ఏర్పాట్లు తాను చూసుకుంటానని నమ్మించాడు. ఇదే విష యాన్ని మాటల సందర్భంలో ఇన్‌స్పెక్టర్ మ్యూజిక్ టీచర్ అయిన తన భార్యకు చెప్పారు.డబ్బులు చెల్లించినా - టికెట్లు లేవు : ఆ తర్వాత కొన్ని రోజులకు తన భార్య అడిగిందని తిరుమలలో జరిగే నాదనీరా జనంలో పాల్గొనేందుకు సహాయం చేయాలని నరసింహారెడ్డి అని పరిచయం చేసుకున్న వ్యక్తికి సదరు ఇన్‌స్పె క్టర్ ఫోన్ చేశారు. మీకు ఏ రోజు వీలవుతుందని అడిగి మరీ డిసెంబరు 21వ తేదీని ఖరారు చేశాడు. దాంతో పాటు తిరుమ లలో దర్శనం, వసతి ఏర్పాట్లు కూడా చేయాలని అడగడంతో సరేనన్నాడు. ప్రొటోకాల్ దర్శనం, వసతికి ఏర్పాట్లు పూర్తయ్యా యని రూ.1.62 లక్షలు ఇవ్వాలని అడిగాడు. ఇన్‌స్పెక్టర్ వెంటనే ఆ డబ్బును చెల్లించారు. దానికి సంబం ధించిన టికెట్లు పంపించమంటే ఇదిగో అదిగో అంటూ వాయి దాలు వేస్తూ తప్పించుకోవడం ప్రారంభించాడు. అనుమానం వచ్చిన ఇన్‌స్పెక్టర్ తిరుమలలోని తన బ్యాచ్‌కు చెందిన పోలీస్ అధికారులను విచారించగా, తితిదేలో రిటైర్డ్ అదనపు ఎస్పీ నరసింహారెడ్డి పేరుతో ఎవరూ లేరని తెలియడంతో పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.తమ యాప్‌లను అప్‌డేట్ చేయాలంటూ : గూగుల్ క్రోమ్ బ్రౌజర్ లోపాలు, వాట్సప్ ఖాతా టేకోవర్ వంటి పద్ధతుల ద్వారా సైబర్ నేరగాళ్లు ప్రజల్ని లక్ష్యంగా చేసుకొంటున్నట్లు అధికారులు తెలిపారు.



# మహారాష్ట్ర స్థానిక ఎన్నికల్లో కూటమికి భారీ విజయం




**మహారాష్ట్ర :** మహారాష్ట్రలో నిన్న ఆదివారం జరిగిన ఎన్నికల్లో మహాయుతి కూటమి(బీజేపీ, శివసేన,ఎన్‌సీపీ) 288 మున్సిపల్ కౌన్సిల్స్, నగర పంచాయతీలకు జరిగిన పోటీలో కూటమి 207 స్థానిక సంస్థల అధ్యక్ష పదవులు గెల్చుకుంది. అంటే దాదాపు 70 శాతం విజయాన్ని కైవసం చేసుకుంది. మహావికాస్ అఘాడియా (ఎంవిఏ, కాంగ్రెస్, శివసేన ఎన్సీపీ శరత్ పవార్) సమిష్టిగా పోరాడినా 44 స్థానాలకే పరిమితం అయ్యింది. కూటమి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని నగర పంచాయతీలలో పట్టు నిరూపించుకుంది. రాబోయే అసెంబ్లీ లేదా ఇతర ప్రధాన ఎన్నికలకు ముందు ఈ మున్సిపల్ కౌన్సిల్ ఫలితాలు ఒక సెమీ ఫైనల్ లాంటివి అంటారు.బీజేపీ 117 మున్సిపల్ అధ్యక్ష పదవులు గెల్చుకుంటే, శివసేన 53, ఎన్సీపీ 37 పదవులు గెల్చుకున్నాయి. కాంగ్రెస్ 28, ఎన్సీపీ() 7,శివసేన () 9 స్థానాలను గెల్చుకుంది. ఎన్నికల సంఘంలోని నమోదైన పార్టీలు 4 స్థానాలు గెలుచుకోగా, 23 మున్సిపల్ అధ్యక్ష స్థానాలు గుర్తింపు లేని రిజిస్టర్డ్ పార్టీలకు దక్కాయి. 5 స్థానాలను స్వతంత్ర అభ్యర్థులు గెల్చుకున్నారు. ఇంత గొప్ప ఘన విజయాన్ని అందించిన మహారాష్ట్ర ఓటరు మహాశయులకు ప్రధాని నరేంద్ర మోదీ ట్విట్టర్ వేదికగా కృతజ్ఞతలు తెలిపారు.

# భారత్ హిందూ దేశం రాజ్యాంగ ఆమోదం అవసరం లేదు



**కోల్‌కతా :** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశం ఇప్పటికే హిందూ దేశమని . దానికి రాజ్యాంగ ఆమోదం అవసరం లేదని వ్యాఖ్యానించారు. కోల్‌కతాలో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రసంగిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'సూర్యుడు తూర్పున ఉదయిస్తాడు.. దీనికి రాజ్యాంగం నుంచి ప్రత్యేకంగా ఆమోదం అవసరమా? భారత్ హిందూ దేశం అన్నది కూడా అలాంటి సత్యమే. హిందుత్వ భావజాలాన్ని విశ్వసించే ఆర్ఎస్ఎస్.. భారతదేశాన్ని హిందూ దేశంగా మార్చడానికి పార్లమెంటు చట్టాన్ని సవరించాలా..? వద్దా..? అనే దాని గురించి పట్టించుకోదు. ఎందుకంటే మేము హిందువులం. మన దేశం హిందూ దేశం. రాజ్యాంగ పీఠికలో ఆ పదాన్ని చేర్చినా, చేర్చకపోయినా మాకు అభ్యంతరం లేదు. భారతదేశాన్ని మాతృభూమిగా భావించి, భారతీయ సంస్కృతిని గౌరవించి, ఇక్కడి పూర్వీకుల వారసత్వాన్ని గౌరవించే వ్యక్తి ఉన్నంత వరకూ భారత్ హిందూ దేశంగానే ఉంటుంది. ఎందుకంటే హిందుస్థాన్ అనేది పుట్టుకతోనే హిందూ దేశం. ఇది సత్యం' అని వ్యాఖ్యానించారు.

# బీజేపీకి విరాళంగా రూ.6654 కోట్లు 68 శాతం పెరిగిన డొనేషన్లు




**న్యూఢిల్లీ:** భారతీయ జనతా పార్టీకి గత ఆర్థిక సంవత్సరంలో భారీ మొత్తం విరాళాలుఅందాయి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.6654 కోట్లు ఆ పార్టీకి విరాళంగా అందినట్లు తెలుస్తోంది. సభ్యత్వం రికార్డుల ఆధారంగా ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బీజేపీ నిలిచింది. లోక్‌సభ ఎన్నికలు జరిగిన సంవత్సరంలో ఆ పార్టీకి గత ఏడాదితో పోలిస్తే 68 శాతం విరాళాలు పెరిగినట్లు ఎన్నికల సంఘం రిపోర్టులో తెలిసింది. డిసెంబర్ 8వ తేదీన ఆ నివేదికను సమర్పించారు. ప్రస్తుతం ఈసీ వెబ్‌సైట్‌లో ఆ రిపోర్టు ఉన్నది. 20 వేల కన్నా ఎక్కువ విరాళం అందుకున్న పార్టీ వివరాలు మాత్రమే ఆ వెబ్‌సైట్‌లో వెల్లడించారు.ఆ నివేదిక ప్రకారం ఏప్రిల్ 1, 2024 నుంచి మార్చి 30, 2025 వరకు విరాళాలు ముట్టినట్లు తెలుస్తోంది. ఈ సమయంలోనే దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికలతో పాటు అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, ఏపీ, ఒడిశా, జమ్మూకశ్మీర్, హర్యానా, జార?ండ్,మహారాష్ట్ర, ఢిల్లీ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించారు. 2023-2024 ఆర్థిక సంవత్సరంలో బీజేపీకి 3967 కోట్లు విరాళంగా అందాయి. అయితే ఈసారి మాత్రం ఆ విరాళాలు 68 శాతం పెరిగినట్లు రిపోర్టులో తెలిపారు. బీజేపీకి వచ్చిన డోనేషన్లలో సుమారు 40 శాతం విరాళాలు ఎలక్టోరల్ ట్రస్టుల నుంచి వచ్చినట్లు తేల్చారు. ప్రూడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్ 2180 కోట్ల విరాళం అందజేయగా, ప్రోగ్రెసివ్ ఎలక్టోరల్ ట్రస్ట్ 757 కోట్లు, న్యూ డెమోక్రాటిక్ ఎలక్టోరల్ ట్రస్టు 150 కోట్లు డోనేట్ చేశాయి. ఇక ఇతర ట్రస్టుల నుంచి సుమారు 3112.5 కోట్లు బీజేపీకి విరాళంగా వచ్చినట్లు తెలిసింది.సీరం ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ ఇండియా సుమారు వంద కోట్లు విరాళం ఇచ్చింది. రుంగ్తా సన్స్ ప్రైవేటు సంస్థ 95 కోట్లు, వేదాంత 67 కోట్లు, మాక్రోటెక్ డెవలపర్స్ 65 కోట్ల, బజాజ్ గ్రూపు కంపెనీలు 65 క్ట్లోల, డిరైవ్ ఇన్వెస్టిమెంట్స్ సుమారు 50 కోట్లు విరాళం ఇచ్చాయి. మలాబార్ గోల్డ్ 10 కోట్లు, కళ్యాణ్ జ్యులర్స్ 15 కోట్లు, హీరో గ్రూపు 23 కోట్లు, దిలీప్ బిల్డ్‌ఐకాన్ గ్రూపు 29 కోట్లు, ఐటీసీ లిమిటెడ్ 35 కోట్లు, వేవ్ ఇండస్ట్రీస్ 6 కోట్లు, జిరోదా ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ 1.5 కోట్లు విరాళం అందజేశాయి.

# దో నమోనే యోగి ఆదిత్యనాథ్ వర్సెస్ అఖిలేశ్ యాదవ్



**లక్నో:** యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ చేసిన వ్యాఖ్యలకు సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ కౌంటర్ ఇచ్చారు. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో కొడైన్ దగ్గు మందుపై వేసిన ఓ ప్రశ్నకు ఇవాళ సీఎం యోగి ఆదిత్యనాథ్ బదులిస్తూ దేశంలో ఇద్దరు నమోనా వ్యక్తులు ఉన్నా రని, ఒకరు ఢిల్లీ, ఒకరు లక్నోలో ఉన్న ట్లు పేర్కొన్నారు. ఆ ఇద్దరూ చర్చలు జరుగుతున్న సమయంలో దేశం విడిచి వెళ్తారని యోగి ఆరోపించారు. ఆయన తన వ్యాఖ్యల్లో పరోక్షంగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, అఖిలేశ్ యాదవ్‌ను ఉద్దేశించినట్లుగా ఉన్నది..విధానసభలో సీఎం యోగి చేసిన వ్యాఖ్యలకు సమాజ్‌వాదీ నేత అఖిలేశ్ తన ఎక్స్ అకౌంట్‌లో కౌంటర్ ఇచ్చారు. సీఎం యోగి వ్యాఖ్యలను తిప్పికొట్టారు. బీజేపీలో అంతర్గతంగా సమస్యలు ఉన్నాయని, లక్నోలో ఉన్న యోగి, ఢిల్లీలో ఉన్న ప్రధాని మోదీ మధ్య సఖ్యత సరిగా లేదని, ఆ విషయాన్ని సీఎం యోగి తన వ్యాఖ్యల్లో చెప్పినట్లు అఖిలేశ్ ఆరోపించారు. వందల కోట్ల దగ్గుమందు వ్యాపారం జరిగిందని, వందల సంఖ్యలో చిన్నారులు ప్రాణాలు కోల్పోయినట్లు సమాజ్‌వాదీ పార్టీ ఆరోపించింది. అయితే ఆ ఆరోపణలను బీజేపీ కొట్టిపారేసింది.

# శాంతి బిల్లుకు రాష్ట్రపతి ఆమోద ముద్ర



అణు రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని అనుమతించే సస్టెయినబుల్ హార్నెసింగ్ అండ్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ న్యూక్లియర్ ఎనర్జీ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియాబిల్లును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. 'శాంతి' బిల్లుకు ఇటీవల రాష్ట్రపతి ఆమోద ముద్ర వేశారని కేంద్రం తాజాగా ఓ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ బిల్లు పౌర అణు రంగాన్ని నియంత్రించే ప్రస్తుత చట్టాలన్నింటినీ విలీనం చేయడం సహా ప్రైవేట్ భాగస్వామ్యానికి మార్గం సుగమం చేయనుంది. దీంతో దేశంలో అణు అభివృద్ధికి అడ్డంకిగా ఉన్నాయని కేంద్రం భావిస్తోన్న 1962 నాటి అణుశక్తి చట్టం, 2010 నాటి అణు బాధ్యత సంబంధిత చట్టాలు రద్దయాయి.కొత్త చట్టం ప్రకారం.. ప్రైవేట్ కంపెనీలుసహా జాయింట్ వెంచర్లు ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా నూతన అణు విద్యుత్ ప్లాంట్లను నిర్మించవచ్చు. అంతేకాకుండా వాటిని నిర్వహించుకునే వెసులుబాటు సహా సొంతం చేసుకునే లేదా తొలగించే అవకాశం కూడా ఉంటుంది. అయితే.. వ్యూహాత్మక, సున్నితమైన కార్యకలాపాలు మాత్రం రాష్ట్ర నియంత్రణలోనే ఉంటాయనే విషయాన్ని ఈ బిల్లు స్పష్టం చేస్తుంది. యురేనియం, థోరియం() వంటి తవ్వకాలు, ఐసోటోపిక్ విభజన, పునరుత్పాదక ఇంధనాలు, అధిక స్థాయి రేడియోధార్మిక వ్యర్థాల నిర్వహణ, భారీ నీటి ఉత్పత్తిని కేంద్ర ప్రభుత్వం లేదా ప్రభుత్వ యాజమాన్య సంస్థలు నిర్వహిస్తాయి. ఈ శాంతి బిల్లు అమలు దేశ పౌర అణు వ్యవస్థలో కీలక భూమిక పోషించనుంది. ప్రభుత్వం.. అణు ఇంధనానికి సంబంధించిన కీలక అంశాలను నియంత్రిస్తూనే విద్యుత్ ఉత్పత్తికి ప్రైవేట్ భాగస్వామ్యం కల్పించేందుకు వీలుంటుంది. ఈ బిల్లు ద్వారా.. ప్రైవేట్ రంగాలు సహా యువతకు అనేక అవకాశాలు కల్పిస్తాయని ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ చెప్పిన విషయం తెలిసిందే. భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు, నవకల్పనల మార్గంలో ముందడుగు వేసేంద కు, నిర్మాణాలు చేపట్టేందుకూ అత్యంత అనుకూలమని కూడా అన్నారు మోదీ.

# మావోయిస్టులకు మరో భారీ దెబ్బ



**రాయ్‌పూర్, డిసెంబర్ 22:** ఆపరేషన్ కగార్‌తో కకావికలమైన మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. సుక్మా జిల్లాలోని మావోయిస్టుల ఆయుధ కర్మాగారాన్ని భద్రతా బలగాలు, పోలీసులు సంయుక్తంగా ధ్వంసం చేశాయి. తద్వారా అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కుట్రను అవి భగ్నం చేశాయి. సుక్మా జిల్లా మీనాగట్టా అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలతోపాటు పోలీసులు కూంబింగ్ చేపట్టాయి. ఈ సందర్భంగా మావోయిస్టులు అక్రమంగా నిర్వహిస్తున్న ఆయుధ తయారీ కేంద్రాన్ని అవి గుర్తించాయి. అందులోని భారీ ఆయుధాలు, సింగిల్ షాట్ రైఫిల్స్, డిటోనేటర్లు, భారీ పేలుడు పదార్థాలను పెద్ద ఎత్తున స్వాధీనం చేసుకున్నాయి. అలాగే భద్రతా దళాలే లక్ష్యంగా బాంబుల తయారీకి సంబంధించిన మెటీరియల్‌ను సైతం భద్రతా బలగాలు, పోలీసులు పేల్చేశారు. 2026, మార్చి మాసంతానికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించాలనే లక్ష్యంతో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందుకోసం మావోయిస్టుల ప్రాబల్యం అధికంగా ఉన్న ఛత్తీస్‌గఢ్ అటవీ ప్రాంతంలో కేంద్ర భద్రతా బలగాలతోపాటు ఆ రాష్ట్ర పోలీసులు సంయుక్తంగా కూబింగ్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జరుగుతోన్న వరుస ఎన్‌కౌంటర్లలో వందలాది మంది మావోయిస్టులు మరణించారు. అలాగే వందల సంఖ్యలో మావోయిస్టులను భద్రతా బలగాలు అరెస్ట్ చేశాయి. ఇక జార?ండ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర ప్రభుత్వాల ఎదుట పలువురు మావోయిస్టులు లొంగిపోయారు. వారికి రివార్డు అందజేసి.. జన జీవన స్రవంతిలో కలవాలని ప్రభుత్వాలు సూచిస్తున్నాయి.

# ఎస్ఐఆర్ పేరుతో ప్రజాస్వామ్యంపై దాడి ఈసీపై మమతా బెనర్జీ తీవ్ర విమర్శలు




**పశ్చిమ బెంగాల్ :** 1.5 కోట్ల ఓటర్ల పేర్లు తొలగించే యత్నం? బీజేపీ లక్ష్యం పశ్చిమ బెంగాల్ లో దాదాపు 1.5 కోట్ల మంది ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించడమేనని మమతా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసే ప్రయత్నమని విమర్శించారు. ఓటు హక్కును లాక్కోవడం అంటే ప్రజల స్వరం నొక్కివేయడమేని ఆమె అన్నారు. అసోంలో ఎన్నికలు ఉన్నప్పటికీ అక్కడ ఎందుకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహించలేదని మమతా ప్రశ్నించారు. ఎన్నికలు జరిగే అసోంలో ఎస్ఐఆర్ అవసరం లేదంటారా? మరి బంగాల్?లో మాత్రమే ఎందుకు తొందర? అని ఈసీ తీరుపై ఆమె అనుమానం వ్యక్తం చేశారు.బయట నుంచి ప్రజలను తీసుకొస్తున్నారా?బీజేపీ రాష్ట్రంలోకి బయట రాష్ట్రాల నుంచి ప్రజలను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తోందని మమతా ఆరోపించారు. "నిన్న బర్ధ్వాన్‌లో బీహార్ రిజిస్ట్రేషన్ ఉన్న 50 మోటార్ బైకులు డెలివరీ అవుతుండటం నేను చూశాను. ఎన్నికల కోసం బయటి నుంచి జనాలను ఇక్కడికి తీసుకురావాలని చూస్తున్నారు" అని ఆమె అన్నారు. ఎస్ఐఆర్ విచారణల కోసం నియమించిన కేంద్ర అధికారులపై కూడా మమతా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. స్థానిక భాషపై అవగాహన లేని వారిని మైక్రో అబ్జర్వర్లుగా నియమించడం సరికాదని, వారు రెండో దశ ధ ృవీకరణ ప్రక్రియ నిర్వహించడానికి అనర్హులని అన్నారు.బీఎల్ఏలకు మమతా సూచనలు రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం ఇవ్వకుండా పరిశీలకులను నియమించడం కూడా ప్రజాస్వామ్య విరుద్ధమని వ్యాఖ్యానించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో అప్రమత్తంగా వ్యవహరించాలని టీఎంసీ బూత్ లెవల్ ఏజెంట్లకు మమతా సూచించారు. అందరు బీఎల్ఏలు ఎమ్మెల్యేలు, కౌన్సిలర్లు, బ్లాక్ అధ్యక్షులతో సంప్రదింపులు జరపాలని, ఏ చిన్న తప్పిదం జరిగినా వెంటనే పార్టీకి తెలియజేయాలని ఆదేశించారు మమతా బెనర్జీ.మరోవైపు, బంగాల్?లో ఎన్నికల సంఘం 58 లక్షల ఓట్లనుస ఇటీవల తొలగించింది. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అక్కడ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ముసాయిదా ఓటరు జాబితాను ఈసీ అధికారులు విడుదల చేశారు. పేర్లు తొలగించిన ఓటర్లలో 24 లక్షల మంది మరణించారని, మరో 19 లక్షల మంది ఇతర ప్రాంతాల్లో స్థిరపడ్డారని, 12 లక్షల మంది తప్పిపోయారని, 1.38 లక్షల మంది నకిలీ ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఇతర కారణాలతో మరో 57 వేల మంది పేర్లను తొలగించినట్లు తెలిపారు.వచ్చే శాసనసభ ఎన్నికల ద ృష్ట్యా రాష్ట్రంలో సర్ పనులను నవంబరు 4న ప్రారంభించారు. ఈ పనులకు మొదట నెల మాత్రమే గడువు విధించగా తర్వాత వారం రోజులు, మరోసారి 3 రోజులు గడువును పొడిగించారు. ఈ మేరకు ఇటీవల పనులు ముగిశాయి. ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేయడంతో నేటినుంచి జనవరి 17 వరకు వీటిలో మార్పులు, చేర్పులు, అభ్యంతరాలు తెలపడానికి ఓటర్లకు అవకాశం ఇవ్వనున్నారు. తుది ఓటర్ల జాబితాను ఫిబ్రవరి 2026లో ప్రచురిస్తారు.

# భయపడి కాదు అందుకే దేశం వీడి వచ్చా



**బంగ్లాదేశ్ :** బంగ్లాదేశ్‌లో ప్రస్తుత పరిస్థితులు అత్యంత దారుణంగా ఉన్నాయని.. దేశంలో హింస సర్వసాధారణ విషయంగా మారిపోయిందని ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా మండిపడ్డారు. మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని మధ్యంతర ప్రభుత్వం.. దేశంలో శాంతిభద్రతలను కాపాడటంలో పూర్తిగా విఫలమైందని, అల్లర్లను అదుపు చేయలేని నిస్సహాయ స్థితిలో ఉందని ఆమె ధ్వజమెత్తారు. ముఖ్యంగా ఆమె ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఈ మెయిల్ ఇంటర్వ్యూలో.. ఆమె బంగ్లాదేశ్ ప్రస్తుత స్థితిగతులపై విస్తుపోయే విషయాలను వెల్లడించారు. అలాగే తాను దేశం ఎందుకు వీడారో కూడా క్లారిటీగా చెప్పేశారు.జులైలో జరిగిన ఆందోళనల్లో కీలక పాత్ర పోషించిన రాజకీయ కార్యకర్త షరీఫ్ ఉస్మాన్ హాదీ హత్య దేశంలో కొత్త హింసాకాండకు తెరలేపిందని హసీనా పేర్కొన్నారు. "ఈ దారుణ హత్య యూనస్ పాలనలో పెచ్చుమీరిన అరాచకత్వానికి నిదర్శనం. దేశం అంతర్గతంగా అస్థిరతకు గురవడమే కాకుండా.. పొరుగు దేశాలతో ఉన్న సంబంధాలు కూడా దెబ్బతింటున్నాయి. మైనారిటీలపై దాడులు, అరాచకాలు చూస్తుంటే అంతర్జాతీయ వేదికపై బంగ్లాదేశ్ విశ్వసనీయత కోల్పోతోంది" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారుతీవ్రవా దులకు అడ్డాగా బంగ్లాదేశ్ యూనస్ ప్రభుత్వం తీవ్రవాదులకు మద్దతు ఇస్తోందని హసీనా తీవ్ర ఆరోపణలు చేశారు. జైల్లో ఉన్న కరుడుగట్టిన ఉగ్రవాదులను విడుదల చేయడం, రాడికల్ సంస్థ జమాతే ఇస్లామీపై నిషేధం ఎత్తివేయడం వంటి నిర్ణయాలు దేశ సెక్యులర్ మూలాలను దెబ్బతీస్తున్నాయని ఆమె విమర్శించారు. "యూనస్ రాజకీయ నాయకుడు కాదు, దేశాన్ని పాలించే అనుభవం ఆయనకు లేదు. తీవ్రవాదులు ఆయనను ఒక ముసుగులా వాడుకుంటున్నారు. క్యాబినెట్‌లో సైతం తీవ్రవాద భావజాలం ఉన్నవారికి చోటు కల్పించడం దక్షిణ ఆసియా సుస్థిరతకే ప్రమాదం" అని హెచ్చరించారు.

# ఆపరేషన్ సిందూర్‌లో మమ్మల్ని ఆదుకుంది అదే



**ఇస్లామాబాద్:** పహల్గామ్ దాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌తో పాక్ గడగడలాడింది. చివరకు కాళ్లబేరానికి వచ్చి కాల్పుల విరమణను ప్రతిపాదించింది. ఈ నేపథ్యంలో పాక్ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్, ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ దాడుల సందర్భంగా తమకు దైవిక సాయం అందిందని వ్యాఖ్యానించారు. ఆ అనుభూతి తమకు కలిగిందని కూడా చెప్పుకొచ్చారు. ఇటీవల ఇస్లామాబాద్‌లో జరిగిన జాతీయ ఉలేమా కాన్ఫరెన్స్‌లో ప్రసంగిస్తూ మునీర్ ఈ కామెంట్స్ చేశారు. తాజాగా వెలుగులో కొచ్చిన ఈ కామెంట్స్ ప్రస్తుతం సంచలనంగా మారాయి. 'ఆ దైవిక సాయాన్ని మేము అనుభూతి చెందాము' అని ఆయన అన్నారుఈ సందర్భంగా తాలిబాన్ల గురించి కూడా మునీర్ ప్రస్తావించారు. వారికి పాకిస్థా న్ కావాలో లేక ఉగ్ర సంస్థ టీటీపీ కావాలో నిర్ణయించుకోవాలని అన్నారు. సరిహద్దు మీదుగా చొరబడుతున్న ఉగ్రవాదులు అంద రూ అఫ్గాన్ జాతీయులేనని అన్నారు. 'టీటీపీ దళాల్లో చేరుతున్న వారిలో 70 శాతం మంది అఫ్గానీలే. మరి పాకిస్థానీ చిన్నారుల రక్తాన్నీ అఫ్గానీలు కళ్ల చూస్తున్నట్టే కదా' అని అన్నారు. కాబట్టి పాక్ కావాలో టీటీపీ కావాలో అఫ్గానిస్థాన్ తేల్చుకోవాలని అన్నారు. ఏడాది ఏప్రిల్‌లో జరిగిన పహల్గామ్ దాడికి ప్రతీకారంగా భారత్ మే 7న ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఆ తరువాత వరుసగా నాలుగు రోజుల పాటు పాక్ ఆక్రమిత్ కశ్మీర్‌తో పాటు పాక్ భూభాగంలోని ఉగ్ర స్థావరాలపై భారత్ భీకర దాడులు చేసి కోలుకోలేని దెబ్బకొట్టింది. చివరకు బెంబేలెత్తిన పాక్ భారత్ ముందు కాల్పుల విరమణ ప్రతిపాదనను తెచ్చింది. అయితే, భారత్, పాక్ మధ్య రాజీ కుదిర్చింది తానేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే పలుమార్లు ప్రకటిం చుకున్నారు. పాక్ కూడా ట్రంప్ మాటనే వల్లెవేసింది. అయితే, ఈ వివాదంలో ఇతరుల జోక్యం లేదని భారత్ స్పష్టం చేసింది. పాక్ ముందుగా శాంతి ప్రతిపాదన తెచ్చిందని పేర్కొంది.

# విజయ్ హజారే ట్రోఫీలో ఆడనున్న మరో ముగ్గురు స్టార్ ప్లేయర్లు



ప్రతిష్టాత్మక దేశవాళీ టోర్నీ విజయ్ హజారే ట్రోఫీ డిసెంబర్ 24 నుంచి ప్రారంభం కాను ంది. ఈ టోర్నీలో ఇప్పటికే టీమిండియా వెటర న్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆడు తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ జాబితాలో మరో ముగ్గురు స్టార్ ప్లేయర్లు చేరా రు. ఈ టోర్నీకోసం పంజాబ్ 18 మందితో కూడిన జట్టును ప్రకటించింది. టీమిండియా ఆటగాళ్లు శుభ్‌మన్ గిల్, అర్ష్‌దీప్ సింగ్, అభిషేక్ శర్మలకు ఇందులో అవకాశం కల్పిం చారు. వికెట్ కీపర్, బ్యాటర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్‌తో పాటు ఆల్‌రౌండర్లు నమన్ ధీర్, అన్మోల్ ప్రీత్ సింగ్, రమణ్ దీప్ సింగ్, సన్వీర్ సింగ్‌ను ఎంపిక చేశారు. అయితే కెప్టెన్ ఎవర నేది మాత్రం వెల్లడించలేదు.పంజాబ్ తమ ఏడు లీగ్ దశ మ్యాచ్‌లను జైపూర్‌లో ఆడను ంది. ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, సిక్కిం, గోవా, ముంబైతో తలపడ నుంది. ఈ మ్యాచ్‌లు జనవరి 8న ముగుస్తా యి. జనవరి 11 నుంచి భారత్, న్యూజిలాండ్ మధ్య మూడు వన్డేల సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో గిల్, అభిషేక్, అర్ష్‌దీప్ ఎంపికైతే.. విజయ్ హజారే ట్రోఫీకి వారు ఎన్ని మ్యాచ్‌లకు అందు బాటులో ఉంటారో చూడాలి.విజయ్ హజారే ట్రోఫీకి పంజాబ్ జట్టు:శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, ప్రభ్‌సిమ్రన్ సింగ్ (వికెట్ కీపర్), హర్నూర్ పన్ను, అన్మోల్‌ప్రీత్ సింగ్, ఉదయ్ సహారన్, నమన్ ధీర్, సలీల్ అరోరా, సన్వీర్ సింగ్, రమణ్‌దీప్ సింగ్, జషన్‌ప్రీత్ సింగ్, గుర్నూర్ బ్రార్, హర్‌ప్రీత్ బ్రార్, రఘు శర్మ, క్రిష్ భగత్, గౌరవ్ చౌదరి, సుఖదీప్ బజ్వా.

# గిల్ కెరీర్‌కు బీసీసీఐ చెక్



టీమిండియా స్టార్ ఓపెనర్, కాబోయే మూడు ఫార్మాట్ల కెప్టెన్‌గా భావించిన శుభ్‌మన్ గిల్?కు బీసీసీఐ ఊహించని షాక్ ఇచ్చింది. 2026 టీ20 ప్రపంచకప్ కోసం ప్రకటించిన 15 మంది సభ్యుల భారత జట్టులో గిల్‌కు చోటు దక్కలేదు. వైస్ కెప్టెన్ హోదాలో ఉన్న ఆటగాడిని ఏకంగా జట్టు నుంచే తప్పించడం క్రికెట్ వర్గాల్లో పెను సంచలనంగా మారింది. గిల్ స్థానంలో సంజూ శాంసన్‌ను ఓపెనర్‌గా, ఇషాన్ కిషన్‌ను బ్యాకప్ వికెట్ కీపర్ కమ్ ఓపెనర్‌గా సెలక్టర్లు ఎంపిక చేశారు.బీసీసీఐ, సెలక్టర్ల మధ్య జరిగిన అంతర్గత గందరగోళమే గిల్ ఉద్వాసనకు ప్రధాన కారణమని తెలుస్తోంది. ఐపీఎల్ 2025 సీజన్‌కు ముందే గిల్‌ను టీ20ల్లో కీలక ఆటగాడిగా, భవిష్యత్తు నాయకుడిగా మార్చాలని ఒక ప్రణాళిక రచించారు. విరాట్ కోహ్లీ గతంలో పోషించిన యాంకర్ పాత్రను (ఒకవైపు వికెట్ పడకుండా కాపాడుతూ ఇతరులకు అటాక్ చేసే అవకాశం ఇవ్వడం) గిల్‌కు అప్పగించాలని భావించారు. ఈ క్రమంలోనే గిల్‌కు ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు ఖాయమని భరోసా ఇచ్చారు. కానీ మారిన టీ20 ఫార్మాట్ వేగం ముందు గిల్ నెమ్మదైన ఆటతీరు టీమ్ మేనేజ్‌మెంట్‌ను అసంతృప్తికి గురిచేసింది.గిల్ తన చివరి 15 టీ20 ఇన్నింగ్స్‌ల్లో కేవలం 291 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో ఒక్క హాఫ్ సెంచరీ కూడా లేకపోవడం గమనార్హం. ఒకవైపు పవర్ ప్లేలో భారీ స్కోరు సాధించాలనే ఒత్తిడి, మరోవైపు ఇన్నింగ్స్‌ను నిలబెట్టాలనే బాధ్యత.. ఈ రెండింటి మధ్య గిల్ నలిగిపోయాడు. స్ట్రైక్ రేట్ పడిపోవడంతో పాటు నిలకడగా పరుగులు రాకపోవడంతో సెలక్టర్లు కఠిన నిర్ణయం తీసుకోక తప్పలేదు. అదే సమయంలో సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో సెంచరీతో అదరగొట్టిన ఇషాన్ కిషన్, నిలకడగా రాణిస్తున్న సంజూ శాంసన్ వైపు మొగ్గు చూపారు.ఈ మొత్తం ఎంపిక ప్రక్రియలో కమ్యూనికేషన్ గ్యాప్ స్పష్టంగా కనిపిస్తోంది. జట్టు ప్రకటన వచ్చే వరకు కూడా తనను తొలగిస్తున్నారనే విషయం గిల్‌కు తెలియదట. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ గానీ, కోచ్ గౌతమ్ గంభీర్ గానీ అతడికి ఈ విషయం ముందే చెప్పకపోవడం చర్చనీయాంశమైంది. 25 ఏళ్ల వయసులోనే జట్టుకు నాయకత్వం వహిస్తాడని ఆశించిన ఆటగాడికి, ఇలాంటి పరిస్థితుల్లో ప్రపంచకప్ బెర్త్ మిస్ అవ్వడం అతడి కెరీర్‌కు పెద్ద ఎదురుదెబ్బేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఆసియా చేజారె ఫైనల్లో పాక్ చేతిలో భారత్ ఓటమి



దుబాయ్ : అండర్-19 ఆసియాకప్‌లో యువ భారత్‌కు చుక్కెదురైంది. ఆదివారం జరిగిన టోర్నీ ఫైనల్లో టీమ్ండియా 191 పరుగుల తేడాతో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ చేతిలో చిత్తుగా ఓడింది. రికార్డు స్థాయిలో తొమ్మిదో సారి టైటిల్‌ను ఒడిసిపట్టుకుందామనుకున్న యువ భారత్ ఆశలపై దాయాది పాక్ నీళ్లు గుమ్మరించింది. పాక్ నిర్దేశించిన 348 పరుగుల లక్ష్యఛేదనలో టీమ్ఇండియా 26.2 ఓవర్లలో 156 పరుగులకే కుప్పకూలింది. అలీ రెజా (4/42), హుజైఫా అఫ్సాన్ (2/12), అబ్దుల్ సుభాన్ (2/29) ధాటికి భారత యువ బ్యాటర్లు వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయారు. టోర్నీలో సూపర్‌ఫామ్ మీద ఉన్న వైభవ్ సూర్యవంశీ(26), ఆరోన్ జార్జ్(16), విహాన్ మల్హోత్ర(7), అభిజ్ఞాన్ కుందు(13) స్వల్ప స్కోర్లకే పెవిలియన్ చేరారు.పిచ్ పరిస్థితులను సద్వినియోగం చేసుకుంటూ పాక్ బౌలర్లు చెలరేగడంతో మన బ్యాటర్లు చేష్టలుడిగిపోయారు. అంతకుముందు సమీర్ మిన్హాస్(113 బంతుల్లో 172, 17ఫోర్లు, 9 సిక్స్‌లు) భారీ సెంచరీతో పాక్ నిర్ణీత 50 ఓవర్లలో 347/8 స్కోరు చేసింది. పసలేని భారత బౌలింగ్‌ను చీల్చిచెండాడుతూ సమీర్ బౌండరీలతో విరుచుకుపడ్డాడు. ఈ క్రమంలో ఆసియాకప్‌లో పాక్ తరఫున అత్యధిక స్కోరు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. సమీర్‌కు తోడు అహ్మద్ హుస్సేన్ (56) అర్ధసెంచరీతో ఆకట్టుకున్నాడు. దీపేశ్ దేవేంద్రన్ (3/83), కిలాన్ పటేల్ (2/44) ఫర్వాలేదనించారు. సమీర్ మిన్హాస్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్'తో పాటు సిరీస్ దక్కింది.కాలి దుమ్ముతో సమానం ధాటిగా ఆడే క్రమంలో వైభవ్ వికెట్ పారేసుకొన్నాడు. అతడు అవుటై తిరిగి వెళ్తున్న సమయంలో పాక్ బౌలర్ అలీ రెజా సంబరాలు సూర్యవంశీకి ఆగ్రహం తెప్పించాయి. దీంతో వెనక్కితిరిగి నోటికి పనిచెప్పిన వైభవ్.. నువ్వు నా బూటుకు అంటిన దుమ్ముతో సమానం అన్నట్టుగా వేలు చూపిస్తూ సంజ్ఞ చేశాడు. అంతకుముందు భారతకెప్టెన్ ఆయుష్ అవుటై వెళ్తున్నప్పుడు కూడా అలీ రెజా రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించాడు. దీంతో డగౌట్‌కు వెళ్తున్న ఆయుష్ ఆగ్రహంతో వెనక్కి వచ్చి ఏదో అన్నాడు.ట్రోఫీని బహూకరించిన నఖ్వీఆసియా క్రికెట్ మండలి (ఏసీసీ) చీఫ్, పాకిస్థాన్ మంత్రి అయిన మొహిసిన్ నఖ్వీ విజేతలకు పతకాలు, ట్రోఫీని ప్రదానం చేశారు. అయితే, భారత్‌కు చెందిన ప్రతినిధులు ఎవరూ ఈ కార్యక్రమంలో కనిపించలేదు. రన్నరప్ చెక్‌ను అఫ్ఘానిస్థాన్ క్రికెట్ బోర్డు చైర్మన్ మిర్వాసి అష్రఫ్ చేతుల మీదుగా భారత కెప్టెన్ ఆయుష్ అందుకొన్నాడు. కాగా, పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో.. నఖ్వీ నుంచి భారత సీనియర్ జట్టు ఆసియా కప్‌ను అందుకొనేందుకు నిరాకరించిన సంగతి తెలిసిందే.

# ఈఎంఐలు మరింత తగ్గనున్నాయ్ న్యూ ఇయర్ వేళ ఆర్బీఐ మరో శుభవార్త



దేశ ప్రజలకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరో గుడ్‌న్యూస్ చెప్పేందుకు సిద్ధమవుతోంది. ఇటీవల ఆర్బీఐ రెపో రేటును 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించిన విషయం తెలిసిందే. గతంలో 5.50 శాతంగా ఉన్న రెపో రేటును 5.25 శాతానికి పరిమితం చేసింది. మూడు రోజుల పాటు జరిగిన ఆర్బీఐ ద్రవ్య పరపతి విధాన సమీక్షా సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆర్బీఐ ప్రకటనతో బ్యాంకులన్నీ వడ్డీ రేట్లను తగ్గిస్తూ వస్తున్నాయి. దీని వల్ల ఫ్లోటింగ్ రేటు వడ్డీ ఆప్షన్ ఎంచుకుని లోన్లు తీసుకున్నవారిని ఈఎంఐ తగ్గనుంది. అలాగే కొత్తగా తీసుకు నేవారికి తక్కువ వడ్డీకే రుణాలు అందనున్నాయి. ఈ క్రమంలో త్వరలో ఆర్బీఐ మరోసారి శుభవార్త అందించనుందని తెలుసో ంది. అదేంట ంటే..?ఆర్బీఐ మరోసారి రెపో రేటును తగ్గిచంనుందని తెలుస్తోంది. ఫిబ్రవరిలో మరోసారి ఆర్బీఐ మానీటరీ పాలసీ సమావేశం జరగనుంది. ఈ మీటింగ్‌లో చర్చించి రెపో రెటును మరో 25 బేసిస్ పాయింట్లు తగ్గించే అవకాశముందని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన నివేదికలో తెలిపింది. ఇదే జరిగితే ప్రస్తుతం 5.25 శాతంగా ఉన్న రెపో రేటు 5 శాతానికి పడిపోనుంది. దీని వల్ల లోన్ల ఈఎంఐలు భారీగా తగ్గనున్నాయి. అంతేకాకుండా అతి తక్కువ వడ్డీకే కొత్తగా రుణాలు పొందే అవకాశముంది. ఫిబ్రవరి లేదా ఏప్రిల్‌లో ఆర్బీఐ మరోసారి సమీక్షా సమావేశం నిర్వహించనుంది. కఠినమైన పరిస్థితుల క్రమంలో ఫిబ్రవరిలోనే సమావేశం జరిగే అవకాశముందని, రెపో రేటును తగ్గించే అవకాశం ఖచ్చితంగా ఉందని తన రిపోర్టులో వెల్లడించింది.రెపో రేటును 5 శాతానికి దిగువకు కూడా తగ్గించే అవకాశం లేకపోలేదని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన నివేదికలో పొందుపర్చింది. ద్రవ్యోల్బణాన్ని తగ్గించి ధరల ఒత్తిళ్ల గురించి ఆర్బీఐ పలుమార్లు ప్రస్తావించిన క్రమంలో రెపో రేటును తగ్గించే అవకాశాలే ఉన్నాయని అంచనా వేసింది. ఈ ఏడాదిలో ఇప్పటికే నాలుగుసార్లు రెపో రెపో తగ్గించారు. వచ్చే ఏడాదిలో తగ్గిస్తే రుణాలు మరింత చవకకు లబిఅ వకాశముంది. మరి ఆర్బీఐ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

# కొత్త ఏడాదిలో పసిడి ధరలు తగ్గుతాయా



గత కొన్ని రోజులుగా బంగారం, వెండి ధరలు హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయి. దీపావళికి ముందు బంగారం ధర గణనీయంగా పెరిగింది. కానీ తరువాత అది క్రమంగా తగ్గింది. ఇప్పుడు మరోసారి బంగారం, వెండి ధరలు గణనీయంగా పెరిగి ఆల్‌టైమ్ రికార్డ్ స్థాయికి చేరుకున్నాయి. 2025లో బంగారం ధర దాదాపు 73-75 శాతం పెరిగింది. 2025 జనవరి 1న 10 గ్రాముల బంగారం ధర రూ.78,000గా ఉంది. ఇప్పుడు డిసెంబర్ నెలలో అదే 10 గ్రాములకు రూ.1,37,000కి చేరుకుంది. గత 46 సంవత్సరాలలో బంగారం ధర ఇంతగా పెరగడం ఇదే మొదటిసారి. అందుకే పెట్టుబడిదారులు ఇప్పుడు బంగారం, వెండిలో పెట్టుబడి పెట్టాలా వద్దా అని ఆలోచిస్తున్నారు.బంగారం ధరలు 10 గ్రాములకు రూ.135,590 వద్ద ఆల్ టైమ్ గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. లో బంగారం ధరలు రూ.1,34,200 వద్ద ఉన్నాయి. అక్టోబర్ 2023 నుండి బంగారం ధరలు దాదాపు 139 శాతం పెరిగాయి. బంగారం, వెండి ఒక సంవత్సరంలో చాలా రాబడిని ఇచ్చాయి. అందుకే ఈ ధర రాబోయే సంవత్సరం అంటే 2026లో కూడా పెరుగుతుందా అనేది ప్రశ్న చాలా మందిలో ఉంది. నిపుణుల అంచనాల ప్రకారం.. బంగారం ధర వచ్చే ఏడాది కూడా ఇదే విధంగా పెరగవచ్చు.మెహతా ఈక్విటీస్ లిమిటెడ్ కమోడిటీస్ రాహుల్ కలాంత్రి ప్రకారం.. ప్రస్తుత ప్రపంచ స్థాయిలో పెద్ద సంఘటనలు జరుగుతున్నాయి. అయినప్పటికీ బంగారం, వెండి గత వారం ఆల్ టైమ్ గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. %ఖూ% సెంట్రల్ బ్యాంక్, ఫెడరల్ రిజర్వ్ రెపో రేటును తగ్గించడం వల్ల వెండి ధర గణనీయంగా పెరిగింది. ఈ సంవత్సరం వెండి ధర దాదాపు 100 శాతం పెరిగింది. ఇదిలా ఉండగా ఈ సంవత్సరం బంగారం ధరలు పెరుగుతున్నప్పటికీ, పెట్టుబడిదారులు ఒక వ్యూహాన్ని రూపొందించుకోవాలి. దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు, బంగారం ధరల తగ్గుదల మంచి పెట్టుబడి అవకాశంగా ఉంటుంది.

# 2026లో జిడిపి భారత వృద్ధి ఎలా ఉండబోతుంది అమెరికా సంస్థ సంచలన రిపోర్ట్!




ప్రపంచ ఆర్థిక మందగమనం మధ్య, భారతదేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతున్నట్లు కనిపిస్తోంది. ప్రపంచ పెట్టుబడి బ్యాంకు గోల్డ్‌మన్ సాచ్స్ ప్రకారం.. భారతదేశం 2025లో 7.6 శాతం, 2026లో 6.7 శాతం వృద్ధిని సాధించగలదు. ఈ రేట్లు భారతదేశాన్ని ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా చేస్తాయి. ఆ నివేదిక ప్రకారం.. ఇదే కాలంలో చైనా ఆర్థిక వృద్ధి 5 శాతం కంటే తక్కువగా ఉంటుందని అంచనా వేయగా, అమెరికా, యూరోజోన్‌లో వృద్ధి 3 శాతం కంటే తక్కువగా ఉండవచ్చు.2026లో ప్రపంచ జిడిపి వృద్ధి సగటున 2.8 శాతంగా ఉంటుందని అంచనా వేశారు, ఇది భారత్ అంచనా వేసిన వేగం కంటే చాలా వెనుకబడి ఉంది. బలమైన దేశీయ డిమాండ్, మౌలిక సదుపాయాల పెట్టుబడి, సాపేక్షంగా స్థిరమైన స్థూల ఆర్థిక పరిస్థితులు భారతదేశ ఆర్థిక వృద్ధిని నడిపిస్తున్నాయి. ఈ అంశాలు భారతదేశాన్ని చైనా, పాశ్చాత్య దేశాల నుండి వేరు చేస్తున్నాయని నివేదిక పేర్కొంది.ఈ నివేదిక చైనా ఆర్థిక వ్యవస్థకు మిశ్రమ చిత్రాన్ని చిత్రీకరిస్తుంది. 2026లో %+ఞా% వృద్ధి 4.8 శాతంగా ఉంటుందని అంచనా. గోల్డ్‌మన్ సాచ్స్ ప్రకారం.. చైనా తయారీ రంగం ఇప్పటికీ బలంగా అభివృద్ధి చెందుతోంది, తక్కువ ధరలకు అధిక-నాణ్యత ఉత్పత్తులను ఉత్పత్తి చేయగల దాని సామర్థ్యం చెక్కుచెదరకుండా ఉంది. బ్యాంక్ ప్రధాన ఆర్థికవేత్త జాన్ హాట్జియస్ ప్రకారం, అధిక సుంకాలు ఉన్నప్పటికీ, చైనా ఎగుమతులపై ప్రభావాన్ని ఎక్కువగా భర్తీ చేసింది.అయితే చైనా దేశీయ ఆర్థిక వ్యవస్థలోని అనేక ప్రాంతాల్లో బలహీనత కొనసాగుతుందని కూడా నివేదిక పేర్కొంది. 2026ఇదే కాలంలో చైనా ఆర్థిక వృద్ధి 5 శాతం కంటే తక్కువగా ఉంటుందని అంచనా వేయగా, అమెరికా, యూరోజోన్‌లో వృద్ధి 3 శాతం కంటే తక్కువగా ఉండవచ్చు.2026లో ప్రపంచ జిడిపి వృద్ధి సగటున 2.8 శాతంగా ఉంటుందని అంచనా వేశారు, ఇది భారత్ అంచనా వేసిన వేగం కంటే చాలా వెనుకబడి ఉంది. బలమైన దేశీయ డిమాండ్, మౌలిక సదుపాయాల పెట్టుబడి, సాపేక్షంగా స్థిరమైన స్థూల ఆర్థిక పరిస్థితులు భారతదేశ ఆర్థిక వృద్ధిని నడిపిస్తున్నాయి. ఈ అంశాలు లో ఆస్తి రంగం %+ఞా% వృద్ధిని దాదాపు 1.5 శాతం పాయింట్లు ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. బలమైన తయారీ, బలహీనమైన దేశీయ డిమాండ్ చైనా కరెంట్ ఖాతా మిగులు విస్తరణకు దారితీస్తాయని భావిస్తున్నారు, ఇది రాబోయే సంవత్సరాల్లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతుంది.

## అనీల్ రావిపూడి అదుర్స్
# ఎఐతో ప్రచార వీడియో వైరల్

సినిమా ప్రమోషన్ల విషయంలో దర్శకుడు అనిల్ రావిపూడి అనుసరిస్తున్న వైఖరి పూర్తిగా భిన్నంగా ఉంటుంది. తనదైన పంథాలో కొత్త ఐడియాలను అప్లై చేస్తూ, ప్రతి సినిమాను విడుదలకు ముందే ట్రెండింగ్‌లో ఉంచడంలో అనిల్ దిట్ట. ప్రస్తుతం ఆయన మెగాస్టార్ చిరంజీవితో తెరకెక్కిస్తున్న చిత్రం 'మన శంకరవరప్రసాద్‌గారు' విషయంలో కూడా ఇదే ఫార్ములాను ఫాలో అవుతున్నారు. ఈ సినిమా అనౌన్స్‌మెంట్ దగ్గర నుంచే వరుసగా క్రియేటివ్ ప్రమోషనల్ వీడియోలు రిలీజ్ చేస్తూ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తున్నారు అనిల్. సినిమాతో సంబంధం ఉన్న ప్రతి అంశాన్ని ప్రమోషన్‌గా మార్చి వైరల్ చేయడంలో మరోసారి తన మార్క్ చూపిస్తున్నారు. లేటెస్ట్‌గా అనిల్ రావిపూడి ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) టెక్నాలజీని కూడా తన సినిమా ప్రమోషన్స్ కోసం వినియోగించి అందరినీ ఆశ్చర్యపరిచారు. తాజాగా విడుదల చేసిన ఓ ప్రత్యేక వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. అలా నేను చూస్తూ పెరిగిన మెగాస్టార్ నుంచి? ఇలా నేను డైరెక్ట్ చేసే మెగాస్టార్ వరకు' అంటూ అనిల్ షేర్ చేసిన ఈ వీడియో అభిమానులను ఆకట్టుకుంటోంది. ఇందులో చిరంజీవి కెరీర్‌లోని క్లాసిక్ సినిమాలు.. ఖైదీ, గ్యాంగ్ లీడర్, ఘరానా మొగుడు, జగదేకవీరుడు అతిలోక సుందరి, ముఠామేస్త్రీ, అంజి, ఇంద్ర, శంకర్ దాదా ఎంబీబీఎస్, ఠాగూర్ వంటి చిత్రాల సెట్స్‌కు అనిల్ వెళ్లినట్టుగా ఏఐ వీడియోను రూపొందించారు. మెగాస్టార్‌తో కలిసి



ఉన్నట్టుగా చూపిస్తూ తన అభిమానాన్ని వినూత్నంగా ఆవిష్కరించారు. వింటేజ్ చిరుని పరిచయం చేస్తూ రూపొందించిన ఈ వీడియో మెగా అభిమానులను సర్‌ప్రైజ్ చేస్తోంది. నెట్టింట ఈ వీడియోకు భారీ స్పందన వస్తుండగా, అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. అదే సమయంలో కొంత మంది నెటిజన్లు మాత్రం 'అనిల్ ప్రమోషన్ స్ట్రాటజీ మామూలుగా లేదు? సినిమా కోసం ఏదీ వదలడం లేదుగా' అంటూ కామెంట్లు చేస్తున్నారు.ఇదిలా ఉండగా, 2025 సంక్రాంతికి 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఆకట్టుకుని బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న అనిల్ రావిపూడి, 2026 సంక్రాంతికి కూడా అదే ఫీట్‌ను రిపీట్ చేయాలనే ఎ÷-లాన్‌లో ఉన్నారు. అందులో భాగంగానే మెగాస్టార్ చిరంజీవితో తెరకెక్కిస్తున్న 'మన శంకరవరప్రసాద్‌గారు' తో సంక్రాంతి బరిలోకి దిగుతున్నారు.నయనతార హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం జనవరి 12న భారీ స్థాయిలో విడుదల కానుంది. అలాగే వెంకీ మామ (వెంకటేష్) ఈ మూవీలో తొలిసారి చిరంజీవితో కలిసి గెస్ట్ రోల్‌లో కనిపించనుండటం సినిమాపై అంచనాలను మరింత పెంచుతోంది.

## ఉగాది నాటికి నంది అవార్డులు
### మంత్రి కందుల దుర్గేశ్



కందుల దుర్గేశ్‌సినీ ప్రముఖులతో త్వరలోనే సమావేశం నిర్వహిస్తామని వెల్లడిఏపీలో షూటింగులు చేసుకునే సినిమాలకు ప్రోత్సాహకాలు ఇస్తామన్న మంత్రిటాలీవుడ్ కి ఏపీ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ గుడ్ న్యూస్ చెప్పారు. ఉగాది నాటికి నంది అవార్డులు, నంది నాటకోత్సవాలు నిర్వహించాలని కూటమి ప్రభుత్వం ఆలోచిస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా దీనికి సానుకూలంగా ఉన్నారని చెప్పారు. సినీ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలపై త్వరలోనే కీలక సమావేశం నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. తొలుత సినిమాటోగ్రఫీ, హోంశాఖల నేతృత్వంలో ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహిస్తామని... ఏపీలో షూటింగులు, సినిమా టికెట్ రేట్లు, హై బడ్జెట్ సినిమాల టికెట్ ధరలపై చర్చిస్తామని చెప్పారు. ఆ సమావేశం అనంతరం సినీ ప్రముఖులతో సమావేశం నిర్వహిస్తామని, ఆ సమావేశాలకు సంబంధించిన తేదీలను త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు. ఏపీలో షూటింగ్ చేసుకునే సినిమాలకు మరింత ప్రోత్సాహం అందిస్తామని చెప్పారు.



## సమంతకూ తప్పని
# అభిమానుల తాకిడి

అభిమానుల అత్యుత్సాహం వల్ల 'ది రాజాసాబ్' ఈవెంట్‌లో నిధి అగర్వాల్ ఇబ్బంది పడిన సంఘటన మరువక ముందే సమంతకు కూడా అలాంటి చేదు అనుభవమే ఎదురైంది. తాజాగా హైదరాబాద్‌లో ఓ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి వచ్చిన ఆమె తిరిగి తన కారు వద్దకు వెళ్తుండగా అభిమానులు ఒక్కసారిగా సెల్ఫీల కోసం ఎగబడ్డారు. దీంతో సమంత ఇబ్బంది పడ్డారు. బాడీగార్డ్‌లు ఆమెను జాగ్రత్తగా కారు ఎక్కించడంతో ఊపిరిపీల్చుకున్నారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా నెటిజన్లు అభిమానుల తీరును తప్పుపడుతున్నారు.



## బుట్ట బొమ్మ లైనప్..
# లక్కు తగిలితే మాత్రం..!

బుట్ట బొమ్మ పూజా హెగ్దే తెలుగులో గ్యాప్ తీసుకున్నా కూడా తమిళ, హిందీ భాషల్లో ఆఫర్లు అందుకుంటుంది. రాధే శ్యాం తర్వాత మహేష్ బాబు గుంటూరు కారం సినిమాకు ముందు సైన్ చేసిన అమ్మడు ఆ తర్వాత ప్రాజెక్ట్ నుంచి బయటకు వెళ్లింది. అప్పటి నుంచి అమ్మడికి తెలుగులో అవకాశాలు లేవు. స్టార్ ఛాన్స్ లే కాదు మీడియం రేంజ్ హీరోలు కూడా పూజాని తీసుకోలేదు. ఐతే ఈ టైంలో పూజా హెగ్దేకి తమిళ పరిశ్రమ అండగా ఉంది. సూర్యతో రెట్రో చేసిన అమ్మడు అది రిజల్ట్ ఎలా ఉన్నా కూడా మరో రెండు ఛాన్స్ లు ఇచ్చింది. దుల్కర్ సల్మాన్ హీరోగా చేస్తున్న సినిమాలో.. పూజా హెగ్దే తమిళ్ లో ప్రస్తుతం లారెన్స్ తో కాంచన 4, దళపతి విజయ్ తో జన నాయగన్ చేస్తుంది. ఈ రెండిటితో పాటు ఆఫ్టర్ లాంగ్ టైం తెలుగులో దుల్కర్ సల్మాన్ హీరోగా చేస్తున్న సినిమాలో ఛాన్స్ పట్టేసింది. దుల్కర్ సల్మాన్ హీరోగా రవి నెలకుడితి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న సినిమాలో పూజా బేబ్ హీరోయిన్ గా నటిస్తుంది. ఎస్.ఎల్.వి బ్యానర్ లో సుధాకర్ చెరుకూరి ఈ సినిమా నిర్మిస్తున్నారు. ఇదే కాకుండా బాలీవుడ్ లో హై జవాని తో ఇష్క్ హోనా హై సినిమా కూడా చేస్తుంది అమ్మడు. వరుణ్ ధావన్ హీరోగా నటిస్తున్న ఈ సినిమా సెట్స్ మీద ఉంది. బాలీవుడ్ లో స్టార్ రేంజ్ కోసం ట్రై చేసిన పూజా హెగ్దే అక్కడ వరుస సినిమాలు చేస్తున్నా పెద్దగా క్రేజ్ రాలేదు. తెలుగులో స్టార్ స్టేటస్ వచ్చినా సరైన టైం లో మళ్లీ ఇక్కడ అవకాశాలు లేకుండా అయ్యింది. ఐతే ప్రస్తుతం అమ్మడి చేతిలో 4 సినిమాలు లైన్ లో ఉన్నాయి. వీటితో కచ్చితంగా తిరిగి ఫాం లోకి రావాలని చూస్తుంది పూజా హెగ్దే. పూజా హెగ్దే థై షోకి సెపరేట్ ఫ్యాన్స్.. పూజా హెగ్దే సినిమాలో ఉందంటే గ్లామర్ కి ఢోకా లేదన్నట్టే లెక్క. అమ్మడి థై షోకి సెపరేట్ ఫ్యాన్స్ ఉన్నారు. మొన్నటిదాకా సౌత్ లో తనకు ఉన్న పాపులారిటీతో సోషల్ మీడియా ఫోటో షూట్స్ తో నెట్టుకొచ్చిన పూజా హెగ్దే ఇప్పుడు తన పూర్తి ఫోకస్ సినిమాలే అనేస్తుంది. దుల్కర్ సినిమాతో తెలుగులో సత్తా చాటాలని చూస్తున్న అమ్మడి ప్రయత్నాలు ఎంతవరకు వర్క్ అవుట్ అవుతాయన్నది చూడాలి. పూజా హెగ్దే మాత్రం తనకు అవకాశాలు ఉన్నా లేకపోయినా కాన్ఫిడెన్స్ ని మాత్రం లూజ్ అవ్వట్లేదు. తెలుగులో టైర్ 2 హీరోలతో అయినా నటించేందుకు అమ్మడు రెడీ అనేస్తుంది. దుల్కర్ సినిమా తర్వాత ఒకటి రెండు సినిమాలు డిస్కషన్ స్టేజ్ లో ఉన్నాయని తెలుస్తుంది.

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో బ్రహ్మానందం భేటీ..
### తాను గీసిన చిత్రపటం అందజేత



హైదరాబాద్‌లోని రాష్ట్రపతి నిలయంలో ద్రౌపది ముర్ముతో బ్రహ్మానందం భేటీబ్రహ్మానందాన్ని శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించిన రాష్ట్రపతిప్రతిగా తాను స్వయంగా గీసిన ఆంజనేయ స్వామి చిత్రాన్ని రాష్ట్రపతికి బహూకరించిన బ్రహ్మీటాలీవుడ్ హాస్యనటుడు బ్రహ్మానందం నిన్న (ఆదివారం) హైదరాబాద్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి బ్రహ్మానందాన్ని శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు. ప్రతిగా బ్రహ్మానందం తాను స్వయంగా గీసిన ఆంజనేయ స్వామి చిత్రపటాన్ని రాష్ట్రపతికి బహూకరించారు. అనంతరం ఇద్దరూ కొంతసేపు ఆత్మీయంగా మాట్లాడుకున్నారు. ఈ భేటీకి గల కారణం అధికారికంగా వెల్లడికాలేదు. అయితే, ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. బ్రహ్మీ కేవలం నటుడే కాకుండా గొప్ప చిత్రకారుడు కూడా. ముఖ్యంగా పెన్సిల్ ఆర్ట్‌లో దేవుళ్ల చిత్రాలను అద్భుతంగా గీస్తారు. ఖాళీ సమయాల్లో తన మనసుకు నచ్చిన చిత్రాలను గీయడం ఆయనకు ఎంతో ఇష్టం.

# 24న మైసా ఫస్ట్ గ్లింప్స్ విడుదల

కన్నడ భామ రష్మిక మందన్నా లీడ్ రోల్‌లో నటిస్తున్న ప్రాజెక్ట్ మైసా. పాన్ ఇండియా బ్యాక్ డ్రాప్‌లో వస్తోన్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదల చేసిన రష్మిక మందన్నా ఫస్ట్ లుక్ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతుండగా.. రష్మిక మందన్నా ఇదివరకెన్నడూ కనిపించని నయా అవతార్‌లో కనిపించనున్నట్టు హింట్ ఇచ్చేశారు మేకర్స్. తాజాగా మరో క్రేజీ వార్తను షేర్ చేశారు. మైసా ఫస్ట్ గ్లింప్స్‌ను డిసెంబర్ 24న గ్రాండ్‌గా లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు మేకర్స్. ఈ చిత్రంలో రష్మిక మందన్నా గోండ్ గిరిజన మహిళగా కనిపించనుందని పోస్టర్లతో తెలుస్తోంది. మైసా సినిమాతో డైరెక్టర్‌గా ఎంట్రీ ఇస్తున్నాడు. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ మూవీకి జేక్స్ బిజోయ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ అందిస్తున్నాడు. పుష్ప ఫ్రాంచైజీలో శ్రీవల్లిగా డీగ్లామరస్ రోల్‌లో పాన్ ఇండియా మార్కెట్‌ను షేక్ చేసిన రష్మిక మందన్నా మరి గోండు గిరిజన మహిళగా ఎలా మెప్పించబోతున్నదన్నది ఆసక్తి రేకెత్తిస్తోంది.ఈ మూవీలో పుష్ప 2 విలన్ తారక్ పొన్నప్ప కీలక పాత్రలో నటిస్తుండగా.. కల్కి 2898 ఏడీ చిత్రానికి పనిచేసిన ఆండీ లాంగ్ గ్యుయెన్ స్టంట్ మాస్టర్‌గా పని చేస్తున్నాడని ఇన్‌సైడ్ టాక్.





Published by Goli Sammi reddy , Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: Pittala Ravinder, Associate Editor NAYANI RAJESH, RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com